# సీనాయి పర్వతము మీద మోషే

[నిర్గమ. అధ్యా. 19, 20, 24, 25:1-9; 31:18]

**I. <u>కంఠత వాక్యము</u>**

**<u>పది ఆజ్ఞలు</u>**

1. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు [నిర్గ. 20:3]
2. దేని రూపమునైనను విగ్రహమునైనను నీవు చేసికొనకూడదు. వాటికి సాగిలపడకూడదు. వాటిని పూజింపకూడదు [నిర్గ 20:4].
3. నీదేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు [నిర్గ 20:7].
4. విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము [నిర్గమ 20:8]
5. నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము [నిర్గమ 20:12].
6. నరహత్య చేయకూడదు [నిర్గమ 20:13].
7. వ్యభిచరింపకూడదు [నిర్గమ 20:14]
8. దొంగిలకూడదు [నిర్గమ 20:15]
9. నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు. [నిర్గమ 20:16].
10. నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు [నిర్గమ 29:17].

**<u>జతపరచుట</u>**

1. యెహోవా యొక్క మహిమ - మేఘము [నిర్గమ 24:16]
2. యెహోవాయొక్క దృష్యము - దహించు అగ్ని [నిర్గమ 24:17]
3. యెహోవా వ్రేలు - రాతి పలకలు [నిర్గమ 31:18]
4. యెహోవా వ్రేలు - శాసనముగల పలకలు [నిర్గమ 31:18]
5. సీనాయి పర్వతము - ప్రత్యక్షపు గుడారము రూపము [నిర్గమ 25:9]
6. సీనాయి పర్వతము - ఆజ్ఞలు, నియమములు [నిర్గమ 24:12]
7. సీనాయి పర్వతము - యెహోవా పర్వతము [నిర్గమ 24:12]
8. సీనాయి పర్వత శిఖరముమీద - యెహోవా మహిమ [నిర్గమ 24:16]
9. సీనాయి పర్వతము దిగువన - పరిశుద్ధపరచబడుట [నిర్గమ 19:13]

10. ఇశ్రాయేలీయులు - స్వకీయ సంపాద్యము [నిర్గమ 19:5]

11. ఇశ్రాయేలీయులు - యాజక రూపమైన రాజ్యము [నిర్గమ 19:6]

12. ఇశ్రాయేలీయులు - పరిశుద్ధ జనము [నిర్గమ 19:6]

13. ప్రత్యక్షపు గుడారము - పర్వత శిఖరముమీద చూపబడిన మాదిరి [నిర్గ 25:9]

14. మోషేయొక్క సేవకుడు - యెహోషువా [నిర్గమ 24:13]

15. ఇశ్రాయేలీయుల పెద్దలు - డెబ్బది మంది [నిర్గమ 24:9]

**III. <u>ఖాళీలను పూర్తి చేయుముni</u>**

1. : __________ పర్వతము దిగువన ప్రజలు పరిశుద్ధపరచబడిరి. [సీనాయి]
2. ________ పర్వతమునుండి దిగి ప్రజలయొద్దకువచ్చి వారిని పరిశుద్ధపరచెను. [మోషే]
3. దేవుడు మోషేతో, _________________లతో సహా ప్రజలెవ్వరు ___________ ముట్టకూడదని హెచ్చరించుమని చెప్పెను. [యాజకులు, కొండ]
4. ఈ పర్వతమును ముట్టు ప్రతివానికి ___________ తప్పక విధింపబడవలెను. [మరణ శిక్ష]
5. నేను వారిలో నివసించునట్లు వారు నాకు ___________________ నిర్మింపవలెను. [పరిశుద్ధ స్థలమును]
6. __________________ అర్పించు ప్రతి మనుష్యునియొద్ద దానిని తీసుకొనవలెను [మన:పూర్వకముగా]
7. యెహోవా _________________ వ్రాయబడిన శాసనములుగల రెండు పలకలను కూడా అతనికిచ్చెను. [తన వ్రేలితో]
8. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశమునుండి బయలుదేరిన _____________ నెలలో వారు బయలుదేరిననాడే________________________ వారు సీనాయి అరణ్యమునకు వచ్చిరి. [మూడవ, మూడవ నెల ఆరంభమందే]
9. మీరు నాకు _________________________ రాజ్యముగాను ______________________ జనముగాను ఉందురని చెప్పెను. [యాజక రూపమైన, పరిశుద్ధమైన]
10. ఇశ్రాయేలీయులు _________________ నుండి బయలుదేరి సీనాయి అరణ్యమునందు దిగిరి. [రెఫీదీము]

## IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము:

1. ఏ పర్వతము దిగువన ఇశ్రాయేలీయులు పరిశుద్ధపరచబడిరి ?

   సీనాయి పర్వతము

2. మోషే ఎన్ని దినములు సీనాయి పర్వతము శిఖరముమీద దివారాత్రులు యెహోవాతో యుండెను ?

   నలువది [40] దినములు

3. సీనాయి పర్వతము శిఖరమున యెహోవాకు సమీపముగా వెళ్ళగలిగిన వాడెవడు ?

   మోషే

4. ఇశ్రాయేలీయులు ఏ దేశమునుండి కానానుకు బయలుదేరిరి ?

   ఐగుప్తు దేశమునుండి

5. మోషే సీనాయి పర్వతము దిగువన ఏ గ్రంథమును చదివి ఇశ్రాయేలీయులకు వినిపించెను ?

   నిబంధన గ్రంథము

6. యెహోవా ఆశీర్వదించి పరిశుద్ధపరచిన దినము ఏది ?

   విశ్రాంతి దినము

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "యెహోవా చెప్పిన మాటలన్నిటి ప్రకారము చేసెదము" [నిర్గమ 24:3]

   **ఎవరు** - ప్రజలు [ఇశ్రాయేలీయులు] **ఎవరితో** - మోషేతో

2. "మీరు నాకు యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురు" [నిర్గమ 19:6]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

3. "నీవు దిగి వెళ్లుము, నీవును నీతో అహరోనును ఎక్కిరావలెను" [నిర్గమ 19:24]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

4. "మేము మీయొద్దకు వచ్చువరకు ఇక్కడనే యుండుడి" [నిర్గమ 24:14]

   **ఎవరు** - మోషే **ఎవరితో** - పెద్దలతో

5. "మూడవ నాటికి సిద్ధముగా ఉండవలెను" [నిర్గమ 19:11]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

6. "యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము ఇదే" [నిర్గమ 24:8]

**ఎవరు** - మోషే **ఎవరితో** - జనులతో [ఇశ్రాయేలీయులతో]

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. ప్రత్యక్షపు గుడారమును చేయుటకు రూపింపబడిన విధమును ఎవరికి ఎచ్చట బయల్పరచబడెను ?

   మోషేకు సీనాయి పర్వతము మీద బయల్పరచబడెను. [నిర్గమ 25:9]

2. మోషే సీనాయి పర్వతము మీద యెహోవాతో ఎన్ని దినములుండెను ?

   రేయింబవళ్లు నలువది [40] దినములు ఉండెను. [నిర్గమ 24:18]

3. సీనాయి పర్వతము శిఖరమీద దిగినది ఎవరు ? సీనాయి పర్వతము శిఖరము మీదకి ఎక్కి వెళ్లినది ఎవరు ?

   సీనాయి పర్వతము శిఖరమీద దిగినది యెహోవా. సీనాయి పర్వతము శిఖరము మీదకి ఎక్కి వెళ్లినది మోషే. [నిర్గమ 25:2].

4. యెహోవా ఎవరియొద్ద ప్రతిష్ఠార్పణలు [కానుకలు] తీసుకొనుమని చెప్పెను ?

   మన:పూర్ణముగా ఇచ్చువారియొద్ద తీసుకొనవలెనని చెప్పెను [నిర్గమ 25:2]

5. యాజకులలో ఎవరు తమ్మునుతాము పరిశుద్ధపరచుకొనుటయందు జాగ్రత్తగా యుండవలెను ? ఎందులకు?

   యెహోవా సముఖమునకు వచ్చు యాజకులు, యెహోవా వాని సంహరించకుండుటకు, తమ్మునుతాము పరిశుద్ధపరచుకొనుటయందు జాగ్రత్తగా యుండవలెను.

6. యెహోవా సీనాయి పర్వతము శిఖరమీద దిగినప్పుడు పర్వతము ఏ విధముగా కనబడెను?

   పర్వతమంతయు ధూమమయమైయుండెను. పర్వతమంతయు మిక్కిలి కంపించెను.

7. ఇశ్రాయేలీయులు యెహోవాకు స్వకీయ సంపాద్యమగుటకు వారు ఏమి చేయవలెను ?

యెహోవా మాట శ్రద్ధగా వినవలెను. ఆయనయొక్క నిబంధనను అనుసరించి నడవవలెను [నిర్గ 9:5].

8. నిబంధనలు ననుసరించి నడచిన ఇశ్రాయేలీయులు, తనకు ఎటువంటి రాజ్యముగాను, జనముగాను ఉందురని యెహోవా చెప్పెను ?

నిబంధనలు ననుసరించి నడచిన ఇశ్రాయేలీయులు, తనకు యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని యెహోవా చెప్పెను.

9. మోషే సీనాయి పర్వతము దిగువన దేనిని కట్టెను ? వేటిని నిలిపెను ?

బలిపీఠమును కట్టెను. పండ్రెండు స్థంభములను నిలిపెను. [నిర్గమ 24:4]

10. జనులు మోషేను నిరంతరము నమ్మునట్లు యెహోవా ఏమి చేయుదునని మోషేతో చెప్పెను ?

యెహోవా మోషేతో - నేను నీతో మాటలాడునప్పుడు ప్రజలు విని నిరంతరము నీయందు నమ్మిక యుంచునట్లు నేను కారు మబ్బులలో నీయొద్దకు వచ్చెదనని చెప్పెను [నిర్గమ 19:9].

11. యెహోవా సీనాయి పర్వతము శిఖరమీద దేనికొరకు దిగెనని మోషే జనులతో చెప్పెను ?

1. మిమ్మును [జనులను] పరీక్షించుటకును.

2. మీరు [జనులు] పాపము చేయకుండునట్లు

ఆయన భయము మీకు కలుగుటకును దేవుడు దిగెనని ప్రజలతో చెప్పెను. [నిర్గమ 20:20]

12. మోషే సీనాయి పర్వతము మీదికి ఎక్కి వెళ్లునప్పుడు ఎవనికైనను వ్యాజ్యమున్నయెడల వానిని ఎవరి యొద్దకు వెళ్లమని చెప్పెను ?

అహరోను, హోరు యొద్దకు వెళ్లమని చెప్పెను [నిర్గమ 24:14]

13. సీనాయి పర్వతము దిగువకు జనులు ఎప్పుడు రావలెనని యెహోవా చెప్పెను ?

బూరధ్వని చేయునప్పుడు రావలెనని యెహోవా చెప్పెను. [నిర్గమ 19:13]

14. దేవుని శబ్దము వినవలెననిన మనము ఏమి చేయవలెను ?

మనదేవుడు పరిశుద్ధతను బట్టి మహనీయుడు. ఆయన స్వరము మనము వినవలెననిన మనలను మనము పవిత్రపరచకొనవలెను.

15. మనకు ధీర్ఘాయుష్యు కలుగుటకు మనము ఎవరిని ఘనపరచవలెను ?

మనయొక్క తండ్రిని, తల్లిని ఘనపరచవలెను [నిర్గమ 20:12].

**VII.** **క్లుప్తముగా జవాబులిమ్ము :**

1. యెహోవా మూడవనాడు ఉదయము సీనాయి పర్వతముపై దిగినప్పుడు పాళెమందు జనులు ఎందుకు వణికిరి ?

మూడవనాడు ఉదయమైనప్పుడు పర్వతము మీద ఉరుములు, మెరుపులు, సాంద్ర మేఘము, బూరయొక్క మహాధ్వని కలుగగా పాళెములోని ప్రజలందరు వణికిరి [నిర్గమ 19:16].

2. మోషే తప్ప సీనాయి పర్వతమునందు యెహోవా యొద్దకు ఎక్కివచ్చి దూరమున సాగిలపడినది ఎవరు ?

1. అహరోను 2. నాదాబు 3. అబీహు 4. ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బది [76] మంది.

3. యెహోవా ప్రత్యక్షపు గుడారమును ఏ విధముగా, దేనికొరకు నిర్మింపవలెను ?

నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను. నేను నీకు కనుపరచు విధముగా మందిరముయొక్క ఆ రూపమును దాని ఉపకరణ ములన్నిటి రూపమును నిర్మింపవలెనని యెహోవా మోషేతో చెప్పెను. [నిర్గమ 25:8,9]

4. బలిపీఠమును దేనిద్వారా నిర్మింపవలెనని యెహోవా మోషేతో చెప్పెను ?

1. మంటిద్వారా నిర్మింపవలెను. [నిర్గమ 20:24]

2. రాళ్లతో బలిపీఠమును చేయునప్పుడు మలిచిన రాళ్లతో దానిని కట్టకూడదు. దానికి నీ పనిముట్టు తగలనిచ్చిన యెడల అది అపవిత్రమగును. [నిర్గమ 20:25]

5. ప్రత్యక్షపు గుడారముయొక్క పని కొరకు అర్పణగా [కానుకగా] తీసికొనివచ్చు వస్తువులు ఏవి ?

1. బంగారము
2. వెండి
3. ఇత్తడి
4. నీల ధూమ్ర రక్తవర్ణములు
5. సన్నపు నార
6.. మేక వెంట్రుకలు
7. ఎరుపు రంగువేసిన పొట్టేళ్ల తోళ్లు
8. సముద్రవత్సల తోళ్లు
9. తుమ్మ కర్రలు
10. ప్రదీపమునకు తైలము
11. పరిమల ద్రవ్యములు
12. సుగంధ సంభారములు
13. లేత పచ్చలు
14. చెక్కు రత్నములు

[నిర్గమ 25:1-9]

6. వాగ్దానముగల మొదటి ఆజ్ఞ ఏది ?

"నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము" అనునదియే వాగ్దానముగల మొదటి ఆజ్ఞ [నిర్గ 6:2,3].

7. పది ఆజ్ఞలలో మొదటి నాలుగు [4] ఆజ్ఞలను వ్రాయుము. లేక పది ఆజ్ఞలలో చివరి నాలుగు [4] ఆజ్ఞలను వ్రాయుము లేక పది ఆజ్ఞలను వరుస క్రమముగా వ్రాయుము.

**పది ఆజ్ఞలు**

1. నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు [నిర్గ. 20:3]
2. దేని రూపమునైనను విగ్రహమునైనను నీవు చేసికొనకూడదు. వాటికి సాగిల పడకూడదు. వాటిని పూజింపకూడదు [నిర్గ 20:4].
3. నీదేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు [నిర్గ 20:7].
4. విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము [నిర్గమ 20:8]
5. నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము [నిర్గమ 20:12].
6. నరహత్య చేయకూడదు [నిర్గమ 20:13].
7. వ్యభిచరింపకూడదు [నిర్గమ 20:14]
8. దొంగిలకూడదు [నిర్గమ 20:15]
9. నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు. [నిర్గమ 20:16].
10. నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు [నిర్గమ 29:17].

**VIII. నీతిబోధ**

మనదేవుడు పరిశుద్ధతను బట్టి మహనీయుడు. ఆయన స్వరము మనము వినవలెననిన మనలను మనము పవిత్రపరచకొనవలెను.

\- - - - - -

Std - 4 పాఠము - 2

## ఇశ్రాయేలీయులు - బంగారు దూడ [నిర్గమ. అధ్యా. 32]

**I. కంఠత వాక్యము :**

**మత్తయి. 22:37 :-** అందుకాయన - నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే.

**I యోహాను 5:21 :-** చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి.

**II. జతపరచుట :**

1. దూడ - బంగారు పోగులు [నిర్గమ 32:3]

2. అహరోను - బంగారు దూడ[నిర్గమ 32:24]

3. పోగరుతో రూపము - బంగారు పోగులు [నిర్గమ 32:4]

4. ఇశ్రాయేలీయులు - లోబడనొల్లని ప్రజలు [నిర్గమ 32:9]

5. శాసన పలకలు - రెండు [నిర్గమ 32:15]

6. బంగారు దూడ - నాట్యము [నిర్గమ 32:19]

7. యెహోవా పక్ష్యము - లేవీయులు [నిర్గమ 32:26]

8. లేవీయులు - ప్రతిష్ట [నిర్గమ 32:29]

III. **ఖాళీలను పూర్తిచేయుము :**

1. అహరోను బంగారు దూడను చూచి, దాని యెదుట ఒక బలిపీఠమును కట్టించి, రేపు ____________________ జరుగునని చెప్పెను. [యెహోవాకు పండుగ]

2. మోషే పాళెమునకు సమీపింపగా, ఆ దూడను, వారు______________________ చూచెను [నాట్యమాడుటను]

3. మోషే పాళెముయొక్క ద్వారమున నిలిచి, యెహోవా పక్ష్యమున నున్నవారందరు నా యొద్దకు రండి అనగా, _____________ అతని యొద్దకు కూడి వచ్చిరి. [లేవీయులు]

4. లేవీయులు మోషే మాట చొప్పున చేయగా, ప్రజలలో ఇంచుమించు______________ మంది కూలిరి [మూడు వేలు]

5. ప్రజలు బంగారుతో తమ కొరకు దేవతలను చేసుకొని _________________ చేసిరి. [గొప్ప పాపము]

6. యెహోవా మోషేతో "నేను నీతో చెప్పిన చోటికి ప్రజలను నడిపించుము. ఇదిగో నా __________ నీకు ముందుగా వెళ్లును [దూత]

7. ఇశ్రాయేలీయులు బంగారు దూడను చేయించుకొనినందున, యెహోవా ప్రజలను _________________. [బాధపెట్టెను]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. పాళెములో యుద్ధధ్వని వినబడుచున్నదని చెప్పినది ఎవరు ?
యెహోషువా [నిర్గమ 32:17]

2. బంగారు దూడ నిమిత్తము ప్రజలపై గొప్పబాధ కలుగజేయుటకు కారణకర్త ఎవరు ?

   అహరోను [నిర్గమ 32:21]

3. యెహోవా పక్ష్యమున నున్నవారు ఎవరు అని మోషే అడిగినప్పుడు అతని యొద్దకు వచ్చినవారు ఎవరు ?

   లేవీయులు [నిర్గమ 32:26]

4. బంగారు దూడను చేసినందున, యెహోవా మాటచొప్పున లేవీపుత్రులద్వారా చంపబడిన జనులు ఎంత మంది ?

   3000 వేల మంది [నిర్గమ 32:28]

5. ఇశ్రాయేలీయులు బంగారు దూడను చేయించినందున, వారిని బాధపెట్టినది ఎవరు ?

   యెహోవా [నిర్గమ 32:35]

V. <u>**ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**</u>

1. "మా ముందర నడుచుటకు ఒక దేవతను మా కొరకు చేయుము" [నిర్గమ 32:1]

   **ఎవరు** - ఇశ్రాయేలీయులు **ఎవరితో** - అహరోనుతో

2. "రేపు యెహోవాకు పండుగ" [నిర్గమ 32:5]

   **ఎవరు** - అహరోను **ఎవరితో** - ఇశ్రాయేలీయులతో

3. "వారు లోబడనొల్లని ప్రజలు" [నిర్గమ 32:9]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

4. "నిన్ను గొప్ప జనముగా చేసెదను" [నిర్గమ 32:10]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

5. "సంగీత ధ్వని నాకు వినబడుచున్నది" [నిర్గమ 32:18]

   **ఎవరు** -మోషే **ఎవరితో** - యెహోషువాతో

6. "ఈ ప్రజలు దుర్మార్గులను మాట నీ వెరుగవు" [నిర్గమ 32:22]

   **ఎవరు** - అహరోను **ఎవరితో** - మోషేతో

7. "అగ్నిలో వేయగా ఈ దూడ ఆయెను" [నిర్గమ 32:24]

   **ఎవరు** - అహరోను **ఎవరితో** - మోషేతో

8. "యెహోవా పక్ష్యమున నున్నవారు ఎవరు ?" [నిర్గమ 32:26]

**ఎవరు** - మోషే **ఎవరితో** - ప్రజలతో

9. "గొప్ప పాపము చేసితిరి" [నిర్గమ 32:30]

**ఎవరు** - మోషే **ఎవరితో** - ప్రజలతో

10. "వారి పేరు ఈ గ్రంథములోనుండి తుడిచి వేయుదును" [నిర్గమ 32:33]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

**VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:</u>**

1. మోషే పర్వతము మీదనుండి దిగుటకు ఆలస్యమైనప్పుడు, ప్రజలు అహరోను యొద్ద ఏమని అడిగిరి ?

మా ముందర నడచుటకు ఒక దేవతను మా కొరకు చేయుమని అడిగిరి. [నిర్గమ 32:1]

2. బంగారు దూడను పోతపోసినది ఎవరు ? యెహోవా పక్ష్యమున నిలిచినవారు ఎవరు ?

బంగారు దూడను పోతపోసినది అహరోను [నిర్గమ 32:4]

యెహోవా పక్ష్యమున నిలిచినవారు లేవీయులు [నిర్గమ 32:26]

3. జనులు బంగారు దూడను చేయించిన దానిని గురించి మోషేకు చెప్పినదెవరు ?

జనులు బంగారు దూడను చేయించిన దానిని గురించి యెహోవా మోషేకు తెలిపెను [నిర్గ 32:8]

4. బంగారు దూడను నిమిత్తము మోషే ఎవరిని గద్ధించెను ? యెహోవా నియ్మించిన త్రోవనుండి త్వరగా తొలగి పోయినవారు ఎవరు ?

మోషే అహరోనును గద్ధించెను [నిర్గమ 32:21]

యెహోవా నియ్మించిన త్రోవనుండి త్వరగా తొలగిపోయినవారు ఇశ్రాయేలీయులు [నిర్గ 32:8]

5. ప్రజలు బంగారు దూడను చేసికొనిన దానినిబట్టి, యెహోవా కోపగించుకొని మోషేతో పలికిన మాటలేమి?

జనులను కాల్చివేసి, నిన్ను [మోషేను] గొప్ప జనముగా చేసెదనని చెప్పెను. [నిర్గమ 32:10]

6. ప్రజలు బంగారు దూడను చేసికొనిన దానినిబట్టి, యెహోవా ఇశ్రాయేలీయులకుచేయనున్న కీడు ఏమి?

ప్రజలు బంగారు దూడను చేసికొనిన దానినిబట్టి, వారిని కాల్చివేసెదనను కీడును యెహోవా చేయనుండెను. [నిర్గమ 32:10]

7. బంగారు దూడను చేసికొనినందున, యెహోవా కోపము మార్చుకొనునట్లు మోషే బ్రతిమిలాడి ప్రార్థించగా యెహోవా ఏమి చేసెను ?
యెహోవా తన ప్రజలకు చేసెదనని చెప్పిన కీడును గూర్చి సంతాపపడెను. [నిర్గమ 32:14]

8. ఎటువంటి ధౌర్భాగ్యస్థితిలో రూపించిన సందర్భమును గురించి అహరోను మోషేతో చెప్పెను ?

మాకు ముందుగా నడచుటకు ఒక దేవతను చేయుము. ఐగుప్తులోనుండి మమ్మును రప్పించినవాడగు ఈ మోషే ఏమాయెనో మాకు తెలియదని ఈ దురార్గులైన ప్రజలు చెప్పినందున బంగారు దూడను రూపించితినని అహరోను మోషేతో చెప్పెను. [నిర్గమ 32:23]

9. నీవు వ్రాసిన ఈ గ్రంధములోనుండి నా పేరుతుడిచివేయుమని బ్రతిమిలాడుకొనినది ఎవరు ? యెహోవా ఎవరి పేరును తుడిచివేతునని చెప్పెను ?

మోషే [నిర్గమ 32:32]. ఎవడు నా యెదుట పాపము చేసెనో వానిని నా గ్రంధ ములోనుండి తుడిచివేతునని యెహోవా చెప్పెను.

10. ప్రజల నిమిత్తము పాపపరిహారార్థబలి చేయగలమో అని దేవుని యొద్ద విచారించుటకు వెళ్లిన మోషేయొద్ద, ప్రజలనుఎచ్చటికి తీసుకవెల్లవలెనని యెహోవా చెప్పెను ?

యెహోవా చెప్పిన కానాను దేశమునకు జనులను తీసుకవెళ్లమని మోషేతో చెప్పెను. ప్రజలను నడిపించుటకు యెహోవా తన దూతను ముందుగా పంపెదనని చెప్పెను. [నిర్గ 32:34]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. ఇశ్రాయేలీయులు బంగారు దూడకు సాగిలపడి పండుగను ఆచరించిన విధమును వ్రాయుము.

ఇశ్రాయేలీయులు ఉదయమున లేచి దహన బలులను సమాదాన బలులను అర్పించిరి. జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి ఆడుటకు లేచిరి. ఆ విధముగా పండుగను ఆచరించిరి. [నిర్గమ 32:6]

2. శాసన పలకలను గూర్చి వ్రాయుము.

1. యెహోవా సీనాయి పర్వతముమీద మోషేతో మాటలాడుట చాలించిన తరువాత, ఆయన తన శాసనములుగల రెండు పలకలను మోషేకు ఇచ్చెను [నిర్గమ 31:18]

2. ఆ పలకలమీద రెండు ప్రక్కల వ్రాయబడియుండెను.

3. ఆ పలకలను దేవుడు చేసినవి [నిర్గమ 32:15.16]

4. ఆ పలకలమీద చెక్కబడిన వ్రాత దేవుని చేవ్రాత.

3. బంగారు దూడను, నాట్యమును చూచిన మోషే ఏమి చేసెను ?

మోషేకు కోపము మండెను. తన చేతులలోనుండిన శాసన పలకలను కొండ దిగువన పడవేసి పగులగొట్టెను. వారు చేసిన దూడను అగ్నితో కాల్చి పొడిచేసి నీళ్లమీద చల్లి ఇశ్రాయేలీయుల చేత దానిని త్రాగనిచ్చెను. [నిర్గమ 32:19,20].

4. యెహోవా పక్షమున నిలుచుటకు వచ్చిన లేవీయులతో మోషే ఏమి చెప్పెను ?

మోషే లేవీయులను చూచి "మీలో ప్రతివాడును తన కత్తిని తన నడుమునకు కట్టికొని, పాళెములో ద్వారమునుండి ద్వారమునకు వెళ్లుచు, ప్రతివాడు తన సహోదరుని, ప్రతివాడు తన చెలికానిని, ప్రతివాడు తనపొరుగువానిని చంపవలెనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పెను.

5. తమ కొరకు బంగారు దూడను చేసుకొని గొప్ప పాపము చేసిన జనుల నిమిత్తము మోషే ఏ విధముగా విజ్ఞాపనచేసి ప్రార్థించెను ? దానికి యెహోవా ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

అయ్యో, నీవు వారి పాపమును ఒక వేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంధములోనుండి నా పేరు తుడిచివేయుమని ప్రార్థించెను. అందుకు యెహోవా - యెవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంధములోనుండి తుడిచి వేయుదును. నేను వచ్చు దినమున వారి పాపము వారి మీదికి రప్పించెదనని ప్రత్యుత్తరమిచ్చెను.

## VIII. నీతిబోధ

జీవముగల దేవుని త్రోసిపేసి, విగ్రహములను పూజించువారు దేవుని కోపాగ్రతకు పాత్రులగుదురు.

\- - - - - -

Std - 4 పాఠము - 3

# సీనాయి పర్వతముమీద మర్ల మోషే

[నిర్గమ. 33:18-23; 34:1-32; ద్వితి 10:4]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>I తిమోతీ 2:5</u> :-** దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్య వర్తియు ఒక్కడే. ఆయన క్రీస్తుయేసను నరుడు.

**II.** **<u>జతపరచుట</u>:**

| | | | |
|---|---|---|---|
| 1. | మోషే | - బండ సందు | [నిర్గమ 33:22] |
| 2. | మోషే | - మనవి చేసికొనుట లేక విజ్ఞాపన | [నిర్గమ 34:9] |
| 3. | మోషే ముఖము | - ప్రకాశించెను | [నిర్గమ 34:30] |
| 4. | ఆబీబు | - పొంగనివాటి పండుగ | [నిర్గమ 34:18] |
| 5. | యేడవ దినము | - విశ్రాంతి దినము | [నిర్గమ 34:21] |

**III.** **<u>ఖాళీలను పూర్తి చేయుము</u> :**

1. యెహోవా మోషేతో రెండు క్రొత్త ________________________ చెక్కుకొని మరల కొండ శిఖరమునకు రమ్మని చెప్పెను. [రాతి పలకలను]
2. యెహోవా ___________ తరములకు కనికరము చూపును [వేయి]
3. నేను నీ యెడలచేయబోవునది _________________________ .

[భయంకరమైనది}

4. భూమిమీద ఎక్కడనైనను ఏ జనములోనైనను చేయబడని ____________________ నీ ప్రజలందరి యెదుట చేసెదను. [అద్భుతములు]
5. మోషే బోజనము చేయక నీళ్లు త్రాగక ________________నలువది దినములు యెహోవాతో ఉండెను. [రేయింబగళ్లు]
6. మోషే ముఖచర్మము ప్రకాశించెను గనుక వారు అతనిని సమీపింప ___________________ . [వెరసిరి]
7. ________ కొండమీద యెహోవా తనతో చెప్పినది యావత్తును అతడు వారికాజ్ఞాపించెను. [సీనాయి]

**IV.** **<u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u> :**

1. మోషే యెహోయొద్ద దేనిని చూపమని అడిగెను ?

   మహిమను [నిర్గమ 33:18]

2. మోషే మొదటి రాతి పలకలవలె రెండు రాతి పలకలను చెక్కుకొని ఎప్పుడు సీనాయి కొండ మీదికి వెళ్లెను ?

ఉదయమందు [నిర్గమ 34:4]

3. యెహోవా దోషులను ఎన్ని తరముల వరకు విచారించెదనని చెప్పెను ?

మూడు నాలుగు తరముల వరకు [నిర్గమ 34:7]

4. యెహోవా ఎన్ని తరముల వరకు కనికరము చూపును ?

వేయి తరముల వరకు నిర్గమ 34:7]

5. ఆబీబు నెలలో ఇశ్రాయేలీయులు ఎచ్చటనుండి బయలుదేరిరి ?

ఐగుప్తులోనుండి [నిర్గమ 34:18]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "నీ మహిమను నాకు చూపుము" [నిర్గమ 33:18]

**ఎవరు** - మోషే **ఎవరితో** - యెహోవాతో

2. "నీవు నా ముఖమును చూడజాలవు" [నిర్గమ 33:20]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

3. "ఇదిగో నా సమీపమున ఒక స్థలమున్నది" [నిర్గమ 33:21]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

4. "నా చేతితో నిన్ను కప్పెదను" [నిర్గమ 33:22]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

5. "మమ్మును నీ స్వాస్థ్యముగా చేసికొనుము" [నిర్గమ 34:9]

**ఎవరు** - మోషే **ఎవరితో** - యెహోవాతో

6. "నా సన్నిధిని వారు వట్టి చేతులతో కనబడవలదు" [నిర్గమ 34:20]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. ఇశ్రాయేలీయులు యెహోవాకు స్వాస్థ్యముగా మారుటకు వేటిని క్షమించమని మోషే యెహోవాకు మనవిచేసెను ?

దోషమును, పాపమును క్షమించి మమ్మును స్వాస్థ్యముగా చేసుకొనుమని మోషే యెహోవాకు మనవిచేసెను [నిర్గమ 34:9].

2. ఇశ్రాయేలీయులు కనాను దేశములోనికి వెళ్లునప్పుడు దేనిని గురించి జాగ్రత్తగా ఉండమని యెహోవా చెప్పెను ? ఎందుకు ?

మీరు వెళ్లి ఆ దేశనివాసులతో నిబంధన చేసికొనకుండ జాగ్రత్తపడుము. ఒక వేళ అది మీకు ఉరికావచ్చునని యెహోవా చెప్పెను. [నిర్గమ 34:12]

3. పొంగని వాటి పండుగ ఎన్ని దినములు ఆచరించవలెను ? ఏ నెలలో పండుగను ఆచరించవలెను ?

ఏడు దినములు ఆచరించవలెను. ఆబీబు నెలలో ఆచరించవలెను. [నిర్గమ 34:18]

4. ఇశ్రాయేలీయులు ఎప్పుడు విశ్రమింపవలెను ?

ఏడవ దినమున, దున్నుకాలమందైనను, కోయుకాలమందైనను ఆ దినమున విశ్రమింపవలెను [నిర్గ 34:21]

5. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సన్నిధిని సంవత్సరమునకు ఎన్నిసార్లు, ఎవరు కనబడవలెను ?

సంవత్సరమునకు ముమ్మారు పురుషులందరు, ప్రభువును ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సన్నిధిని కనబడవలెను. [నిర్గమ 43:23]

6. ఇశ్రాయేలీయుల పురుషులందరు యెహోవా సన్నిధికి వెళ్లినప్పుడు, దొరకు ఆశీర్వాదములు ఏవి ?

వారి [ఇశ్రాయేలీయుల] యెదుటనుండి అన్యజనులను వెళ్లగొట్టి, నీ పొలిమేరలను గొప్పవిగా చేసెదను.ఎవడును నీ భూమిని ఆశింపడు [నిర్గమ 34:24].

7. మోషేయొక్క ముఖచర్మము దేనివలన ప్రకాశించెను ?

మోషే భోజనము చేయక నీళ్లు త్రాగక నలుబది [40] రేయింబగళ్లు యెహోవాతో కూడ ఉండెను. అప్పుడు యెహోవా అతనితో మాటలాడెను. అందునుబట్టి మోషే ముఖచర్మము ప్రకాశించెను [నిర్గమ 34:28,29].

8. మోషే ముఖచర్మము ప్రకాశించుట చూచి, అతనికి సమీపముగా వెళ్లుటకు వెరచిన వారు ఎవరు ?

అహరోను, ఇశ్రాయేలీయులందరు మోషే ముఖచర్మము ప్రకాశించుట చూచి, అతనికి సమీపముగా వెళ్లుటకు వెరచిరి [నిర్గమ 34:30].

9. మోషే సీనాయి కొండమీదినుండి దిగి వచ్చిన తరువాత అతనియొద్దకు సమీపముగా వచ్చినది ఎవరు ? వారికి మోషే ఏమి నేర్పించెను ?

ఇశయేలియులందరు మోషేకు సమీపముగా వచ్చిరి. అప్పుడు సీనాయి కొండమీద యెహోవా మోషేకు చెప్పిన యావత్తును వారికి నేర్పించెను. [నిర్గమ 34:32].

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :.**

1. మూషే పగులగొట్టిన శాసన పలకలకు బదులుగా, దేవునిద్వారా మరల శాసన పలకలమీద వ్రాయుటకు అతడు ఏమి చేయవలసి యుండెను ?

మోషే మొదటి పలకలవంటి రెండు పలకలు చెక్కుకొని, ఉదయమందు పెందలకడ లేచి, సీనాయి కొండమీద ఎక్కి, యెహోవా సన్నిధిలో నిలిచియుండవలెను. [నిర్గమ 34:4]

2. యెహోవా తనయొక్క నామమును గుణములను గురించి మోషేకు బయలపరచినది ఏమి ?

యెహోవా తన నామమును **"యెహోవా"** అని మోషేకు బయల్పరచెను.

**<u>యెహోవా యొక్క గుణములు</u>** :

1. యెహోవా కనికరము, దయ, ధీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యమైన దేవుడు.
2. వేయి తరములకు కనికరము చూపువాడు.
3. దోషమును, అపరాధమును, పాపమును క్షమించువాడు
4. దోషులను నిర్దోషులుగా ఎంచక మూడు నాలుగు తరముల వరకు విచారించును [నిర్గమ 34:6,7].

3. మీకు స్వాస్థ్యముగా అంగీకరించుమని మోషే మనవి చేసినప్పుడు, యెహోవా అతనితో చేసిన నిబంధన ఏమి?

1. భూమిమీద ఎక్కడైనను ఏ జనములోనైనను చేయబడని అద్భుతములు నీ ప్రజల యెదుట చేసెదను.
2. మోషేతో కూడనున్న ప్రజలందరు యెహోవా కార్యములు చూచెదరు.
3. మోషేతో కూడయుండి నేను చేయు కార్యములు భయంకరముగా యుండుననియు మోషేతో నిబధనచేసెను. [నిర్గమ 34:10]

4. మోషే యెహోవాయొక్క వెనుక భాగమును ఏ విధముగా చూచెను ?

యెహోవా మోషేను బండ సందులో ఉంచి, అతానిని దాటి వెళ్లునప్పుడు తన చేతిని అతని ముఖమును కప్పెను. తరువాత యెహోవా తన చేతిని తీసివేసెను. అప్పుడు మోషే యెహోవాయొక్క వెనుక [పార్శ్యము] భాగమును చూచెను. [నిర్గమ 33:22,23]

VIII. **నీతిబోధ :**

మోషే ఇశ్రాయేలీయుల కొరకు దేవునియుద్ద విజ్ఞాపన చేసిన విధముగా, యేసు కూడా మన కొరకు తండ్రియొద్ద విజ్ఞాపన చేయుచున్నాడు.

- - - - - -

Std - 4 పాఠము - 4

# మిర్యాము కుష్టరోగి యగుట

[సంఖ్యా 12:1-15]

I. **కంఠత వాక్యము :**

**హెబ్రీయులకు. 13:17 :-** మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దు:ఖముతో ఆ పని చేసినయెడల మీకు నిష్ ప్రయోజనము గనుక దు:ఖముతోకాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడి యుండుడి.

II. **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | మోషే | - మిక్కిలి సాత్వీకుడు | [సంఖ్యా 12:3] |
| 2. | మోషే | - నమ్మకమైనవాడు | [స>ఖ్యా 12:7] |
| 3. | మోషే | - యెహోవా స్వరూపము [సంఖ్యా 12:8] | |
| 4. | మోషే | - యెహోవా సేవకుడు | [సంఖ్యా 12:7,8] |
| 5. | మోషే భార్య | - కూషు దేశపు స్త్రీ | [సంఖ్యా 12:1] |
| 6. | మిర్యాము | - మోషేయొక్క సహోదరి [అక్క][సంఖ్యా 26:59] | |
| 7. | మిర్యాము | - అహరోనుయొక్క సహోదరి | [సంఖ్యా 26:29] |
| 8. | మిర్యాము | - కుష్టరోగి | [సంఖ్యా 12:10] |
| 9. | యెహోవా | - మేఘుస్థంభము | [సంఖ్యా 12:5] |

III. **ఖాళీలను పూర్తిచేయుము :**

1. మిర్యాము ____________________ కును, ___________ కును అక్క
[అహరోను, మోషే]

2. మోషే ___________ దేశపు స్త్రీని పెండ్లి చేసుకొనెను. [కూషు]

3. ______________ , ____________________ మోషేకు విరోధముగా మాటలాడిరి,
[మిర్యాము, అహరోను]

4. ____________ భూమిమీద నున్న వారందరిలో మిక్కిలి సాత్వీకుడు [మోషే]

5. యెహోవా మేఘ స్థంభములో దిగి ప్రత్యక్షపు ______________________________యొద్ద
నిలిచి అహరోనును మిర్యామును పిలిచెను. [గుడారము ద్వారము]

6. నా సేవకుడైన మోషే అట్టివాడు కాడు. అతడు నా యిల్లంతటిలో
________________________ .
[నమ్మకమైనవాడు]

7. నేను గూఢభావములతో కాదు ___________________ , ____________________
అతనితో మాటలా డెదను [దర్శనమిచ్చి, ముఖాముఖిగా]

8. మోషే, యెహోవా ________________ నిదానించి చూచును. [స్వరూపమును]

9. _______________ హిమమువంటి తెల్లని కుష్టు గలదాయెను. [మిర్యాము]

10. మిర్యాము ____________________ పాళెము వెలుపలనే గడిపెను. [యేడు
దినములు]

**IV. <u>ఒక్కమాటతో జవాబు వ్రాయుము</u> :**

1. మోషే ఏ దేశపు స్త్రీని పెండ్లి చేసుకొనెను ?

   కూషు దేశపు స్త్రీని.

2. భూమిమీద మనుష్యులందరిలో మిక్కిలి సాత్వీకుడైనవాడు ఎవరు ?

   మోషే

3. మోషేకు విరోధముగా మాటలాడిన విషయమందు యెహోవా ఎవరెవరిని ప్రత్యక్షపు
గుడారము యొద్దకు రమ్మని పిలిచెను ?

   అహరోనును మిర్యామును

4. యెహోవా ఎవరిని గూర్చి మంచి సాక్ష్యమిచ్చెను ?

   మోషేను గూర్చి

5. మిర్యామును బట్టి ఇశ్రాయేలీయుల ప్రయాణము ఎన్ని దినములు ఆగెను ?

యేడు దినములు

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "మోషేచేత మాత్రమే యెహోవా పలికెనా ? ఆయన మాచేతను పలికింపలేదా ?" [సంఖ్యా 12:2]

**ఎవరు** - మిర్యాము అహరోను **ఎవరితో** - తమకు తామే చెప్పుకొనిరి

2. "అతడు నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు" [సంఖ్యా 12:7]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - అహరోనుతోను, మిర్యాముతోను

3. "అయ్యో నా ప్రభువా, మేము అవివేకులము, పాపులమైన మేము చేసిన ఈ పాపమును మామీద మోపవద్దు"

**ఎవరు** - అహరోను **ఎవరితో** - మోషేతో

4. "దేవా దయచేసి యీమెను బాగుచేయుము" [సంఖ్యా 12:13]

**ఎవరు** - మోషే **ఎవరితో** - యెహోవాయొద్ద

5. "ఆమె యేడు దినములు సిగ్గుపడును గదా" [సంఖ్యా 12:14]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - మోషేతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. అహరోనును మిర్యామును ఎవరికి విరోధముగా మాటలాడిరి ? దానిని వినినది ఎవరు ?

అహరోనును మిర్యామును మోషేకు విరోధముగా మాటలాడిరి. యేహోవా దాని వినెను.[సంఖ్యా 12:2]

2. యెహోవా ఎవరెవరిని ప్రత్యక్షపు గుడారమునకు రమ్మని పిలిచెను ?

యెహోవా అహరోనును మిర్యామును ప్రత్యక్షపు గుడారమునకు రమ్మని పిలిచెను.[సంఖ్యా 12:4]

3. మోషే భూమిమీద నున్న వారందరిలో ఎటువంటివాడుగా యుండెను ? యెహోవా యింటిలో అతడు ఎటువంటి వాడుగా యుండెను ?

మోషే భూమిమీద నున్న వారందరిలో మిక్కిలి సాత్వీకుడు [సంఖ్యా 12:3]. అతడు యెహోవా యింటిలో నమ్మకమైనవాడుగా యుండెను. [సంఖ్యా 12:7]

4. ప్రవక్తలతో ఏ విధముగా మాటలాడెదనని యెహోవా, అహరోనుతోను మిర్యాముతోను చెప్పెను ?

ప్రవక్తలకు దర్శనమిచ్చి అతడు నన్ను తెలుసుకొనునట్లు కలలో మాటలాడుదునని చెప్పెను.

5. మోషేతో యెహోవా ఏ విధముగా మాటలాడుదునని చెప్పెను ?

దర్శనమిచ్చి ముఖాముఖిగా మాటలాడుదునని మోషేతో చెప్పెను. [సంఖ్యా12:8]

6. యెహోవాయొక్క స్వరూపమును చూచినది ఎవరు ? యెహోవా కోపము ఎవరి మీద రగులుకొనెను ?

మోషే యెహోవా స్వరూపమును చూచెను. [సంఖ్యా 12:8]

అహరోను మిర్యాముమీద యెహోవా కోపము రగులుకొనెను [సంఖ్యా 12:9]

7. యెహోవా కోపము మిర్యాముమీద రగులుకొనినప్పుడు సంభవించినది ఏమి ? [లేక] ప్రత్యక్షపు గుడారమునుండి వెళ్లినప్పుడు మిర్యామునకు ఏమి సంభవించెను ?

మిర్యాము హిమమువంటి తెల్లని కుష్టుగలదాయెను. [సంఖ్యా 12:10]

8. మిర్యాము కొరకు మోషేయొద్ద విజ్ఞాపన చేసినది ఎవరు ? మిర్యాము కొరకు యెహోవా యొద్ద మొరపెట్టినది ఎవరు ?

మిర్యాము కొరకు మోషేయొద్ద విజ్ఞాపన చేసినది అహరోను [సంఖ్యా 12:12]

మిర్యాము కొరకు యెహోవాయొద్ద మొరపెట్టినది మోషే [సంఖ్యా 12:13]

9. మిర్యాము తన పాపము నిమిత్తము పాళెము వెలుపల ఒంటరిగా ఎన్ని దినములు ఉండెను ? దాని వలన ఏర్పడిన విపరీతమేమి ?

మిర్యాము తన పాపము నిమిత్తము పాళెము వెలుపల ఒంటరిగా యేడు దినములు ఉండెను. మిర్యాము మరల చేర్చబడు వరకు ఇశ్రాయేలీయుల ప్రయాణము ముందుకు సాగలేదు.[సంఖ్యా 12:15]

## VII. జవాబులు వ్రాయుక్లుప్తముగా ము :

1. అహరోను మిర్యాము మోషేకు విరోధముగా ఏమి మాటలాడిరి ? ఎందుకు ఆ విధముగా మాటలాడిరి ?

1. మోషేచేత మాత్రమే యెహోవా పలికెనా ? ఆయన మాచేత పలికింపలేదా అని అహరోను మిర్యాము మోషేకు విరోధముగా మాటలాడిరి. [సంఖ్యా 12:2]

2. మోషే కూషు దేశపు స్త్రీని పెండ్లి చేసుకొనినదానిని బట్టి, అతనికి విరోధముగా మాటలాడిరి [సంఖ్యా 12:1]

2. యెహోవా మోషేను గురించి ఇచ్చిన మంచి సాక్ష్యము ఏమి ?

1. నా దాసుడైన మోషే భూమి మీద నున్న వారందరిలో సాత్వీకుడు.
2. నా దాసుడైన మోషే నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు.
3. దర్శనమిచ్చి ముఖాముఖిగా మాటలాడెదను
4. అతడు నా స్వరూపమును చూచునని చెప్పెను. [సంఖ్యా 12:3,7,8]

3. మిర్యాము నిమిత్తము అహరోను మోషేయొద్ద ఏమని విన్నపించెను ?

అహరోను - అయ్యో నా ప్రభువా, మేము అవివేకులము, పాపులమైన మేము చేసిన ఈ పాపము మా మీద మోపవద్దు. తన తల్లి గర్బములోనుండి పుట్టినప్పటికే సగము మాంసము క్షీణించిన శిశువు శవమువలే ఆమెను ఉండనియ్యకుమని మోషే యొద్ద విన్న పించెను. [సంఖ్యా 12:11,12]

4. మోషే, మిర్యాము కొరకు యెహోవాయొద్ద ఏ విధముగా మొర్రపెట్టెను ? యెహోవా ఇచ్చిన ప్రత్యుత్తర మేమి ?

మోషే యెలిగెత్తి - దయచేసి ఈమెను బాగుచేయుమని యెహోవాకు మొర్రపెట్టెను. అప్పుడు యెహోవా మోషేతో "ఆమె తండ్రి ఆమె మీద ఉమ్మి వేసిన యెడల ఆమె యేడు దినములు సిగ్గుపడును గదా ?" ఆమె పాళెము వెలుపల యేడు దినములు ప్రత్యేకముగా ఉండవలెను అని ప్రత్యుత్తరమిచ్చెను. [సంఖ్యా 12:13,14]

**VIII. <u>నీతిబోధ</u> :**

సంఘనాయకులు దేవునిచేత నియమింపబడినవారై యున్నారు. కాబట్టి, మనము వారికి విరోధముగా మాటలాడకూడదు.

- - - - - - -

STD - 4 పాఠము - 5

## బిలాము మరియు అతని గాడిద

[సంఖ్యా 22:1-35]

**I.** **కంఠత వాక్యము :**

**I యోహాను 2:15 :-** ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో ఉండదు.

**II.** **జతపరచుము :**

1. బిలాము - ప్రవక్త [పాఠము]
2. బిలాము - బెయెరు కుమారుడు [సంఖ్యా 22:5]
3. బిలాము - పెతోరు [సంఖ్యా 22:5]
4. బిలాము - నడత విపరీతమైనది [సంఖ్యా 22:32]
5. బిలాము - ధనాపేక్ష [నీతిబోధ]
6. బాలాకు - మోయాబీయుల రాజు [సంఖ్యా 22:4]
7. బాలాకు - సిప్పోరు కుమారుడు [సంఖ్యా 22:4]
8. ఇశ్రాయేలీయులు - భూతలమును కప్పుచున్న జనము [సంఖ్యా 22:11]
9. యెహోవా దూత - ఖడ్గము దూసి [సంఖ్యా 22:23]
10. గాడిద - కర్ర [సంఖ్యా 23:27]
11. గాడిద - మాటలాడెను [సంఖ్యా 22:20

**III.** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. ______________ మైదానములో దిగిన ఇశ్రాయేలీయులను చూచి, రాజైన ______________ భయపడెను. [మోయాబు, బాలాకు]
2. బాలాకు, ఇశ్రాయేలీయులు ________________________ లకు చేసినదంతయు చూచెను. [అమోరీయులకు]
3. ______________ కుమారుడైన బాలాకు మోయాబీయులకు రాజు. [సిప్పోరు]
4. ఇశ్రాయేలీయులను శపించుటకు రాజైన బాలాకు ప్రవక్తయైన ______________ ను పిలిచెను. [బిలాము]
5. ______________ పెద్దలు సోదె సొమ్మును చేతపట్టుకొని బిలాము యొద్దకు వచ్చిరి. [మోయాబు]

6. బిలాము ________________________ శపించుట దేవుడు అనుమతించుటలేదు. [ఇశ్రాయేలీయులను]

7. _______________ బిలాము కన్నులు తెరచెను. [యెహోవా]

8. ______________ యొక్క నడత యెహోవాకు విపరీతమైనది గనుక యెహోవా దూత అతనికి _____________ బయలుదేరి వచ్చెను. [బిలాము, విరోధియై]

IV. <u>**ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**</u>

1. నడతయందు విపరీతముగా నడచిన ప్రవక్త ఎవరు ?

   బిలాము

2. యెరికోకు ఎదురుగా యొర్ధాను తీరముననున్న మోయాబు మైదానములో దిగిన వారు ఎవరు ?

   ఇశ్రాయేలీయులు

3. భూతలమును కప్పుచున్న జనులు ఎవరు ?

   ఇశ్రాయేలీయులు

4. బిలాము ఎవరిని శపించుటకు దేవుడు అనుమతించలేదు ?

   ఇశ్రాయేలీయులను

5. బిలాముయొక్క నడత విపరీతముగా యున్నందున అతనికి విరోధముగా వచ్చినది ఎవరు ?

   యెహోవా దూత

6, బిలాముకు విరోధముగా వచ్చిన యెహోవా దూత తన చేతిలో దేనిని పట్టుకొనియుండెను ?

   దూసిన ఖడ్గము

7. బిలాము గాడిదను కొట్టుటకు దేనిని ఉపయోగించెను ?

   కర్ర

8. నడత విపరీతముగా మారిన ప్రవక్తయొద్ద మాటలాడిన మృగము ఏది ?

   గాడిద

9. గాడిద నోరును తెరచినది ఎవరు ?

   యెహోవా

10. యెహోవా దూతను చూచిన గాడిద ఎన్ని మారులు తొలగిపోయెను ?

   ముమ్మారు

11. బిలాము కోపముతో మండిపడి గాడిదను ఎన్ని మారులు కొట్టెను ?

ముమ్మారు

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "ఎద్దు బీటి పచ్చికను నాకివేయునట్లు ఈ జనసమూహము మన చుట్టునున్నది. యావత్తును ఇప్పుడు నాకివేయును" [సంఖ్యా 22:4]

**ఎవరు** - బాలాకు **ఎవరితో** - మిద్యానీయుల పెద్దలతో

2. "నీవు దయచేసి వచ్చి నా నిమిత్తము ఈ జనమును శపించుము" [సంఖ్యా 22:6]

**ఎవరు** - బాలాకు **ఎవరితో** - పెద్దలద్వారా బిలాముతో

3. "నీ యొద్దనున్న ఈ మనుష్యులు ఎవరు ? [సంఖ్యా 22:9]

**ఎవరు** - దేవుడు **ఎవరితో** - బిలాముతో

4. "భూతలమును కప్పుచున్న ఒక జనము ఐగుప్తునుండి వచ్చియున్నది" [సంఖ్యా 22:11]

**ఎవరు** - బాలాకు **ఎవరితో** - బిలాముతో

5. "నీవు వారితో వెళ్లకూడదు" [సంఖ్యా 22:12]

**ఎవరు** - దేవుడు **ఎవరితో** - బిలాముతో

6. "ఆ ప్రజలను శపించకూడదు" [సంఖ్యా 22:12]

**ఎవరు** - దేవుడు **ఎవరితో** - బిలాముతో

7. "మీతోకూడ వచ్చుటకు యెహోవా నాకు సెలవియ్యనని చెప్పుచున్నాడనెను" [సంఖ్యా 22:13]

**ఎవరు** - బిలాము **ఎవరితో** - బాలాకు యొక్క పెద్దలతో

8. "నీవు దయచేసి నా యొద్దకు వచ్చుటకు ఏమియు అడ్డము చెప్పకుము" [సంఖ్యా 22:16]

**ఎవరు** - బహు ఘనత వహించిన బాలాకు అధికారులు **ఎవరితో** - బిలాముతో

9. "నేను నీకు బహు ఘనత చేసెదను. నీవు నాతో ఏమి చెప్పెదవో అది చేసెదను" [సంఖ్యా 22:17]

**ఎవరు** - బాలాకు చెప్పెనని బాలాకు సేవకులు **ఎవరితో** - బిలాముతో

10. "నా దేవుడైన యెహోవా నోటిమాట మీరలేను" [సంఖ్యా 22"18]

**ఎవరు** - బిలాము **ఎవరితో** - బాలాకు సేవకులతో

11. "మీరు దయచేసి ఈ రాత్రి ఇక్కడ ఉండుడి" [సంఖ్యా 22:19]

**ఎవరు** - బిలాము **ఎవరితో** - బాలాకు సేవకులతో

12. "నీవు లేచి వారితో వెళ్లుము" [సంఖ్యా 22:20]

**ఎవరు** - దేవుడు **ఎవరితో** - బిలాముతో

13. "నీవు నామీద తిరగబడితివి" [సంఖ్యా 22:29]

**ఎవరు** - బిలాము **ఎవరితో** - గాడిదతో

14. "నాచేత ఖడ్గమున్నయెడల నిన్ను చంపియుందును" [సంఖ్యా 22:29]

**ఎవరు** - బిలాము **ఎవరితో** - గాడిదతో

15. " నేనెప్పుడిన నీకిట్లు చేయుట కద్దా" [సంఖ్యా 22:30]

**ఎవరు** - గాడిద **ఎవరితో** - బిలాముతో

16. "నేను నీకు విరోధినై బయలుదేరి వచ్చితిని" [సంఖ్యా 22:32]

**ఎవరు** - యెహోవా దూత **ఎవరితో** - బిలాముతో

17. "నేను పాపము చేసితిని" [సంఖ్యా 22:34]

**ఎవరు** - బిలాము **ఎవరితో** - యెహోవా దూతతో

18. "నీవు నాకు ఎదురుగా త్రోవలో నిలుచుట నాకు తెలిసినది కాదు" [సంఖ్యా 22:34]

**ఎవరు** - బిలాము **ఎవరితో** - యెహోవా దూతతో

## VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు</u> :

1. ఇశ్రాయేలీయులు దేనికి ఎదురుగా ఏ మైదానములో దిగిరి ?

   ఇశ్రాయేలీయులు సాగి యెరికోకు యెదురుగా యోర్దాను తీరమున నున్న మోయాబు మైదానములో దిగిరి. [సంఖ్యా 22:1]

2. మోయాబు రాజు ఎవరు ? అతని తండ్రి పేరేమి ?

   మోయాబు రాజు బాలాకు. అతని తండ్రి పేరు సిప్పోరు [సంఖ్యా 22:2]

3. రాజైన బాలాకు ఇశ్రాయేలీయులను గురించి మిద్యానీయుల పెద్దలతో ఏమి చెప్పెను ?

   ఎద్దు బీటి పచ్చికను నాకివేయునట్లు ఈ జనసమూహము మన చుట్టు ఉన్నది. యావత్తును ఇప్పుడు నాకివేయునని రాజైన బాలాకు ఇశ్రాయేలీయులను గురించి చెప్పెను. [సంఖ్యా 22:4]

4. దేవుని చిత్తమునకు విరోధముగా చేయుటకు వెళ్లిన ప్రవక్త ఎవరు ? అతనిని పిలిపించినది ఎవరు ?

బిలాము దేవుని చిత్తమునకు విరోధముగా చేయుటకు వెళ్లెను. రాజైన బాలాకు అతనిని పిలిచి పంపించెను. [సంఖ్యా 22:4]

5. సోదె సొమ్ము చేత పట్టుకొని బిలాము యొద్దకు వెళ్లిన పెద్దలు ఎవరు ?

మోయాబీయుల పెద్దలు, మిద్యానీయుల పెద్దలు సోదె సొమ్ము చేత పట్టుకొని బిలాము యొద్దకు వెళ్లిరి.

6. నీవు వచ్చి నా నిమిత్తము ఇశ్రాయేలీయులను శపింపవలెనని బాలాకు చెప్పి పంపిన మాటలను బిలాము దేవునియొద్ద చెప్పినప్పుడు, దేవుడు బిలాముకు యిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

దేవుడు బిలాముతో - నీవు వారితో వెళ్లకూడదు. ఆ ప్రజలను శపించకూడదు వారు ఆశీర్వధింపబడినవారు అని చెప్పెను.

7. బిలాము ఇశ్రాయేలీయులను శపించినట్లయితే, తాము ఏమి ఇచ్చుదునని బాలాకు రాజు చెప్పిపంపెను ?

రాజైన బాలాకు - ఇశ్రాయేలీయులను శపించినట్లయితే, దానికి బదులుగా నేను నీకు బహుఘనత కలుగజేసెదను. నీవు నాతో ఏమి చెప్పుదువో అది చేసెదను అని చెప్పి పంపెను.[సంఖ్యా 22:17]

8. బిలాముయొక్క గాడిద త్రోవను విడచి పొలములోనికి పోవుటకు కారణమేమి ? దానిని త్రోవకు త్రిప్పుటకు బిలాము ఏమి చేసెను ?

యెహోవా దూత ఖడ్గము దూసి చేత పట్టుకొని త్రోవలో నిలిచి యుండుట ఆ గాడిద చూచెను. గనుక అది త్రోవ విడిచి పొలములోనికి పోయెను. బిలాము గాడిదను దారికి మలుపవలెనని దానిని కొట్టెను. [సంఖ్యా 22:23]

9. గాడిద నోరును తెరచినది ఎవరు ? గాడిదను చంపుదునని చెప్పినది ఎవరు ?

గాడిద నోరు యెహోవా తెరచెను. గాడిదను చంపుదునని బిలాము చెప్పెను. [సంఖ్యా 22:28,29]

10. బిలాము కండ్లను తెరచినది ఎవరు ? అప్పుడు అతను ఎవరిని చూచెను ?

బిలాము కండ్లను యెహోవా తెరచెను. అపుడు అతడు యెహోవా దూతను చూచెను .[సంఖ్యా 22:31]

11. యెహోవా దూత ఎవరిని చంపి ఎవరి ప్రాణమును రక్షించించెదనని చెప్పెను ?

యెహోవా దూత బిలామును చంపి గాడిదను ప్రాణముతో రక్షించెదనని చెప్పెను. [సంఖ్యా 22:33]

12. బిలామును మోయాబు అధికారులతో వెళ్లుటకు సమ్మతించి యెహోవా విధించిన నిబంధన ఏమి ?

యెహోవా బిలాముతో, నీవు ఆ మనుష్యులతోకూడ వెళ్లుము. అయితే నేను నీతో చెప్పు మాటయేకాని మరేమియు పలుకకూడదనియు బిలాముతో నిబంధనచేసెను.

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. రాజైన బాలాకు ఇశ్రాయేలీయులను శపించుటకు ప్రవక్తయైన బిలామును పిలుచుటకు కారణమేమి ?

రాజైన బాలాకు బిలాముతో, ఒక జనము ఐగుప్తిలోనుండి వచ్చెను. ఇదిగో వారు భూతలమును కప్పి నా యెదుట దిగియున్నారు. వారు నా కంటే బలవంతులు. అందున నీవు దీవించువాడు దీవింపబడుననియు, శపింపించినవాడు శపింపబడుననియు నేనెరుగుదును. కాబట్టి నీవు వచ్చి నా నిమిత్తము ఆ జనులను శపింపవలెను అని చెప్పెను. [సంఖ్యా 22:5,6]

2. బిలాముకు గాడిదకు మధ్య జరిగిన సంభాషణను వ్రాయుము.

గాడిద యెహోవా దూతను చూచి క్రింద కూలబడెను గనుక బిలాముకు కోపము మండి తన చేతి కర్రతో గాడిదనుకొట్టెను. అప్పుడు యెహోవ గాడిద నోరు తెరచెను. గాడిద, నీవు నన్ను ముమ్మారు కొట్టితివి నేను నిన్నేమి చేసితిననెను. అప్పుడు బిలాము గాడిదను చూచి నీవు నా మీద తిరగబడితివి. నా చేత ఖడ్గమున్న యెడల నిన్నుచంపియుందుననెను. అందుకు గాడిద నేను నీ దాననైనది మొదలుకొని నేటి వరకు నీవు ఎక్కుచు వచ్చిన నీ గాడిదను కానా ? నేనెప్పుడైన నీకిట్లు చేయుట కద్దా అని బిలాముతో అనగా అతడు లేదని చెప్పెను.

3. బిలాము గాడిదను ముమ్మారు కొట్టుటకు కారణమేమి ?

    1. యెహోదూత ఖడ్గము దూసి చేత పట్టుకొని త్రోవలో నిలచి యుండుట గాడిద చూచెను గనుక అది త్రోవను విడచి పొలములోనికి పోయెను. బిలాము గాడిదను దారికి మలుపవలెనని దానిని కొట్టెను.

2. యెహోవా దూత ఇరుప్రక్కల గోడగల ద్రాక్షతోట సందులో నిలిచెను. గాడిద యెహోవా దూతను చూచి గోడమీద పడి బిలాము కాలును గోడకు అదిమెను గనుక బిలాము గాడిదను మరల కొట్టెను. .

3. గాడిద యెహోవా దూతను చూచి బిలాముతో కూడ క్రింద కూలబడెను. గనుక బిలాముకు కోపముమండి మూడవ మారు గాడిదను కొట్టెను.

4. యెహోవా బిలాము కండ్లు తెరచినప్పుడు అతడు చేసినది ఏమి ?

1. .యెహోవా బిలాము కండ్లు తెరచినప్పుడు దూసిన ఖడ్గము చేత పట్టుకొని త్రోవలో నిలచియున్న యెహోవా దూతను అతడు చూచితల వంచి సాష్టాంగ నమస్కారము చేసెను..

2. యెహోవా దూతను చూచి, నేను పాపము చేసితిని, నీవు నాకు త్రోవలో యెదుట నులుచుట నాకు తెలిసినదికాదు. కాబట్టి ఈ పని నీ దృష్టికి చెడ్డదైతే నేను వెనుకకు వెళ్లుదునని చెప్పెను.

5. యెహోవా దూత బిలాముయొక్క తప్పిదములను అతనికి గ్రహింపజేసిన మాటలను వ్రాయుము.

యెహోవా దూత బిలాముతో, ముమ్మారు నీవేల నీ గాడిదను కొట్టితివి ? ఇదిగో నాయెదుట నీ నడత విపరీతమైనది గనుక నేను నీకు విరోధినై బయలుదేరి వచ్చితిని. గాడిద నన్ను చూచి ఈ ముమ్మారు నా యెదుటనుండి తొలగనియెడల నిశ్చయముగా నేనప్పుడే నిన్ను చంపి దాని ప్రాణమును రక్షించుదునని చెప్పెను.

**VIII. <u>నీతిబోధ</u> :**

ధనాపేక్షవలననో , లోకప్రకారమైన ఘనతను, మహిమను కోరుటవలననో మనము దేవుని చిత్తమునకు విరోధముగా వెల్లరాదు.

\- - - - - -

STD - 4 పాఠము - 6

## రాహాబు

[యెహోషువ 1:1,2; అధ్యా. 2. 6:22-25]

**I. <u>కంఠత వాక్యము</u> :**

**మత్తయి - 10:42:-** మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్లు మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను .

**II. జతపరచుము :**

1. యెహోషువ - నూను కుమారుడు [యెహో 2:1]
2. వేగులవారు - జనప కట్టెలు [యెహో 2:6]
3. అమోరీయుల రాజు - సీహోను [యెహో 2:10]
4. అమోరీయుల రాజు - ఓగు [యెహో 2:19]
5. రాహాబు ఇండ్లు - పట్టణపు ప్రాకారము [యెహో 2:15]
6. కిటికీ - ఎర్రని దారము [యెహో 2:18]

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. యెహోషువ _____________ కుమారుడు [నూను]
2. యెరికో పట్టణమును వేగు చూచుటకు యెహోషువ ____________నుండి వేగులవారిని పంపెను. [షిత్తీము]
3. యెరికోను వేగుచూచుటకు యెహోషువ ___________ మనుష్యులను పంపెను. [యిద్దరు]
4. వేగువారు వెళ్లి _____________ అను వేశ్య యింట చేరిరి. [రాహాబు]
5. రాహాబు వేగుచూచువారుని తన మిద్దెమీద రాశివేసియున్న _________________ వారిని దాచిపెట్టెను. [జనప కట్టెలో].
6. యెహోవా ఇశ్రాయేలీయుల యెదుట ___________ సముద్రపు నీటిని ఆరిపోజేసెను. [ఎర్ర]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. యెహోషువ వేగుచూచుటకు ఎంత మందిని పంపెను ?

   ఇద్దరిని [యెహో 2:1]

2. యెషువ ఏ పట్టణము వేగుచూచుటకు యిద్దరు మనుష్యులను పంపెను ?

   యెరికో పట్టణమును [యెహో 2:1]

3. యెరికో పట్టణస్థులు ఇశ్రాయేలీయులను గురించి వినినప్పుడు వారి హృదయము ఏమాయెను ?

కరిగిపోయెను [యెహో 2:11]

4. రాహాబు ఇండ్లు ఎచ్చట యుండెను ?

పట్టణపు ప్రాకారముమీద [యెహో 2:15]

5. యెరికో పట్టణమును వేగుచూచుటకు వెళ్లినవారు కొండలో ఎన్ని దినములు దాగియుండిరి ?

మూడు దినములు [యెహో 2:16]

6. రాహాబు ఏ దారమును కిటికీకి కట్టెను ?

ఎర్రని దారము [యెహో 2:17]

7. యెరికో పట్టణమును యెహోషువ కాల్చివేసిన తరువాత రాహాబు ఎవరి మధ్య నివసించెను ?

ఇశ్రాయేలీయుల మధ్య [యెహో 6:25]

## V. ఎవరు ఎవరితో చెప్పిరి ?

1. "మీరు పోయి ఆ దేశమును ముఖ్యముగా యెరికోను చూచి రమ్మనెను" [యెహో 2:1]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - వేగులవారితో

2. "వారు ఈ దేశమంతటిని వేగుచూచుటకై వచ్చిరి" [యెహో 2:3]

**ఎవరు** - యెరికోయొక్క రాజు తన మనుష్యుల మూలముగా చెప్పిన మాటలు

**ఎవరితో** - రాహాబుతో

3. "వారెక్కడికి పోయిరో నేనెరుగను" [యెహో 2:5]

**ఎవరు** - రాహాబు **ఎవరితో** - యెరికో రాజు పంపిన మనుష్యులతో

4. "మీ యెదుట ఎట్టి మనుష్యులకైనను ధైర్యమేమాత్రము ఉండదు" [యెహో 2:11]

**ఎవరు** - రాహాబు **ఎవరితో** - వేగులవారితో

5. "మీ దేవుడైన యెహోవా పైన ఆకాశమందును క్రింద భూమి యందును దేవుడే" [యెహో 2:11]

**ఎవరు** - రాహాబు **ఎవరితో** - వేగులవారితో

6. "మీ ప్రాణములకు బదులుగా మా ప్రాణమిచ్చెదము" [యెహో 2:14]

**ఎవరు** - వేగులవారు **ఎవరితో** - రాహబుతో

7. "నీవు మా చేత చేయించిన ఈ ప్రమాణము విషయములలో మేము దోషులము కాము" [యెహో 2:20]

| | | | |
|---|---|---|---|
| **ఎవరు** | - వేగులవారు | **ఎవరితో** | - రాహాబుతో |

8. "మీ మాట చొప్పున జరుగును గాక" [యెహో 2:21]

| | | | |
|---|---|---|---|
| **ఎవరు** | - రాహాబు | **ఎవరితో** | - వేగులవారితో |

9. "ఆ దేశమంతయు యెహోవా మన చేతికప్పగించును" [యెహో 2:24

| | | | |
|---|---|---|---|
| **ఎవరు** | - వేగులవారు | **ఎవరితో** | - యెహోషువతో |

## VI. <u>**ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**</u> :

1. మోషే మరణించిన తరువాత ఇశ్రాయేలీయులను నడిపించినది ఎవరు ? అతడు ఎవరి కుమారుడు ?

   మోషే మరణించిన తరువాత ఇశ్రాయేలీయులను యెహోషువ నడిపించెను. అతడు నూను కుమారుడు.

2. ఇశ్రాయేలీయులు యొర్దానును దాటుటకు ముందు ఎచ్చట పాళెము దిగిరి ? యెరికోను వేగుచూచుటకు వేగుల వారిని పంపినది ఎవరు ? ఎంతమందిని పంపెను ?

   ఇశ్రాయేలీయులు యొర్దానును దాటుటకు ముందు షిత్తీములో పాళెము దిగిరి. యెరికోను వేగు చూచుటకు యెహోషువ వేగులవారిని పంపెను. యెహోషువ ఇద్దరిని పంపెను.. [యెహో 2:1]

3. వేగుచూచువారు ఎవరి యింట బసచేసిరి ? ఆయె ఇండ్లు ఎచ్చట యుండెను ?

   వేగుచూచువారు రాహాబు యింట బసచేసిరి. ఆమె ఇండ్లు పట్టణపు ప్రాకారము మీద ఉండెను.

4. యెరికోను వేగుచూచుటకు మనుష్యులు వచ్చియున్నారని ఎవరికి చెప్పబడెను ? వారిని పట్టుకొనుటకు ఎవరి యింటికి మనుష్యులు పంపబడిరి ?

   యెరికోను వేగుచూచుటకు మనుష్యులు వచ్చియున్నారని యెరికో రాజుకు చెప్ప బడెను.వారిని పట్టుకొనుటకు రాహాబుయింటికి మనుష్యులు పంపబడెను. [యెహో 2:2,3]

5. రాహాబు వేగులవారిని ఎచ్చట దాచిపెట్టెను? వారు కొండలో ఎన్ని దినములు దాగియుండిరి ?

రాహాబు వేగులవారిని జనప కట్టెల క్రింద దాచెను. వారు కొండలో మూడు దినములు దాగి యుండిరి.

6. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవానుగూర్చి రాహాబు చెప్పినది ఏమి ?

ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవానుగూర్చి, మీ దేవుడైన యెహోవా పైన ఆకాశమందును క్రింద భూమియందును దేవుడే అని రాహాబు చెప్పెను. [యెహో 2:11]

7. రాహాబు వేగులవారితో నాకు యెహోవామీద ఆనవాలు పెట్టి ప్రమాణము చేయుమని వేడుకొనినది ఏమి ?

రాహాబు వేగులవారితో, నేను మీకు ఉపకారము చేసితిని గనుక మీరును నా తండ్రి యింటికి ఉపకారము చేసి  నాకు నిజమైన ఆనవాలు ఇచ్చి యెహోవాతోడని ప్రమాణము చేయుడని వేడుకొనెను. [యెహో 2:12].

8. రాహాబు వేగులవారిని దేనిద్వారా ఏ విధముగా క్రిందికి దింపెను ?

రాహాబు వేగులవారిని త్రాడువేసి కిటికీద్వారా వారిని క్రిందికి దింపెను. [యెహో 2:15]

9. యెరికోనుండి తెరిగి వచ్చిన వేగులవారు యెహోషువతో ఏమి చెప్పిరి ?

యెరికోనుండి తెరిగి వచ్చిన వేగులవారు యెహోషువతో, ఆ దేశమంతయు యెహోవా మనచేతికి అప్పగించుచున్నాడు. మన భయముచేత ఆ దేశనివాసులందరికి ధైర్యము చెడియున్నది అని చెప్పిరి.

10. యెరికో పట్టణములో నివసించినవారిలో ఎవరిని మాత్రము యెహోషువ ప్రాణముతో ఉంచెను ?

రాహాబును ఆమె యింటివారిని ఆమెకు కలిగిన వారినందరిని ప్రాణముతో ఉంచెను. [యెహో 6:25]

11. రాహాబు వేగులవారిని దాచినందున, యెహోషువ వారికి చేసిన ఉపకారమేమి ?

రాహాబును ఆమె యింటివారిని ఆమెకు కలిగిన వారినందరిని చంపక ప్రాణముతో కాపాడెను. రాహాబు ఇశ్రాయేలీయుల మధ్య నివసించునట్లు చేసెను. [యెహో 6:25]

VII. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము** :

1. వేగులవారిని బయటకు పంపుమని చెప్పిన రాజుయొక్క మనుష్యులయొద్ద రాహాబు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

రాహాబు, రాజు పంపిన మనుష్యులతో - మనుష్యులు నాయొద్దకు వచ్చిన మాట నిజమే, వారెక్కడనుండి వచ్చిరో నేనెరుగను. చీకటి పడుచుండగా గవిని వేయు వేళను ఆ మనుష్యులు వెలుపలికి వెళ్లిరి. వారెక్కడికి పోయిరో నేనెరుగను. మీరు వారిని శీఘ్రముగా తరిమితిరా పట్టుకొందురు అని చెప్పెను. [యెహో 2:4,5]

2. రాహాబు వేగులవారిని రాజుయొక్క మనుష్యులయొద్దనుండి ఏ విధముగా కాఫాడెను ?

రాజుయొక్క మనుష్యులు వేగులవారిని వెదకి వచ్చినప్పుడు, రాహాబు వారిని తన మిద్దెమీదికి ఎక్కించి రాసి వేసియున్న జనప కట్టెలలో వారిని దాచెను. రాజుయొక్క మనుష్యుల చేతిలో చిక్కకుండునట్లు మీరు కొండకు పోయి మూడు రోజులు దాగియుండుడి. తరువాత మీదారిన వెళ్లుడని వారికి ఆలోచన ఇచ్చెను.

3. యెరికో పట్టణస్థుల హృదయము కరుగుటకు, భయము కలుగుటకు, ధైర్యము చెడిపోవుటకు గల కారణములు ఏవి అని రాహాబు వేగులవారితో చెప్పెను ?

యెహోవా ఇశ్రాయేలీయులకు ముందు ఎర్ర సముద్రపు నీళ్లు ఎండిపోజేసెనది, అమోరీయుల రాజులైన సీహోనుకును ఓగుకును చేసినదియు, యెహోవా ఈ దేశమును ఇశ్రాయేలీయులకు ఇచ్చియున్నాడనియు వినినప్పుడు యెరికో నివాసులందరి గుండెలు కరిగిపోయెనని రాహాబు వేగులవారితో చెప్పెను. [యెహో 2:9-11]

4. రాహబు తనను తన కుటుంబమును ప్రాణముతో కాపాడవలెనని వేగులవారితో వేడుకొని నప్పుడు, వారు ఆమెకు ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

వేగులవారు రాహాబుతో, నీవు మా సంగతి వెల్లడి చేయనియెడల మీరు చావకుండు నట్లు మీ ప్రాణములకు బదులుగా మా ప్రాణమిచ్చెదము. యెహోవా దేశమును మాకిచ్చి నప్పుడు నిజముగా మేము నీకు ఉపకారము చేసెదము అని చెప్పిరి. [యెహో 2:14]

5. రాహాబు ఆమె కుటుంబికులు కాపాడబడుటకు వేగులవారు ఆమెకు ప్రమాణముగా ఇచ్చిన నిబంధన ఏమి ?

1. యుద్ధము చేయుటకు ఇశ్రాయేలీయులు దేశములో ప్రవేశించినప్పుడు రాహాబు కిటికీకి ఎర్రని దారము కట్టవలెను.

2. నీ తండ్రిని, నీ తల్లిని, నీ అన్నదమ్ములను, నీ తండ్రి యింటివారినందరిని నీ యింట చేర్చుకొనుము.

3. నీవు మా సంగతి వెల్లడి చేసినయెడల నీవు మా చేత చేయించిన ఈ ప్రమాణ విషయములలో మేము దోషులముకామని ఆమెతో చెప్పిరి. [యెహో 2:18,20]

6. ఇశ్రాయేలీయులు యెరికోను పట్టుకొనినప్పుడు, రాహాబు ఆమె కుటుంబము ఏ విధముగా కాపాడబడిరి ?

యెహోషువ దేశమును వేగుచూచిన ఇద్దరు మనుష్యులను చూచి, మీరు ఆ వేశ్య యింటికి వెళ్లి ఆమెతో ప్రమాణము చేసినట్లు ఆమెను ఆమెకు కలిగిన వారినందరిని తోడు కొని రండని చెప్పెను. వేగులవారు ఆమె యింటికి వెళ్లి రాహాబును, ఆమె తండ్రిని, ఆమె తల్లిని.. సహోదరులను ఆమెకు కలిగినవారినందరిని వెలుపలికి తీసుకొని వచ్చి ఇశ్రాయేలీ యుల పాళెము వెలుపల నివసింపజేసిరి. [యెహో 6:22,23].

7. ఇశ్రాయేలీయులు యెరికోను పట్టుకొనినప్పుడు దానిని ఏమి చేసిరి ?

యెరికోను పట్టుకొనిన వెంటనే పురుషులనేమి, స్త్రీలనేమి, చిన్నపెద్దలనందరిని, యెద్దులను, గొర్రెలను, గాడిదలను ఆ పట్టణములోని సమస్తమును కత్తివాత సంహరించిరి. పట్టణమును దానిలోని సమస్తమును అగ్నిచేత కాల్చివేసిరి. వెండిని, బంగారమును, ఇత్తడి పాత్రలను, ఇనుపపాత్రలను మాత్రమే యెహోవా మందిర ధనాగారములోనుంచిరి. [యెహో 6:21,24].

**VIII. <u>నీతిబోధ</u> :.**

మనము దేవుని జనులకు సహాయము చేసినయెడల నిశ్చయముగా మనకు ప్రతిఫలముండును.

\- - - - - -

STD - 4 పాఠము - 7

## ఇశ్రాయేలీయులు యొర్దానును దాటుట

[యెహోషువ. అధ్యా. 3,4]

**I. <u>కంఠత వాక్యము</u> :**

**<u>II తిమోతి 2:10</u> :-** అందుచేత ఏర్పరచబడినవారు నిత్యమైన మహిమతోకూడ క్రీస్తుయేసునందలి రక్షణ పొందవలెనని నేను వారి కొరకు సమస్తమును ఓర్చుకొనుచున్నాను.

**II.** **జతపరచుము :**

1\. . యాజకులు - నిబంధన మందసము [యెహో 3:6]

2\. సర్వలోక నాథుని నిబందన మందసము - యొర్దాను [యెహో 3:10]

3\. గిల్గాలు - పండ్రెండు రాళ్లు [యెహో 4:20]

4\. గిల్గాలు - యెరికో తూర్పు ప్రాంతము [యెహో 4:19]

5\. యొర్ధాను - పండ్రెండు రాళ్లు [యెహో 4:19]

6\. యొర్ధానిలోని రాళ్లు - జ్ఞాపకార్థమైన ఆనవాలు [యెహో 4:7]

**III.** **ఖాళీలను పూర్తిచేయుము :**

1\. ఇశ్రాయేలీయులు _______________ నుండి బయలుదేరి యొర్ధానుకు వచ్చి అక్కడ నిలిచిరి. [షిత్తీము]

2\. రేపు యెహోవా మీ మధ్య _________________________ లను చేయును, గనుక మిమ్మును మీరు ________________ పరచుకొనుడి. [అద్బుత కార్యము, పరిశుద్ధ]

3\. నిబంధన మందసము మోయుచున్న యాజకుల కాళ్లు పడిన వెంటనే పారుచున్న ______________ నీళ్లు రెండుగా విభజింపబడెను. [యొర్ధాను]

4\. యెహోషువ, నిబంధన మందసము మోయు యాజకుల కాళ్లు ______________ నడుమ నిలిచిన చోట పండ్రెండు రాళ్లను నిలువబెట్టించెను. [యొర్ధాను]

5\. యెహోవా ఇశ్రాయేలీయులందరి యెదుట ________________ ను గొప్పచేసెను; గనుక వారు మోషేను గౌరవించినట్లు____________________ ను బ్రతుకు దినములన్నిటను అతని గౌరవపరచిరి. [యెహోషువ, యెహోషువ]

6\. మొదటి నెల ______________ తేదిన జనులు యొర్ధానులోనుండి యెక్కి వచ్చిరి. [పదియవ]

7\. యొర్ధానులోనుండి తెచ్చిన పండ్రెండు రాళ్లను యెహోషువ ______________లో నిలువ బెట్టించెను. [గిల్గాలులో]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము** :

1. ఇశ్రాయేలీయులకును యెహోవాయొక్క నిబంధన మందసము మోయు యాజకులకులకును మధ్య ఎంత కొల మూరల దూరము ఉండవలెనని యెహోవా ఆజ్ఞాపించెను ?

    రెండువేలు [యెహో 3:4]

2. యొర్ధాను ఏ కాలమందు దాని గట్లన్నిటిమీద పొర్లిపారును ?

    కోతకాలము [యెహో 3:15]

3. ఎంత మంది యుద్ధసన్నద్ధులై యుద్ధము చేయుటకు యెహోవా సన్నిధిని ఎరికో మైదానమునకు దాటి వచ్చిరి ?

    నలువది వేలు [యెహో 4:6]

4. కోతకాలమంతయు గట్లన్నిటిమీద పొర్లిపారు యొర్ధాను దేని యెదుట విభజింపబడెను ?

    దేవుని నిబంధన మందసము యెదుట [యెహో 4:6]

5. జనులందరును యొర్ధానును దాటునంతవరకు నిబంధన మందసము మోయు యాజకులు ఎచ్చట నిలిచిరి ?

    యొర్ధాను మధ్య [యెహో 3:17]

6. యొర్ధాను నుండి తీసిన రాళ్లను గిల్గాలులో నాటినది ఎవరు ?

    యెహోషువ [యెహో 4:20]

V. <u>**ఎవరు ? ఎవరితో చెప్పిరి**</u> ?

1.[A] "రేపు యెహోవా మీ మధ్య అద్భుతకార్యములు చేయును"

[B] "మిమ్మును మీరు పరిశుద్ధ పరచుకొనుడి" [యెహో 3:5]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - జనులతో

2. "నేడు వారి కన్నుల యెదుట గొప్పచేయ మొదలు పెట్టెదను" [యెహో 3:9]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యెహోషువతో

3.[A] "మీరు ఇక్కడికి వచ్చి మీ దేవుడైన యెహోవా మాట వినుడి" [యెహో 3:9]

[B] "జీవముగల దేవుడు మీ మధ్య ఉన్నాడు" [యెహో 3:11]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - ఇశ్రాయేలీయులతో

4. "మీరు ఈ రాత్రి బసచేయు చోట వాటిని నిలువ బెట్టుడి" [యెహో 4:3]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** -యెహోషువతో

5. "ప్రతివాడును ఒక్కొక్క రాతిని తన బుజముమీద పెట్టుకొని తేవలెను" [యెహో 4:5]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - ఇశ్రాయేలీయులలో గోత్రమునకు ఒక్కరు చొప్పున ఏర్పరచిన పండ్రెండు మందితో

6.[A] "ఈ రాళ్లు చిరకాలము వరకు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా ఉండును"

[B] "అది మీకు ఆనవాలై యుండును" [యెహో 4:7]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - ఇశ్రాయేలీయులలో గోత్రమునకు ఒక్కరు చొప్పున ఏర్పరచిన పండ్రెండు మందితో

7. "యొర్దానునుండి ఎక్కి రండి" [యెహో 4:17]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - యాజకులతో

## VI. ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :

1. నిబంధన మందసమును మోసికొనిపోయినది ఎవరు ? వారికిని జనులకును మధ్య ఎంత దూరము ఉండవలెను ?

   లేవీయులైన యాజకులు నిబంధన మందసమును మోసికొని పోయిరి. వారికిని జనులకు మధ్య రెండు వేల కొలమూరలు ఉండవలెను. [యెహో 3:4]

2. యెహోవా ఇశ్రాయేలీయుల మధ్య అద్భుతకార్యములు చేయునట్లు జనులు ఏమి చేయవలెనని యెహోషువ ఆజ్ఞాపించెను ?

   రేపు యెహోవా మీ మధ్య అద్భుతకార్యములు చేయును గనుక మిమ్మును మీరు పరిశుద్ధ పరచుకొనుడని యెహోషువ ఆజ్ఞాపించెను. [యెహో 3:5]

3. ఇశ్రాయేలీయుల యెదుట యొర్దాను నది ఏ విధముగా రెండుగా విభజింపబడెను ? సర్వలోకనాధుడగు యెహోవా నిబంధన మందసమును మోయు యాజకుల కాళ్లు నీటి అంచున మునగగానే పైనుండి పారు నీళ్లు సారెతాను నొద్దనున్న ఆదామను పురమునకు దగ్గర ఏక రాశిగా నిలిచెను. లవణ సముద్రమును అరాబా సముద్రమునకు పారునవి బొత్తిగా ఆపబడెను. ఈ విధముగా యెహోవా మందసమునకు ముందు యొర్దాను నీళ్లు రెండుగా విభజింపబడెను. [యెహో 3:14-16]

4. యొర్దాను మధ్యలో యాజకులు నిలిచిన స్థలమునుండి 12 రాళ్లను తీసి తమ బుజముల మీద పెట్టుకొని వెళ్లినది ఎవరు ?

ఇశ్రాయేలీయులలో ప్రతి గోత్రమునకు ఒక్కొక్క మనుష్యుని ఏర్పరచి వారు యొర్ధాను మధ్యలో యాజకులు నిలిచిన స్థలమునుండి 12 రాళ్లను తీసికొని తమ బుజములపై పెట్టుకొని పోయిరి. [యెహో 4:4]

5. యొర్ధాను మధ్యనుండి తీయబడిన రాళ్లు ఎందుకు ఇశ్రాయేలీయులకు చిరకాలము వరకు జ్ఞాపకార్ధముగా గిల్గాలులో ఉంచబడెను ?

ఇశ్రాయేలీయులు యొర్ధానును దాటుచుండగా యెహోవా నిబంధన మందసము ముందు యొర్ధాను నీళ్లు ఆపబడెను. యొర్ధానులోనుండి తీయబడిన రాళ్లు ఆ సంభవ మునకు జ్ఞాపకార్ధ ఆనవాలుగా ఉండునట్లుగిల్గాలులో నిలువబెట్టించెను. [యెహో 4:7].

6. యొర్ధాను మధ్యలో నిబంధస మందసము మోయు యాజకుల కాళ్లుయున్న స్థలమందు ఎన్ని రాళ్లు ఎవరిద్వారా నాటబడెను ?

పండ్రెండు రాళ్లు. యెహోషువ వాటిని నాటెను. [యెహో 4:9].

7. ఇశ్రాయేలీయులు దాటి వెళ్లువరకు రాసిగా నిలిచిన యొర్ధాను నీళ్లు ఎప్పుడు వాటి చోటికి ఎప్పటివలే మరలి గట్లన్నిటిమీద పొర్లిపారెను ?

యెహోవా మందసము మోయు యాజకులు యొర్ధాను మధ్యనుండి వెలుపలికి వచ్చినప్పుడు వారి అరికాళ్లు పొడినేలను నిలువగానే యొర్ధాను నీళ్లు వాటి చోటికి ఎప్పటి వలెనె మరలి దాని గట్లంన్నిటిమీద పొర్లిపారెను.

8. యొర్ధాను మధ్యలో యాజకుల కాళ్లు నిలిచిన స్థలమునుండి ఎన్ని రాళ్లు ఎత్తబడెను ? వాటిని ఎచ్చట నిలువ బెట్టించెను ?

పండ్రెండు రాళ్లు ఎత్తబడెను. వాటిని గిల్గాలులో నిలువబెట్టించెను [యెహో 4:20]

9. ఇశ్రాయేలీయులు కనానులో పరవేశించిన విధముగా మనము ఆత్మీయ కనానులోనికి ప్రవేశించుటకు తీర్మానించినయెడల, యెహోవా మనకొరకు ఏమి చేయును ?

యెహోవా మనలను ఆత్మీయ కనానులోనికి నడిపించుటకై, తమకు కలిగిన దంతటిని త్యాగము చేసిన ప్రతిష్టగల సేవకులను ప్రభువు మన కొరకు లేపుచున్నారు. [నీతిబోధ]

10. యెహోవా ఎందుకు ఎర్ర సముద్రపు నీటిని, యొర్ధానుయొక్క నీటిని ఇశ్రాయేలీయులకు ముందుగా ఎండిపోవునట్లు చేసెను ?

యెహోవా బాహువు బలమైనదని భూనివాసులందరు తెలుసుకొనుటకును, ఇశ్రాయేలీయులు ఎల్లప్పుడును యెహోవాయందు భయభక్తులు నిలుపుటకును, యెహోవా ఎర్ర సముద్రము నీళ్లను, యొర్ధాను నీళ్లను ఎండిపోవునట్లు చేసెను. [యెహో 4:23]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1 దేనికి ఛాయగా సర్వలోక నాధునియొక్క నిబంధన మందసము ఇశ్రాయేలీయులకు ముందు యొర్ధానును దాటబోవుచున్నదని యెహోషువ చెప్పెను ?

జీవమగల దేవుడు వారి మధ్య ఉన్నాడనియు, ఆయన కనానీయులను, హిత్తీయులని, హివ్వీయులను, పెరిజ్జీయులను, గెర్గెషీయులను, అమోరీయులను, యెబూసీయులను వెళ్లగొట్టుననియు  వారు తెలుసుకొనుటకు ఛాయగా సర్వలోక నాధునియొక్క నిబంధన మందసము ఇశ్రాయేలీయులకు ముందు యొర్ధానును దాటబోవుచున్నదని యెహోషువ చెప్పెను. [యెహో 3:10,11]

2. ఇశ్రాయేలీయులు యొర్ధానును ఏ విధముగా దాటి వెళ్లిరి ? [లేక]  ఇశ్రాయేలీయులకు ముందుగా యొర్ధాను నది ఏ విధముగా చీలెను ?

ఇశ్రాయేలీయులు యొర్ధానును దాటుటకు తమ గుడారములలోనుండి బయలుదేరిరి. యాజకులు నిబంధన మందసమును జనులకు ముందుగా మోసికొనిపోయి యొర్ధాను వరకు వచ్చిరి. మందసమును మోయుచున్న యాజకుల కాళ్లు నీటి అంచున మునగగానే పైనుండి పారు నీళ్లు సారెతాను నొద్దనున్న ఆదామను పురమువరకు ఏక రాశిగా నిలిచెను. లవణ సముద్రమును అరాబా సముద్రమునకు పారునవి బొత్తిగా ఆపబడెను.

యెహోవాయొక్క మందసమును మోయు యాజకులు యొర్ధాను మధ్య ఆరిన నేలను స్థిరముగా నిలిచిరి. జనులందరు యొర్ధానును దాటుట తుదముట్టువరకు ఇశ్రాయేలీయులందరు ఆరిన నేలమీద దాటుచు వచ్చిరి [యెహో3:14-17]

3. ఇశ్రాయేలీయుల సంతతివారు గిల్గాలులో నాటబడిన ఈ రాల్లెందుకని అడిగినప్పుడు వారికేమి చెప్పవలెనని యెహోవా ఆజ్ఞాపించెను ?

యెహోషువ ఇశ్రాయేలీయులను చూచి - రాబోవు కాలమున మీ సంతతివారు ఈ రాల్లెందుకని తమ తండ్రులను అడుగుదురుగదా, అప్పుడు మీరు ఇశ్రాయేలీయులు ఆరిన నేలమీద ఈ యొర్ధానును దాటిరి. ఎట్లనగా యెహోవా బాహువు బలమైనదని భూనివాసు

లందరు తెలిసికొనుటకును, మీరు ఎల్లప్పుడు మీ దేవుడైన యెహోవాయందు భయభక్తులు నిలుపుటకును, మేము దాటు వరకు యెహోవా తానే మా యెదుట ఎర్రసముద్రమును, యొర్దాను నీళ్లను ఎండజేసెనని వారికి చెప్పవలెనని ఆజ్ఞాపించెను. [యెహో 4:21-24]

**VIII. నీతిబోధ :**

మనలను ఆత్మీయ కనానులోనికి నడిపించుటకై, తమకు కలిగినదంతటిని త్యాగము చేసిన ప్రతిష్టగల సేవకులను ప్రభువు మన కొరకు లేపుచున్నారు.

\- - - - - -

STD - 4 పాఠము - 8

# ఇశ్రాయేలీయులు యెరికోను పట్టుకొనుట

[యెహోషువ 6:1-21]

**I. కంఠత వాక్యము :**

**హెబ్రీయులకు 11:30 :-** విశ్వాసమునుబట్టి యేడు దినముల వరకు ప్రదక్షిణము వేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను.

**మార్కు 11:23,24 :-** ఎవడైనను ఈ కొండను చూచి - నీవు ఎత్తబడి సముద్రములో పడవేయ బడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

**II. జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | యెరికో | - మూసివేయబడిన పట్టణము | [యెహో 6:1] |
| 2. | ఏడు దినములు | - ఏడు మోరలు | [యెహో 6:4] |
| 3. | బూరధ్వని | - కేకలు | [యెహో 6:5] |
| 4. | ఏడు బూరలు | - ఏడు యాజకులు | [యెహో 6:6] |
| 5. | శాపగ్రస్తులు | - హెచ్చరిక | [యెహో 6:18] |
| 6. | యెహోవాకు ప్రతిష్టతలు | - యెహోవా ధనాగారము | [యెహో 6:19] |

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. _______________ పట్టణపు ద్వారము గట్టిగా మూసివేయబడెను. [యెరికో]

2. ________________ బూరలు ఊదవలెను. [యాజకులు]

3. నూను కుమారుడైన __________________ . [యెహోషువ]

4. దండు వెనుకటి భాగము ________________ వెంబడి వచ్చెను. [మందసము]

5. యోధులు బూరలు ఊదుచున్న యాజకులకు __________ నడచిరి. [ముందు]

6. ________________ యెహోవా మందసమును ఎత్తికొని మోసిరి. [యాజకులు]

7. ఇశ్రాయేలీయులు యెరికో పట్టణమును మొత్తము ________________ మారులు చుట్టు తిరిగిరి. [13 పదమూడు]

8. ఇశ్రాయేలీయులు ఏడవ దినమున _________ మారులు యెరికో పట్టణమును చుట్టు తిరిగిరి. [ఏడు]

9. ఇశ్రాయేలీయులు బూరధ్వని విని ఆర్భాటముగా కేకలు వేయగా ______________ కూలెను. [ప్రాకారము]

## IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :

1. యెరికో పట్టణమును పట్టుకొనుటకు యెహోవా ఎవరికి ఆలోచన ఇచ్చెను ?

   యెహోషువాకు [యెహో 6:2]

2. మొదటి ఆరు దినములు ఇశ్రాయేలీయులు యెరికో పట్టణమును ఎన్ని మారులు చుట్టిరి ?

   ఒక్కమారు [యెహో 6:3]

3. ఏడవ దినమున యెరికో పట్టణమును ఇశ్రాయేలీయులు ఎన్ని మారులు చుట్టిరి ?

   ఏడు మారులు [యెహో 6:4]

4. యెరికో పట్టణమును ఇశ్రాయేలీయులు మొత్తముఎన్ని మారులు చుట్టిరి ?

   13 మారులు [సిలబస్]

5. యెరికో పట్టణము దానిలో నున్న యావత్తును ఎవరి వలన శపింపబడెను ?

   యెహోవా వలన [యెహో 6:17]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1.[A] "చూడుము, నేను యెరికోను దాని రాజును పరాక్రమముగల శూరులను నీ చేతికి అప్పగించుచున్నాను"

[B] "జనులందరు ఆర్భాటముగా కేకలు వేయవలెను " [యెహో 6:2]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యెహోషువతో

2.[A] "మీరు సాగి పట్టణమును పట్టుకొనుడి"

[B] "యోధులు యెహోవా మందసమునకు ముందుగా నడువవలెను" [యెహో 6:7]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - జనులతో

3.[A] "మీరు కేకలు వేయుడని నేను మీతో చెప్పు దినమువరకు మీరు కేకలు వేయవద్దు. మీ కంఠధ్వని వినబడవద్దు"

[B] "మీ నోటనుండి ఏ ధ్వనియు రావలదు" [యెహో 6:10]

**ఎవరు** - యెహోషువ ఎవరితో - జనులతో

4. "కేకలు వేయుడి, యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించియున్నాడు" [యెహో 6:16]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - జనులతో

5. "మీరు శపింపబడిన దానిని బట్టి జాగ్రత్తగా ఉండుడి"

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - జనులతో

6. "యెహోవాకు ప్రతిష్టితములగు వాటిని యెహోవా ధనాగారములో ఉంచవలెను "

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - జనులతో

**VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. ఇశ్రాయేలీయులకు ముందు యెరికో పట్టణము ఏ విధముగా ఉండెను ?

ఇశ్రాయేలీయుల భయముచేత ఎవడును వెలుపలికి పోకుండను లోపలికి రాకుండను యెరికో పట్టణము ద్వారము మూసివేయబడి యుండెను.[యెహో 6:1]

2. ఇశ్రాయేలీయులకు ముందు మూసివేయబడిన పట్టణము ఏది ? దాని చుట్టు తిరుగుటకు యెహోషువాకు ఆలోచన ఇచ్చినది ఎవరు ?

ఇశ్రాయేలీయులకు ముందు మూసివేయబడిన పట్టణము యెరికో పట్టణము. దాని చుట్టు తిరిగి వచ్చుటకు యెహోవా యెహోషువకు ఆలోచన ఇచ్చెను. [యెహో 6:1-3] .

3. యెహోషువ ఎవరి కుమారుడు ? అతడు నిబంధన మందసమును తీసికొనిపోవుటకు ఎవరికి ఆజ్ఞాపించెను ?

యెహోషువ నూను కుమారుడు. నిబంధన మందసమును తీసికొనిపోవుటకు యాజకులకు ఆజ్ఞాపించెను. [యెహో 6:6].

4. నిబంధన మందసమునకు ముందు వెళ్లిన యాజకులు ఎంత మంది ? వారు దేనిని పట్టుకొని పోవలెనని యెహోవా యెహోషువకు ఆజ్ఞాపించెను ?

ఏడుగురు యాజకులు యెహోవా మందసమునకు ముందుగా పొట్టేలు కొమ్ము బూరలు ఏడు పట్టుకొని వెళ్లవలెనని యెహోవా యెహోషువకు ఆజ్ఞాపించెను. [యెహో 6:6]

5. ఇశ్రాయేలీయులు యెరికో పట్టణమును ఎన్ని దినములు చుట్టి వచ్చిరి ? మొత్తము ఎన్ని మారులు చుట్టిరి ?

ఇశ్రాయేలీయులు యెరికో పట్టణమును యేడు దినములు చుట్టి వచ్చిరి. వారు ఒక మారు చొప్పున 6 దినములును, యేడవ దినమున యేడు మారులును, మొత్తము పదమూడు మారులు చుట్టు తిరిగి వచ్చిరి.

6. యెహోషువ యెరికో పట్టణమును పట్టుకొనినప్పుడు ఎవరెవరు కాపాడబడిరి ?

రాహాబు ఆమె యింటనున్నవారందరును ప్రాణముతో కాపాడబడిరి. [యెహో 6:17]

7. ఇశ్రాయేలీయులు ఎందుకు శపింపబడిన దానినుండి జాగ్రత్తగానుండవలెనని యెహోషువ వారికి ఆజ్ఞాపించెను ?

శపింపబడిన దానిలో కొంచెమైనను మీరు తీసుకొనినయెడల మీరు శాపగ్రస్తులై ఇశ్రాయేలీయుల పాళెమునకు శాపము తెప్పించి దానికి బాధ కలుగజేయుదురు. గనుక శపింపబడిన దానిని మీరు ముట్టకూడదు అని యెహోషువ ఆజ్ఞాపించెను. [యెహో 6:16]

8. యెరికో పట్టణములో యెహోవాకు ప్రతిష్టితములుగా నున్నవి ఏవి ? అవి ఎవరి ధనాగారములో నుంచవలెను ?

వెండియు, బంగారమును, ఇత్తడి పాత్రలును, ఇనుప పాత్రములును యెహోవాకు ప్రతిష్టతములగును.వాటిని యెహోవా ధనాగారములో నుంచవలెను. [యెహో 6:19]

9. యెరికో ప్రాకారము కూలిన వెంటనే జనులు ఏమి చేసిరి ?

ప్రజలందరు తమకు యెదుటిగా చక్కగా పట్టణము ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టుకొనిరి. వారు పురుషులనేమి స్త్రీలనేమి చిన్నపెద్దలందరిని యెద్దులను గొర్రెలను గాడిదలను ఆ పట్టణములోనున్న సమస్తమును కత్తివాత సంహరించిరి. [యెహో 6:20,21].

10. జయమును పొందుటకు మనము ఏమి చేయవలెను ?

మనము దేవుని ఆలోచనను విశ్వసించి, దానికి లోబడి, దేవునికి స్తోత్రించినయెడల జయము పొందుదుము. [నీతిబోధ]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. ఇశ్రాయేలీయుల యెదుట మూసివేయబడిన యెరికో పట్టణమును పట్టుకొనుటకై యెహోవా, యెహోషువాకు ఇచ్చిన ఆలోచన ఏమి ?

యెహోవా యెహోషువాతో - నేను యెరికోను దాని రాజును పరాక్రమముగల శూరులను నీ చేతికి అప్పగించుచున్నాను. మీరందరు యుద్ధసన్నద్ధులై పట్టణమును ఆవరించి యొకమారు దాని చుట్టు తిరుగవలెను. ఆలాగు ఆరు దినములు చేయుచు రావలెను. ఏడుగురు యాజకులు పొట్టేలు కొమ్ముల బూరలను పట్టుకొని ముందుగా నడువవలెను. ఏడవ దినమున మీరు ఏడు మారులు పట్టణమును తిరుగుచుండగా ఆ యాజకులు బూరలను ఊదవలెను. మానక ఆ కొమ్ములతొ వారు ధ్వని చేయుచుండగా మీరు బూర ధ్వనులను వినునప్పుడు జనులందరు ఆర్భాటముగా కేకలు వేయవలెను. అప్పుడు ఆ పట్టణ ప్రాకారము కూలును, గనుక జనులు తమ యెదుటికి చక్కగా ఎక్కుదురు అని ఆలోచన ఇచ్చెను.[ యెహో 6:2-5]

2. ఇశ్రాయేలీయులు యెరికో పట్టణమును పట్టుకొనుటకు వెళ్లినప్పుడు యెహోషువ జనులకు ఇచ్చిన ఆజ్ఞ ఏమి ?

యెహోషువ జనులతో - మీరు కేకలు వేయుడని నేను మీతో చెప్పు దినము వరకు మీరు కేకలు వేయవద్దు. మీ కంఠధ్వని వినబడనీయవద్దు. మీ నోటనుండి ఏ ధ్వనియు రావలదు. నేను చెప్పునప్పుడే మీరు కేకలు వేయవలెనని జనులకు ఆజ్ఞ ఇచ్చెను. [యెహో 6:10]

3. ఇశ్రాయేలీయులు యెరికో పట్టణమును చుట్టు తిరిగిన క్రమమును వ్రాయుము.

[a] యోధులు యాజకులకు ముందుగా నడచిరి.

[b] ఏడుగురు యాజకులు పొట్టేళ్ల కొమ్ము బూరలను ఏడు పట్టుకొని, నిలువక యెహోవా మందసమునకు ముందుగా బూరలు ఊదుచు వచ్చిరి.

[c] యెహోవా మందసము వారి వెనుక వచ్చెను.

[d] వెనుక దండు, బూరలు నూదునప్పుడు మందసమునకు వెనుక వెంబడి వచ్చెను. [యెహో 6:13]

4. ఇశ్రాయేలీయులు యెరికో పట్టణమును చుట్టి వచ్చినప్పుడు, ఏడవ మారు యాజకులు బూరలు ఊదగా, యెహోషువ జనులకు ఇచ్చిన ఆజ్ఞ ఏమి ?

యెహోషువ జనులను చూచి, కేకలు వేయుడి. యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించియున్నాడు. ఈ పట్టణమును దీనిలో నున్నది యావత్తును యెహోవా వలన నశింపబడెను. శపింపబడిన దానిలో కొంచెమైనను మీరు తీసుకొనినయెడల మీరు శాపగ్రస్తులై ఇశ్రాయేలీయుల పాళెమునకు శాపము తెప్పించి దానికి బాధకలుగ జేయుదురు. గనుక శపింపబడిన దానిని మీరు ముట్టకూడదు. వెండియు బంగారమును ఇత్తడిపాత్రలను ఇనుప పాత్రలను యెహోవాకు ప్రతిష్టతములగును. వాటిని యెహోవా ధనాగారములో నుంచవలెను. [యెహో 6:16-19]

5. యెరికో పట్టణముయొక్క ప్రాకారము ఎప్పుడు కూలెను ?

ఏడవ దినమున ఏడవ మారు యాజకులు బూరలు ఊదగా యెహోషువ జనులను చూచి, కేకలు వేయుడి పట్టణమును యెహోవా మీకు అప్పగించియున్నాడు. ఆ విధముగానే ఆ బూరల ధ్వని వినినప్పుడు జనులు ఆర్భాటముగా కేకలు వేయగా ప్రాకారము కూలెను. [యెహో 6:16,20]

**VIII. <u>నీతిబోధ</u> :**

మనము దేవుని ఆలోచనను విశ్వసించి, దానికి లోబడి, దేవునికి స్తోత్రించిన యెడల జయము పొందుదుము.

\- - - - - -

STD - 4 పాఠము - 9

## ఆకాను [యెహోషువ. అధ్యా - 7]

**I. <u>కంఠత వాక్యము</u> :**

**<u>I కొరింథీయులకు 5:6</u> :-** మీరు అతిశయపడుట మంచిదికాదు. పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా ?

**II. <u>జతపరచుట</u> :**

| | | | |
|---|---|---|---|
| 1. | ఆకాను | - కర్మీ కుమారుడు | [యెహో 7:1] |
| 2. | ఆకాను | - శపింపబడిన దానిని తీసుకొనెను | [యెహో 7:1] |
| 3. | ఆకాను | - దుష్కార్యము చేసినవాడు | [యెహో 7:15] |
| 4. | ఆకాను | - యూదా గోత్రము | [యెహో 7:1,16] |

5. ఆకాను - ఆకోరు లోయ [యెహో 7:24]

III. **ఖాళీలను పూర్తిచేయుము :**

1. శపితమైన దాని విషయములో ఇశ్రాయేలీయులు ________________ చేసిరి. [తిరుగుబాటు]

2. ___________ శపితము వేయబడిన దానిలో కొంత తీసుకొనెను గనుక యెహోవా ____________________ మీద కోపించెను. [ఆకాను, ఇశ్రాయేలీయుల]

3. ఇశ్రాయేలీయులు __________ వారి యెదుట నిలువలేక పోయిరి. [హాయి]

4. హాయివారు, ఇశ్రాయేలీయుల _____________________ మనుష్యులను హతము చేసిరి. [ముప్పది ఆరు}

5. హాయివారు ముప్పది ఆరు మందిని హతము చేసినప్పుడు ___________ గుండెలు కరిగి నీరైపోయెను [జనుల]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. ఆకాను శపితమైన దానిని తీసుకొనినప్పుడు యెహోవా కోపము ఎవరిపై మండెను ?

   ఇశ్రాయేలీయుల మీద [యెహో 7:1]

2. హాయివారు ఇశ్రాయేలీయులను హతము చేసినప్పుడు ఎవరి గుండెలు కరిగి నీరై పోయెను ?

   జనుల గుండెలు [యెహో 7:5]

3. శపితమైన దానిని ఏమి చేయవలెనని యెహోవా ఇశ్రాయేలీయులకు ఆలోచన ఇచ్చెను ?

   నిర్మూలము [యెహో 7:12]

4. ఇశ్రాయేలీయులలో దుష్కార్యము చేసిన వాడు ఎవడు ?

   ఆకాను [యెహో 7:15]

5. ఆకాను ఏ లోయలో చంపబడెను ?

   ఆకోరు లోయలో [యెహో 7:26]

6. ఆకానును రాళ్లతో కొట్టి చంపిన తరువాత ఎవరు తమ కోపోద్రేకమును విడచి మల్లుకొనెను ?

   యెహోవా [యెహో 7:26]

V. **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "వారు "కొద్దిగా ఉన్నారుగదా" [యెహో 7:3]

**ఎవరు** - వేగులవారు **ఎవరితో** - యెహోషువతో

2. "మేము యొర్ధాను అవతల నివసించుట మేలు" [యెహో 7:7]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - యెహోవాతో

3. "ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము" [యెహో7:20]

**ఎవరు** - ఆకాను **ఎవరితో** - యెహోషువతో

4.[A] "నా కుమారుడా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు మహిమ చెల్లించుము"

[B] "నీవు చేసిన దానిని మరుగు చేయక నాకు చెప్పుము" " [యెహో 7:19]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - ఆకానుతో

5.[A] "నీవేల మమ్మును బాశపరచితివి" [B]. "నేడు యెహోవా నిన్ను బాధపరచును" [యెహో 7:25].

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - ఆకానుతో

6.[A] "లెమ్ము నీవేల ఇక్కడ ముఖము నేల మోపుకొందువు" [యెహో 7:10]

[B] "శాపగ్రస్తులైనవారు మీ మధ్యనుండకుండ మీరు వారిని నిర్మూలము చేసితేనే తప్ప నేను మీకు తోడైయుండను "

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యెహోషువతో

**VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. శపితమైనదానిని తీసి దాచి, ఇశ్రాయేలీయులపై యెహోవా కోపపడుటకు కారణముగా యున్నది ఎవరు ? అతడు ఏ గోత్రమునకు చెందినవాడు ?

ఆకాను. అతడు యూదా గోత్రమునకు చెందినవాడు. [యెహో 7:1]

2. యెరికో పట్టణమును పట్టుకొనిన తరువాత, యెహోషువ ఏ పట్టణమును వేగు చూచుటకు మనుష్యులను పంపెను ? అది దేనికి సమీపముగా యున్నది ?

హాయి పట్టణమును వేగు చూచుటకు యెహోషువ మనుష్యులను పంపెను. అది బేతేలుకు తూర్పు దిక్కున బెతావెనుకు సమీపముగా యున్నది. [యెహో 7:2]

3. హాయి పట్టణమును పట్టుకొనుటకు ఎంతమంది వెళ్లిరి ? హాయి మనుష్యులు ఎంత మందిని హత మార్చిరి ?

ఇశ్రాయేలీయులు ఇంచిమించు మూడువేల మంది వెళ్లిరి. హాయి మనుష్యులు వారిలో ముప్పది ఆరు మందిని హతమార్చిరి. [యెహో 7:4,5]

4. హాయి మనుష్యులు ఇశ్రాయేలీయులను ముప్పది ఆరు మందిని హతమార్చినప్పుడు, జనుల యొక్క గుండె ఏమాయెను ?

జనుల గుండె కరిగి నీరై పోయెను. [యెహో 7:5]

5. హాయివారు ఇశ్రాయేలీయులను జయించినప్పుడు, యెహోవా మందసమునకు ముందు నేల మీద ముఖము మోపుకున్నది ఎవరు ?.

యెహోషువయు, ఇశ్రాయేలీయుల పెద్దలు యెహోవా మందసమునకు ముందు నేల మీద ముఖము మోపుకొని యుండిరి [యెహో 7:6].

6. యొర్దాను అవతల నివసించుట మేలని యెహోవా యొద్ద అడిగినది ఎవరు ? ఎవరు తమ శత్రువులకు వీపు చూపిరి ?

యెహోషువ, యెహోవా యొద్ద చెప్పెను. తమ శత్రువులకు వీపు చూపినది ఇశ్రాయేలీయులు.

7. ఇశ్రాయేలీయులు హాయివారి యెదుటనుండి పారిపోయిరని వినినప్పుడు, కనానీయులు తమకు ఏమి చేయబోవుదురని యెహోషువ యెహోవాతో చెప్పెను ?

కనానీయులును ఈ దేశవాసులందరును విని, మమ్మును చుట్టుకొని మా పేరు భూమిమీద నుండకుండ తుడిచివేయుదురని యెహోషువ యెహోవాతో చెప్పెను. [యెహో 7:9]

8. ఇశ్రాయేలీయులు ఎంతవరకు తమ శత్రువుల యెదుట నిలువలేరని యెహోవా యెహోషువతో చెప్పెను ?

ఇశ్రాయేలీయులు శాపగ్రస్తమైనది మీ మధ్యనుండి నిర్మూలము చేయువరకు మీ శత్రువుల యెదుట నిలువలేరు అని యెహోషువతో యెహోవా చెప్పెను. [యెహో 7:13]

9. యెహోవా నిబంధనను మీరి, ఇశ్రాయేలీయులలో దుష్కార్యము చేసిన వాడు ఎవడు ? వానిని, వానికి కలిగిన వారినందరిని ఏమి చేయవలెనని యెహోవా చెప్పెను ?

ఇశ్రాయేలీయులలో దుష్కార్యము చేసినవాడు ఆకాను. వానిని వానికి కలిగిన వారినందరిని అగ్నిచేత కాల్చివేయవలెనని యెహోవా చెప్పెను. [యెహో 7:15].

10. యెరికో పట్టణమునుండి ఆకాను ఆశించి తిసికొనిన వస్తువులు ఏవి ?

1. ఒక మంచి షీనారు పై వస్త్రము. 2. రెండు వందల తులముల వెండి.

3. ఏబది తులముల ఎత్తుగల ఒక బంగారు కమ్మి. [యెహో 7:21]

11. ఆకాను యెరికో పట్టణమునుండి ఆశించి తెచ్చిన వస్తువులను ఎచ్చట ఉంచెను ?

ఆకాను యెరికో పట్టణమునుండి ఆశించి తెచ్చిన వస్తువులను తన డేరా మధ్యలో భూమిలో దాచెను.

12. యెహోషువ పంపిన మనుష్యులు, ఆకాను డేరా మధ్యనుండి ఎత్తిన వస్తువులను ఎవరియొద్దకు తెచ్చిరి ? ఎచ్చట యుంచిరి ?

యెహోషువ యొద్దకును, ఇశ్రాయేలీయుల పెద్దల యొద్దకును తెచ్చి యెహోవ సన్నిధిని ఉంచిరి.

13. ఆకాను తన నేరమును ఒప్పుకొనిన తరువాత, యెహోషువ అతనితో ఏమి చెప్పెను ?

నీవేల మమ్మును బాధపరచితివి ? నేడు యెహోవా నిన్ను బాధపరచును అని చెప్పెను.[యెహో7:25]

14. యెహోవా ఎందుకు ఆకానును, అతనికి కలిగిన సమస్తమును అగ్నిచేత కాల్చబడవలెనని యెహోషువకు ఆజ్ఞ ఇచ్చెను ?

యెహోవా నిబంధనను మీరి, ఇశ్రాయేలీయులలో దుష్కార్యము చేసినందున, అతనిని, అతనికి కలిగిన సమస్తమును అగ్నిచేత దహింపబడవలెనని యెహోవా, యెహోషువకు ఆజ్ఞ ఇచ్చెను.

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. హాయి పట్టణమును వేగు చూచుటకు వెళ్లినవారు తిరిగివచ్చి, యెహోషువ యొద్ద ఏమి చెప్పిరి ?

హాయి పట్టణమును వేగు చూచుటకు వెళ్లినవారు తిరిగివచ్చి - జనులందరిని వెళ్లనీయకుము. రెండు మూడు వేలమంది వెళ్లి హాయిని పట్టుకొనవచ్చును. జనులందరు ప్రయాసపడి అక్కడకి వెళ్లనేల? హాయివారు కొద్దివారుగాయున్నారు అని చెప్పిరి [యెహోషు 7:3]

2. ఇశ్రాయేలీయులు ఎందుకు తమ శత్రువుల యెదుట నిలువలేక పోయిరి ?

ఇశ్రాయేలీయులు పాపము చేసియున్నారు. నేను వారితో చేసిన నిబంధనను వారు మీరి యున్నారు. శపితమైన దానిని కొంత తీసుకొని, దొంగలి బోకి తమ సామానులలో దాచి

ఉంచుకొనియున్నారు. కాబట్టి ఇశ్రాయేలీయులు శాపగ్రస్తులై తమ శత్రువులయెదుట నిలువ లేక పోయిరి అని యెహోవా యెహోషువతో చెప్పెను.

3. యెరికోనుండి శపితమైనదానిని తీసినవానిని యెహోషువ ఏ విధముగా కనిపెట్టెను ?

యెహోవా మాటను బట్టి, యెహోషువ ఉదయమున లేచి ఇశ్రాయేలీయుల వారి గోత్రములను బట్టి రప్పించెను. అప్పుడు యూదా గోత్రము పట్టుబడెను. అతడు యూదా వంశమును రప్పించినప్పుడు జెరహీయుల వంశము పట్టుబడెను. జెహీయుల వంశమును రప్పించినప్పుడు జబ్దీ పట్టుబడెను. జబ్దీ యింటివారిని రప్పింపగా కర్మీ కుమారుడైన ఆకాను పట్టుబడెను. ఈ విధముగా యెహోషువ శపితమైనదానిని తీసుకొనినవానిని కనిపెట్టెను [యెహో 7:16-18]

4. శపితమైనదానిని ఆకాను తీసెనని తెలిసిన తరువాత యెహోషువ అతనియొద్ద ఏమి చెప్పెను ?

యెహోషువ ఆకానును చూచి - నా కుమారుడా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు మహిమ చెల్లించి, ఆయన యెదుట ఒప్పుకొని, నీవు చేసిన దానిని మరుగు చేయక నాకు తెలుపుమని చెప్పెను.

5. ఆకానును అతనికి కలిగిన సమస్తమును యెహోషువయు ఇశ్రాయేలీయులు ఏమి చేసిరి ?

ఆకానును, ఆ వెండిని, ఆ పైవస్త్రమును, ఆ బంగారు కమ్మిని, ఆకాను

కుమారులను

కుమార్తెలను ఎద్దులను గాడిదలను మందను డేరాను వానికి కలిగిన సమస్తమును పట్టు కొని ఆకోరు లోయలోనికి తీసుకొనివచ్చిరి. అప్పుడు యెహోషువ - నీవేల మమ్మును బాధపరచితివి. నేడు యెహోవా నిన్ను బాధపరచుననగా ఇశ్రాయేలీయులందరు వానిని రాళ్లతో చావగొట్టి వాటిని అగ్ని చేత దహించి వారిమీద రాళ్లను పెద్దకుప్పగా వేసిరి.

6. ఇశ్రాయేలీయులు హాయివారి యెదుటనుండి పారిపోయినప్పుడు, యెహోషువ ఏ విధముగా యెహోవాకు మొర్రపెట్టెను ?

యెహోషువ అయ్యో, ప్రభువా యెహోవా, మమ్ములను నశింపజేయునట్లు అమోరీయుల చేతికి మమ్మును అప్పగించుటకు ఈ జనులను ఈ యొర్దానును నీ వెందుకు దాటించితివి ? ఇశ్రాయేలీయులు తమ శత్రువుల యెదుట నిలువలేక .వెనుకకు తిరిగి నందుకు నేనేమి చెప్పగలను. కనానీయులు ఈ దేశనివాసులందరును విని, మమ్మును

చుట్టుకొని మా పేరు భూమిమీద నుండకుండ తుడిసివేసిన యెడల, ఘనమైన నీ నామమును గూర్చి నేనేమి చేయుదునని ప్రార్థించెను. [యెహో 7:7-9]

7. యెహోవా మందసమునకు ముందు పడియున్న యెహోషువతో, యెహోవా ఏమి చేయుమని చెప్పెను ?

    యెహోవా, యెహోషువను చూచి - నీవు లేచి జనులను పరిశుద్ధపరచి వారితో ఈలాగు చెప్పుము. రేపటికి మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనుడి. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చినదేమనగా - ఇశ్రాయేలీయులారా మీ మధ్య శాపగ్రస్తమైనది ఒకటి కలదు.మీరు దానిని మీ మధ్యనుండకుండ నిర్మూలము చేయువరకు మీ శత్రువుల యెదుట నిలువలేరు. ఉదయమున మీ గోత్రముల వరుసను బట్టి మీరు రప్పింపబడుదు. అప్పుడు యెహోవా ఏ గోత్రమును చూచించునో అది వంశముల ప్రకారము దగ్గరకు రావలెను. యెహోవా చూచించు వంశము కుటుంబముల ప్రకారము దగ్గరకు రావలెను. యెహోవా చూచించు కుటుంబము పురుషుల వరుస ప్రకారము రావలెను. అని చెప్పు మనెను. [యెహో 7:13,14]

8. యెహోషువ యొద్ద ఆకాను చేసిన ఒప్పుకోలు ఏమి ?

    ఆకాను యెహోషువతో - ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము. దోపుడు సొమ్ములో ఒక మంచి షీనారు పైవస్త్రమును, రెండువందల తులముల వెండిని, ఏబది తులముల ఎత్తుగల ఒక బంగారు కమ్మిని నేను చూచి వాటిని ఆశించి తీసికొంటిని. అదిగో నా డేరా మధ్య అవి భూమిలో దాచబడియున్నవి. ఆ వెండి దాని క్రింద ఉన్నదని చెప్పెను [యెహో 7:20,21]

**VIII.** **నీతిబోధ :** సంఘములో దేవుని ఆజ్ఞకు లోబడని ఒక మనుష్యుని నిమిత్తము సంఘమంతయు బాధింపబడును.

- - - - - -

STD - 4 పాఠము - 10

## యెహోషువ హాయి పట్టణమును పట్టుకొనుట

[యెహోషువ 8:1-29]

**I.** **కంఠత వాక్యము :**

**II తిమోతీ 2:5** :- మరియు జెట్టియైనవాడు పోరాడునప్పుడు, నియమప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు.

**II. జతపరచుము :**

| | | | |
|---|---|---|---|
| 1, | యెహోషువ | - ఈటె | [యెహో 8:26] |
| 2. | హాయి | - మాటుగాండ్లు | [యెహో 8:2] |
| 3. | హాయి | - పాడైపోయిన మట్టి దిబ్బ | [యెహో 8:28] |
| 4. | హాయి రాజు | - మ్రానుమీద వ్రేలాడదీయబడినవాడు | [యెహో 8:29] |

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1, యెహోవా, హాయి పట్టణపు పడమటి వైపున _______________ నుంచుమని చెప్పెను. [మాటుగాండ్లు]

2. ఇశ్రాయేలీయులకు హాయికి మధ్య ఒక _____________ ఉండెను. [లోయ]

3. సకల సైన్యమును మాటుగాండ్లను ఉంచిన తరువాత _______________ ఆ రాత్రి __________ లోనికి దిగిపోయెను. [యెహోషువ, లోయ]

4. హాయిలోనేగాని ______________లోనేగాని మిగిలియుండలేదు. [బేతేలు]

5. నీవు చేత పట్టుకొనిన ___________ హాయి వైపుగా చూపుము. [ఈటె]

6. ____________ పట్టణమును తగులబెట్టిరి. [హాయి]

7. హాయివారు వెనుకవైపు తిరిగి చూచినప్పుడు ఆ పట్టణముయొక్క ___________ ఆకాశమున కెక్కుచుండెను. [పొగ]

8. హాయియొక్క స్త్రీ పురుషులందరు ______________ వేల్;అ మంది పడిరి.

[పంద్రెండు]

9. హాయి నివాసుమంరిని నిర్మూలము చేయువరకు ___________ పట్టుకొని చాచిన తన __________ తిరిగి ముడుచుకొనలేదు [ఈటె. చేతిని]

10. ___________ రాజును ప్రాణముతో పట్టుకొని యెహోషువ యొద్దకు తీసుకొనివచ్చిరి. [హాయి]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. యెహోషువయు, యోధులందరును బయలుదేరి ఉత్తర దిక్కున ఎప్పుడు వచిరి ?

ఉదయమున [యెహో 8:10]

2. పట్టణమును తెరచిపెట్టి ఇశ్రాయేలీయులు తరుముచు పోయినవారు ఎవరు ?

హాయి పట్టణస్తులు [యెహో 8:17]

3. యెహోవా మాట చొప్పున, యెహోషువ దేనిని హాయి పట్టణమునకు నేరుగా చాపుచుండెను ?

ఈటె [యెహో 8:18]

4. యెహోషువ హాయి రాజును ఏమి చేదెను ?

మ్రానుమీద వ్రేలాడదీసెను .[యెహో 8:20]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "పట్టణమునకు వెనుక మాటుగాండ్లను ఉంచుము" [యెహో 8:2]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యెహోషువతో

2.[A] "పట్టణమునకు బహుదూరమునకు వెళ్లక మీ రందరు సిద్ధపడియుండుడి" [యెహో 8:4]

[B] "మేము పట్టణమునొద్దనుండి వారిని తొలగి రాజేయువరకు వారు మావెంబడి బయలుదేరి వచ్చెదరు"

[C] "మీరు పట్టణమును పట్టుకొనినప్పుడు, దనిని తగుల బెట్టవలెను" [యెహో 8:8]

[D] "యెహోవా మాట చొప్పున జరిగించుడి" [యెహో 8:8]

**ఎవరు** - యెహోషువ **ఎవరితో** - ముప్పది వేల యోధులతో

3. "ఈటెను హాయి వైపు చూపుము" [యెహో 8:18]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - యెహోషువతో

**VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము** :

1. ఎవరు చంపబడిన తరువాత యెహోవా, యెహోషువను ధైర్యపరచి అతనికి ఆలోచన ఇచ్చెను ?

ఆకాను చంపబడిన తరువాత యెహోవా, యెహోషువను ధైర్యపరచి అతనికి ఆలోచన ఇచ్చెను.

2. యెహోవా, యెహోషువతో ఎచ్చట మాటుగాండ్లను ఉంఛమని చెప్పెను ?

హాయి పట్టణమునకు పడమటి వైపున మాటుగాండ్లను ఉంచమని యెహోవా యెహోషువతో చెప్పెను.

3. యెహోషువ బేతేలునకును హాయికి మధ్య ఎంత మందిని పొంచియుండుటకు పంపెను ?

ఇంచుమించు ఐదు వేల మందిని పొంచియుండుటకు పంపెను. [యెహో 8:10-12]

4. హాయి పట్టణమును పట్టుకొనినప్పుడు, ఏమి చేయవలెనని యెహోషువ పొంచియున్నవారితో చెప్పెను ?

హాయి పట్టణమును పట్టుకొనినప్పుడు, తగులబెట్టవలెనని యెహోషువపొంచియున్న వారితో చెప్పెను.

5. హాయి పట్టణమునకు విరోధముగా యోధులను పొంచియుండుటకు ఉంచిన తరువాత, ఆ రాత్రి యెహోషువ ఎవరితో బసచేసెను ?

యెహోషువ ఆ రాత్రి జనుల మధ్య బసచేసెను. [యెహో 8:9]

6. పట్టణమును తెరచి పెట్టి ఇశ్రాయేలీయులను తరుముచు వెళ్లిన మనుష్యులు ఎవరు ?

హాయిలోనున్న జనులందరు.

7. ఇశ్రాయేలీయులు హాయివారిని జయించిన తరువాత, ఎవరిని ప్రాణముతో పట్టుకొని యెహోషువ యొద్దకు తెచ్చిరి ?

హాయి రాజును ప్రాణముతో పట్టుకొని యెహోషువ యొద్దకు తెచ్చిరి. [యెహో 8:23]

8. యెహోషువ హాయి నివాసులందరిని నిర్మూలము చేయువరకు ఏమి చేయవలసి వచ్చెను ?

యెహోవా మాటను బట్టి, హాయి నివాసులందరిని నిర్మూలము చేయువరకు యెహోషువ తన చేతిలోనున్న ఈటెను పట్టుకొని చాచిన తన చేతిని తిరిగి ముడుచుకొనలేదు. [యెహో 8:26]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. ఆకానును చంపినతరువాత యెహోవా, యెహోషువను ధైర్యపరచి అతనికి ఇచ్చిన ఆలోచన ఏమి ?

[I]. ఆకానును చంపిన తరువాత యెహోవా యెహోషువతో భయపడకుము, జడియకుము అని ధైర్యపరచెను.

[II] నీవు యుద్ధసన్నద్ధులైన వారినందరిని తోడుకొని హాయి మీదికి పొమ్ము.

[III] చూడుము, నేను హాయి రాజును అతని జనులను, అతని పట్టణమును, అతని దేశమును నీచేతికి అప్పగించుచున్నాను.

]IV] .నీవు యెరికోకును దాని రాజుకును ఏమి చేసితివో, అదే హాయికిని దాని రాజుకును చేసెదవు.

[V]  అయితే దాని సొమ్మును పశువులును మీరు కొల్లగా దోచుకొనవలెను.

[VI] పట్టణమునకు పడమటి వైపున మాటుగాండ్లను ఉంచుము అని ఆలోచన ఇచ్చెను. [యెహో8:12]

2. హాయి పట్టణమును పట్టుకొనుటకై యోధులు ఏమి చేయవలెనని యెహోషువ ఆజ్ఞ ఇచ్చెను ?

1. హాయి పట్టణమును పట్టుకొనుటకై యెహోషువ యోధులను చూచి, మీరు పట్టణమునకు పడమటి వైపును పట్టుకొనుటకై పొంచియుండవలెను

2. పట్టణమునకు బహు దూరమునకు వెళ్లక మీరందరు సిద్ధపడియుండుడి.

3. నేను నాతో కూడయున్న జనులందరు పట్టణమునకు సమీపించెదము.

4. వారు మునుపటివలె మమ్మును ఎదుర్కొనుటకు బయలుదేరగా మేము వారి యెదుట నిలువలేక పారిపోదుము.

5. మునుపటివలే వీరు మన యెదుట నిలువలేక పారిపోవుదురని వారనుకొని, మేము పట్టణమునుండి వారిని రాజేయువరకు వారు మా వెంబడి బయలుదేరి వచ్చెదరు.

6. మేము వారి యెదుట నిలునలేక పారిపోయినప్పుడు, మీరు పొంచియుండుట మాని లేచి పట్టణమును పట్టుకొనుడి.మీ దేవుడైన యెహోవా దానిని మీ చేతికప్పగించును.

7. మీరు ఆ పట్టణమును పట్టుకొనినప్పుడు దానిని తగుల బెట్టవలెను.

8. ఇదిగో నేను మీకాజ్ఞాపించియున్నాను అని యెహోషువ వారిని పంపించెను. [యెహో 8:4-8]

3. యెహోషువయు ఇశ్రాయేలీయులును హాయికిని దాని రాజుకును ఏమి చేసిరి ?

హాయి నివాసులందరిని కత్తితో సంహరించిరి. ఆ పట్టణములోని పశువులను సొమ్మును తమ కొరకు కొల్లగా దోచుకొనిరి హాయి నిత్యము పాడైపోవలెనని దాని కాల్చివేసెను. నేటివరకు అది అట్లేయున్నది. హాయి రాజును సాయంకాలమువరకు మ్రానుమీద వ్రేలాడదీసెను. [యెహో 8:24, 27-29]

VIII. **<u>నీతిబోధ</u>** :.

మనము దేవుని ఆజ్ఞలను గైకొనినయెడల, దేవుడు మన కొరకు యుద్ధము చేసి మనకు జయము ఇచ్చెదరు.

\- - - - - -

# కనికరము చూపని దాసుని గూర్చిన ఉపమానము

[మత్తయి  18:2135]

**I.** **కంఠత వాక్యము :**

**మత్తయి 6:14:-** మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల,, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును.

**II.** **జతపరచుట** :

| | | | |
|---|---|---|---|
| 1. | డెబ్బది ఏళ్ల మారులు | - క్షమించుట | [మత్తయి 12:22] |
| 2. | సేవకుడు | - పదివేల తలాంతుల అప్పు | [మత్తయి 18:24] |
| 3. | తోడి దాసుడు | - నూరు దేనారములు | [మత్తయి 18:28] |
| 4. | కనికరము చూపని దాసుడు | - చెడ్డ దాసుడు | [మత్తయి 18:32] |

**III.** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. సహోదరుని తప్పిదములను____________________ గూర్చి పేతురు యేసు యొద్ద అడిగెను.

   [క్షమించుటను]

2. సహోదరుని తప్పిదములను ________________ మారులు మట్టుకు క్షమించవలెనని యేసు చెప్పెను.  [డెబ్బది ఏళ్లు]

3. ____________________ తన దాసుని యొద్ద లెక్క చూచుకొనగోరిన యొక రాజును పోలియున్నది  [పరలోక రాజ్యము]

4. _______________ తలాంతులు అచ్చియున్న కనికరము చూపని దాసుని యజమానుని యొద్దకు తేబడెను.  [పదివేలు]

5. కనికరము చూపని దాసునియొద్ద అతని తోడిదాసుడు___________________ అచ్చి యుండెను.

   [నూరు దేనారములు]

6 మ్నము మన సహోదరుడు చేయు తప్పిదములను_____________________________ క్షమించవలెను.  [హృదయపూర్వకముగా]

**IV.** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము ?**

1. అచ్చియున్నది చెల్లించునంతవరకు కనికరము చూపని దాసుడు తన తోడిదాసును ఎచ్చట యుంచెను?

    చెరసాలలో [మత్తయి 18:30]

2. మనము మన సహోదరుడు చేసిన తప్పిదములను హృదయపూర్వకముగా క్షమించకపోతే, మన తండ్రి మనలను ఎవరియొద్ద అప్పగించును ?

    బాధపరచువారికి అప్పగించును [మత్తయి 18:34]

3. అచ్చియున్నది చెల్లించునంతవరకు కనికరము చూపని దాసుని బాధపరచువానికి అప్పగించినది ఎవరు ?

    పరలోకపు తండ్రి [మత్తయి 18:35]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "ప్రభువా నా సహోదరుడు నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్ని మారులు అతని క్షమింపవలెను ?"

    **ఎవరు** - పేతురు **ఎవరితో** - యేసుతో

2. "ఏడు మారులు మట్టుకే కాదు డెబ్బది ఏళ్ల మారుల మట్టుకని నీతో చెప్పుచున్నాను" [మత్త 18:23] **ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురుతో

3. "నాయెడల ఓర్చుకొనుము" [మత్తయి 18:26]

    **ఎవరు** - రాజుయొద్ద అచ్చియున్న దాసుడు **ఎవరితో** - రాజుయొద్ద

4. "నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను" [మత్తయి 18:28]

    **ఎవరు** - రాజుయొద్ద అచ్చియున్న దాసుడు **ఎవరితో** - తన తోడి దాసునితో

5. "నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడి దాసుని కరుణింపవలసి యున్నదిగదా" [మత్తయి 18:33]

    **ఎవరు** - రాజు **ఎవరితో** - తన యొద్ద అచ్చియున్న దాసునితో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. పరలోక రాజ్యము ఎవరిని పోలియున్నదని యేసు చెప్పెను ?

    పరలోక రాజ్యము, తన దాసుని లెక్క చూచుకొనగోరిన ఒక రాజును పోలియున్నదని యేసు చెప్పెను.

2. రాజుయొక్క దాసుడు రాజు యొద్ద ఎంత అచ్చియుండెను ? రాజుచేత క్షమించబడిన వానియొద్ద అతని తోడి దాసుడు ఎంత అచ్చియుండెను ?

రాజుయొక్క దాసుడు **పదివేల తలాంతులు** అచ్చియుండెను. రాజుచేత క్షమించబడిన దాసునియొద్ద అతని తోడి దాసుడు **నూరు దేనారములు** అచ్చియుండెను. [మత్తయి 18:24,28]

3. రాజుయొద్ద అచ్చియున్న దాసుడు, తాను అచ్చియున్నది తీర్చుటకు వానియొద్ద ఏమి లేనందున రాజు అతనిని ఏమి చేయవలెనని ఆజ్ఞాపించెను ?

రాజుయొద్ద అచ్చియున్నది తీర్చుటకు దాసునియొద్ద ఏమియు లేనందున, వానిని, వాని భార్యను, పిల్లలను వానికి కలిగినది యావత్తును అమ్మి అచ్చియున్నది తీర్చవలెనని ఆజ్ఞాపించెను. [మత్తయి 18:25].

4. యావత్తును అమ్మి అచ్చియున్నది తీర్చవలెనని రాజు ఆజ్ఞాపించినప్పుడు, రాజుయొద్ద అచ్చియున్న దాసుడు ఏమి చేసెను ?

రాజుయొక్క దాసుడు సాగిలపడి మ్రొక్కి - నా యెడల ఓర్చుకొనుము. నీకు అంతయు చెల్లించెదనని చెప్పెను. [మత్తయి 18:26]

5. తన యొద్ద అచ్చియున్న దాసుని విజ్ఞాపనను విన రాజు ఏమి చేసెను ?

రాజు కనికరపడి, వానిని విడిచిపెట్టి వాని అప్పు క్షమించెను. [మత్తయి 18:27]

6. రాజుయొక్క కనికరమునుబట్టి తన అప్పు క్షమింపబడిన దాసుడు, తనయొద్ద అచ్చియున్న తోడి దాసును చూచి ఏమి చేసెను ?

తోడి దాసుని చూచి గొంతుపట్టుకొని, నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను. [మత్తయి 18:28]

7. రాజుయొక్క కనికరముపొంది క్షమించబడిన దాసునియొద్ద అచ్చియున్న తోడి దాసుడు ఏమని వేడుకొనెను ?

తోడి దాసుడు సాగిలపడి - నా యెడల ఓర్చుకొనుము నీకు చెల్లించెదనని వేడుకొనెను [మత్త 18:29]

8. తోడి దాసుడు వేడుకొనినది విని, రాజుచేత క్షమించబడిన దాసుడు ఏమి చేసెను ?

క్షమింపబడిన దాసుడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను.

9. "కనికరము చూపని దాసుని" అను పాఠముయొక్క ఉపమానము ద్వారా యేసు చెప్పిన సత్యమేమి ?

మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆప్రకారము మీయెడల చేయునని చెప్పెను. [మత్తయి 18:35]

**VII.** <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u> **:**

1. తనకు విరోధముగా తప్పిదము చేసిన సహోదరుని గూర్చి యేసుయొద్ద పేతురు అడిగిన ప్రశ్న ఏమి ? యేసు యొక్క ప్రత్యుత్తరమేమి ? దాని ఆత్మీయ అర్ధమేమి ?

పేతురు యేసుయొద్దకు వచ్చి "ప్రభువా నా సహోదరుడు నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతనిని క్షమింపవలెను ? ఏడు మారుల మట్టుకా" అని అడిగెను. అందుకు యేసు పేతురుతో "ఏడు మారులు మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారుల మట్టుకని" నీతో చెప్పుచున్నానని చెప్పెను. [మత్తయి 18:21,22]

ఇచ్చట డెబ్బది అనునది ఒక మనుష్యుని యొక్క ఆయుష్కాలమును చూపుచున్నది. ఎందుకనగా ఒక మనుష్యుని ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములని కీర్తనలు 90:10 - లో చదువుచున్నాము. ఏడు అనునది సంపూర్ణతను చూపుచున్న సంఖ్య యైయున్నది.. అందుచేత మనము ఇతరులను క్షమించు విషయమందు ఆయుష్కాల మంతయు సంపూర్ణముగా క్షమించుచుండవలెనని ఇది గ్రహింపజేయుచున్నది.

2. కనికరము చూపని దాసుడు తన తోడి దాసునకు చేసినది రాజునకు తెలిపినది ఎవరు ? అప్పుడు రాజు ఏమి చేసెను ?

కనికరము చూపని దాసుడు తనయొద్ద అప్పు తీసుకొనిన తోడి దాసునకు చేసినది చూచిన వాని తోడి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దు:ఖపడి వచ్చి జరిగినదంతయు రాజుకు వివరముగా తెలిపిరి.

అప్పుడు రాజు వానిని పిలిపించి - చెడ్డదాసుడా నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని. నేను నిన్ను క్షమించిన ప్రకారము నీవును నీ తోడి దాసుని క్షమింపవలసియుండెను గదా అని అతనితో చెప్పెను. అందు చేత వాని రాజు కోపపడి తనకు అచ్చియున్నదంతయు చెల్లించువరకు బాధపరచువానికి అప్పగించెను. [మత్తయి 18:31-34]

**VIII.** **<u>నీతిబోధ</u> :** యేసు మన పాపములన్నియు క్షమించిన విధముగా, మనము కూడ ఇతరులను క్షమింపవలెను. మనము ఇతరులను క్షమింపని యెడల, ఆయన కూడ మనలను క్షమింపరు.

- - - - -

STD - 4 పాఠము - 12

# యేసు పుట్టు గ్రుడ్డివానికి దృష్టి అనుగ్రహించుట.

[యోహాను 9:1-38]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>యోహాను 9:39</u> :-** అప్పుడు యేసు **-** చూడనివారు చూడవలెను. చూచువారు గ్రుడ్డివారు కావలెను. అను తీర్పు నిమిత్తము నేనీలోకమునకు వచ్చితినని చెప్పెను.

**II.** **<u>జతపరచుము</u> :**

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - లోకమునకు వెలుగు | [యోహాను 9:5] |
| 2. | యేసు | - ప్రవక్త | [యోహాను 9:17] |
| 3. | యేసు | - క్రీస్తు | [యోహాను 9:22] |
| 4. | యేసు | - దేవునియొద్దనుండి వచ్చినవాడు | [యోహాను 9:33] |
| 5. | యేసు | - దేవుని కుమారుడు | [యోహాను 9:35] |
| 6. | సిలోయము | - పంపబడినవాడు | [యోహాను 9:7] |

**III.** **<u>ఖాళీలను పూర్తిచేయుము</u> :**

1. దేవుని_____________ వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను.. [క్రియలు]
2. ___________ వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు. [రాత్రి]
3. పుట్టు గ్రుడ్డివాని తల్లిదండ్రులతో ________________ ప్రశ్నించిరి. [యూదులు]
4. యేసును _________ అని ఒప్పుకొనినవారిని సమాజమందిరములోనుండి వెలివేతుమని _____________ అంతకు మునుపు నిర్ణయించుకొనియుండిరి. [క్రీస్తు, యూదులు]
5. _______________ పాపుల మనవి ఆలకింపడు. [దేవుడు]

**IV.** **<u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u> :**

1. యేసు పుట్టు గ్రుడ్డివానిని ఏ దినమందు స్వస్థపరచెను ?

   విశ్రాంతి దినమందు [యోహాను 9:14]

2. యేసు ప్రవక్త అని ఒప్పుకోలు చేసినది ఎవరు ?

   పుట్టు గ్రుడ్డివాడు

3. మేము మోషే శిష్యులము అని చెప్పినది ఎవరు ?

   యూదులు

4. యేసు దేవుని యొద్దనుండి వచ్చినవాడు అని యూదులలో దృఢముగా చెప్పినది ఎవరు ?

   పుట్టు గ్రుడ్డివాడు

5. పుట్టు గ్రుడ్డివానిని సమాజమునుండి వెలివేసినది ఎవరు ?

   యూదులు

V. **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "బోధకుడా వీడు పుట్టు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను?" [యోహాను 9:2]

   **ఎవరు** - శిష్యులు **ఎవరితో** - యేసుతో

2. "దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు పుట్టు గ్రుడ్డివాడుగా పుట్టెను."
   [యోహాను 9:3] **ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

3. "నీవు సిలోయము కోనేటికి వెళ్లి కడుగుకొనుము" [యోహాను 9:7]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - పుట్టు గ్రుడ్డివానితో

4. "ఆయన ఒక ప్రవక్త" [యోహాను 9:17]

   **ఎవరు** - పుట్టు గ్రివాడు **ఎవరితో** - పరిసయ్యులతో

5. "నీవు ఏలాగు చూపు పొందితివి ?" [యోహాను 9:15]

   **ఎవరు** - పరిసయ్యులు **ఎవరితో** - పుట్టు గ్రుడ్డివానితో

6. "వీడు వయస్సు వచ్చినవాడు వీనినే అడుగుడి" [యోహాను 9:21]

   **ఎవరు** - పుట్టు గ్రుడ్డివాని తల్లిదండ్రులు **ఎవరితో** - యూదులతో

7. "దేవుని మహిమ పరచుము. ఈ మనుష్యుడు పాపియని మేమెరుగుదుము" [యోహాను 9:24]

   **ఎవరు** - యూదులు **ఎవరితో** - పుట్టు గ్రుడ్డివానితో

8.[a] "ఇందాక మీతో చెప్పితినిగాని మీరు వినకపోతిరి. మీరెందుకు మరల వినగోరుచున్నారు ?"

[b] "మీరును ఆయన శిష్యులగుటకు కోరుచున్నారా ?" [యోహాను 9:27]

**ఎవరు** - పుట్టు గ్రుడ్డివాడు **ఎవరితో** - యూదులతో

9. "నీవే వాని శిష్యుడవు, మేము మోషే శిష్యులము" [యోహాను 9:28]

**ఎవరు** - యూదులు **ఎవరితో** - పుట్టు గ్రుడ్డివానితో

10. "నీవు దేవుని కుమారునియందు విశ్వాసనుంచుచున్నావా ?" [యోహాను 9:35]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పుట్టు గ్రుడ్డివానితో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. పుట్టు గ్రుడ్డివాడు, గ్రుడ్డివాడుగా పుట్టినందుకు యేసు చెప్పిన కారణమేమి ?

దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెనని యేసు చెప్పెను.

2. పుట్టు గ్రుడ్డివానిని స్వస్థపరచినది ఎవరు ? ఆయన అతనిని ఏ కోనేటికి వెళ్లి కడుగుకొనుమని చెప్పెను ? దాని అర్థమేమి ?

యేసు పుట్టు గ్రుడ్డివానిని స్వస్థపరచెను. వానిని సిలోయమను కోనేటికి వెళ్లి కడుగుకొనుమని చెప్పెను. సిలోయమను మాటకు పంపబడినవాడని అర్థము. [యోహాను 9:6,7]

3. స్వస్థపరచబడిన పుట్టు గ్రుడ్డివానిని చూచిన పొరుగువారును, ఇతరులును అతని గురించి ఏమని పలికిరి ? అతడు వారికిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

పుట్టిగ్రుడ్డివాని పొరుగువారు - వీడు కూర్చుండి బిక్షమెత్తుకొనువాడుకాడా అనిరి. వీడే అని కొందరును, వీడు కాడు వీని పోలియున్న యొకడని మరి కొందరును అనిరి. వాడైతే - నేనే యనెను. [యోహా9:8,9]

4. పుట్టు గ్రుడ్డివాడు స్వస్థత పొందినది చూచిన అతని పొరుగువారు అతనిని ఏమని అడిగిరి ? అతడు వారికి చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

పుట్టు గ్రుడ్డువాని పొరుగువారు, నీకన్నులేలాగు తెరువబడెనని అడిగిరి అతడు యేసు అను ఒక మనుష్యుడు మురదచేసి నా కన్నులమీద పూసి, నీ సిలోయమను కోనేటికి వెళ్లి కడుగుకొనుమని నాతో చెప్పెను.నేను వెళ్లి కడుగుకొనగా చూపుపొందితినని చెప్పెను. [యోహాను 9:10,11]

5. యేసు విశ్రాంతి దినమున పుట్టు గ్రుడ్డివానిని స్వస్థపరచినందున పరిసయ్యులలో కలిగిన బేధములు ఏమి ?

పరిసయ్యులలో కొందరు - ఈ మనుష్యుడు విశ్రాంతి దినమును ఆచరించుటలేదు గనుక దేవుని యొద్దనుండి వచ్చినవాడు కాడనిరి. మరికొందరు పాపియైన మనుష్యుడు ఈలాటి సూచక క్రియలేలాగు చేయగలడనిరి. ఇట్లు వారిలో బేధము పుట్టెను.

6. యేసును గూర్చి పుట్టు గ్రుడ్డివాడు పరిసయ్యులకిచ్చిన సాక్ష్యమేమి ? యూదులకిచ్చిన సాక్ష్యమేమి ?

పుట్టు గ్రుడ్డివాడు యేసును ప్రవక్త అని పరిసయ్యులతోను, దేవుని యొద్దనుండి వచ్చినవాడని యూదులతోను చెప్పెను. [యోహాను 9,17,33]

7. ఎవరిని సమాజమందిరమునుండి వెలివేయవలెనని యూదులు నిర్ణయించిరి ? పుట్టు గ్రుడ్డివాని తల్లిదండ్రులు ఎవరికి భయపడి, యేసు తన కుమారును స్వస్థపరచెనని బహిరంగముగా ఒప్పుకోలు చేయలేదు ?

యూదులు, యేసును క్రీస్తు అని ఒప్పుకోలు చేయువారిని సమాజమందిరమునుండి వెలివేయుటకు నిర్ణయించిరి. పుట్టు గ్రుడ్డివాని తల్లిదండ్రులు యూదులకు భయపడి,.యేసు తన కుమారును స్వస్థపరచెనని బహిరంగముగా ఒప్పుకోలు చేయలేదు. [యోహాను 9:22]

8. దేవుడు ఎవరి మనవి ఆలకించును ? ఎవరి మనవి ఆలకించడు ?

ఎవడైనను దైవభక్తుడైయుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వారి మనవి ఆలకించును. దేవుడు పాపుల మనవి ఆలకించడు. [యోహాను 9:31]

9. పుట్టు గ్రుడ్డివానిని సమాజమందిరమునుండి వెలివేసినది ఎవరు ? అది విని అతనిని విచారించినది ఎవరు ?

పుట్టు గ్రుడ్డివానిని పరిసయ్యులు వెలివేసిరి. యేసు విని అతనిని విచారించెను. [యోహా 9:35].

10. చూపు పొందిన పుట్టు గ్రుడ్డివానిని సమాజమందిరమునుండి వెలివేసిరని యేసు వినినప్పుడు అతని యొద్ద ఏమి అడిగెను ? అతడిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

చూపు పొందిన పుట్టు గ్రుడ్డివానితో "నీవు దేవుని కుమారునియందు విశ్వాస ముంచుచున్నావా" అని అడిగెను. అందుకువాడు ప్రభువా నేను విశ్వసించుచున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను. [యోహాను 9:35,38]

VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. పుట్టు గ్రుడ్డివానిని గురించి యేసుయొద్ద శిష్యులు అడిగిన ప్రశ్న ఏమి ? దానికి యేసు ఇచ్చిన జవాబు ఏమి ?

   శిష్యులు యేసుయొద్ద "బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను ? వీడా వీని కన్నవారా" అని అడిగిరి. యేసు ప్రత్యుత్తరముగా, వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదు. గాని, దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను" అని చెప్పెను. [యోహా 9:2.3]

2. యేసు పుట్టు గ్రుడ్డివానిని ఏ విధముగా స్వస్థపరచెను ?

   యేసు నేలమీద ఉమ్మివేసి, ఉమ్మితో బురదచేసి, వాని కన్నులమీద ఆ బురదను పూసి, నీవు సిలోయమను కోనేటికి వెళ్లి కడుగుకొనుమని చెప్పెను. సిలోయము అను మాటకు పంపబడినవాడు అని అర్థము.వాడు వెళ్లి కడుగుకొని చూపుగలవాడై వచ్చెను. [యోహాను 9:6,7]

3. పుట్టు గ్రుడ్డివానిని యేసు స్వస్థపరచెనని నమ్మిన యూదులు ఎవరిని పిలిచి విచారించిరి ? అందుకు వారు చెప్పినదేమి ?

   గ్రుడ్డివానిని యేసు స్వస్థపరచెనని నమ్మిన యూదులు చూపు పొందినవాని తల్లిదండ్రులను పిలచి విచారించిరి. అందుకు వాని తల్లిదండ్రులు వీడు మా కుమారుడనియు వీడు గ్రుడ్డివాడుగా పుట్టెననియు మేమెరుగుదుము. ఎవడు వీని కన్నులు తెరిచెనో అదియు మేమెరుగము. వీడు వయస్సు వచ్చినవాడు, వీనినే అడుగుడి.తన సంగతి తానే చెప్పుకొన గలడని వారితో అనిరి. [యోహాను 9:20,21]

4. యూదులు రెండవమారు, చూపుపొందినవానిని పిలిపించి అడిగినదేమి? అతడేమి చెప్పెను
?

   యూదులు రెండవమారు, చూపుపొందినవానిని పిలిపించి, దేవుని మహిమ పరచుము. ఈ మనుష్యుడు పాపియని మేమెరుగుదుము అని చెప్పిరి. ఆయన పాపియో

కాదో నేనెరుగను, ఒక్కటి మాత్రము నేనెరుగుదును. నేను గ్రుడ్డివాడనైయుండి ఇప్పుడు చూచుచున్నాననెను. [యోహాను 9:24,25]

5. యేసుకు శిష్యుడగుటకు కోరుచున్నావా అని పుట్టు గ్రుడ్డివానిని యూదులు అడిగినప్పుడు వారిచ్చిన బదులు ఏమి ?

యూదులు పుట్టు గ్రుడ్డివానితో, నీవే వాని శిష్యుడవు, మేము మోషే శిష్యులము. దేవుడు మోషేతో మాటలాడెనని యెరుగుదుముగాని వీడెక్కడనుండి వచ్చెనో మేమెరుగమని చెప్పి వానిని దూషించిరి.

6. పుట్టు గ్రుడ్డివానికి ఆశ్చర్యముగాయున్న కార్యమేమి ? లోకము పుట్టినప్పటినుండి వినబడని వార్త ఏది?

యేసు పుట్టు గ్రుడ్డివాని కన్నులు తెరచుట, ఆయన ఎక్కడనుండి వచ్చెనో యూదులు ఎరుగ

కుండుట అతనికి ఆశ్చర్య కార్యముగా యుండెను. పుట్టు గ్రుడ్డివాని కన్ను లెవరైన తెరచి నట్లు లోకము పుట్టినప్పటినుండి వినబడలేదు. [యోహాను 9:30,32]

**VIII. నీతిబోధ :**

తన మహిమార్థమై ధైర్యముగా సాక్ష్యమిచ్చుట కొరకు యేసు మనలను స్వస్థపరచుచున్నారు.

- - - - -

Std - 4 పాఠము - 13

# మంచి సమరయుని గూర్చిన ఉపమానము

[లూకా 10:30 - 37]

**I. కంఠత వాక్యము :**

**హెబ్రీయులకు 13:16:-** ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి. అట్టి యాగములు దేవునికి ఇష్టమైనవి.

**II. జతపరచుట :**

| | | |
|---|---|---|
| 1. సమరయుడు | - జాలిపడి | [లూకా 10:33,34] |
| 2. సమరయుడు | - పొరుగువాడు | [లూకా 10:36] |

3. గాయములు - నూనెయు ద్రాక్షారసము [లూకా 10:34]

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. ఒక మనుష్యుడు యెరుషలేమునుండి యెరికో పట్టణమునకు దిగి వెళ్లుచు ____________ చేతిలో చిక్కెను [దొంగల]
2. దొంగల చేతిలో చిక్కిన మనుష్యుని చూచి ఆ దారిన వచ్చిన ________________ , ______________ ప్రక్కగా పోయిరి. [యాజకుడు, లేవీయుడు]
3. ఒక _____________________ ప్రయాణమై పోవుచు, అతడు పడియున్న చోటికి వచ్చి,తన వాహనముమీద ఎక్కించి ఒక పూటకూళ్లవాని ఇంటికి కొనిపోయి అతని పరామర్శించెను. [సమరయుడు]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. దొంగల చేతికి చిక్కిన మనుష్యుడు ఎచ్చటనుండి యెరికోకు వెళ్లుచుండెను ?

   యెరుషలేము నుండి [లూకా 10:30]
2. దొంగల చేతికి చిక్కిన మనుష్యుని పరామర్శించుటకు పూటకూళ్లవాని చేతిలో దేనారములు ఇచ్చినది ఎవరు ?

   సమరయుడు [లూకా 10:35]
3. దొంగల చేతికి చిక్కిన మనుష్యుని పరామర్శించుటకు సమరయుడు పూటకూళ్లవానికి ఎన్ని దేనారములు ఇచ్చెను ?

   రెండు దేనారములు [లూకా 10:35]
4. మంచి సమరయుని సంభవమును యేసు ఎవరితో చెప్పెను ?

   ధర్మశాస్త్రోపదేశకునితో [లూకా 10:25]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "ఇతని పరామర్శించుము" [లూకా 10:35]

   **ఎవరు** - సమరయుడు **ఎవరితో** - పూటకూళ్లవానితో
2. "ఎవడు పొరుగువాడాయెనని నీకు తోచుచున్నది" [లూకా 10:36]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - ధర్మశాస్త్రోపదేశకునితో
3. "అతనిమీద జాలిపడినవాడే" [లూకా 10:36]

   **ఎవరు** - ధర్మశాస్త్రోపదేశకుడు **ఎవరితో** - యేసుతో

4. "నీవును వెళ్లి ఆలాగున చేయుము" [లూకా 10:37]

**ఎవరు** - యేసు **ఎవరితో** - ధర్మశాస్త్రోపదేశకునితో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. దొంగల చేతికి చిక్కిన మనుష్యుడు ఎచ్చటనుండి ఎచ్చటికి వెళ్లుచుండెను ?

   యెరుషలేమునుండి యెరికోకు వెళ్లుచుండెను. [లూకా 10:30]

2. యెరుషలేమునుండి యెరికోకు వెళ్లుచున్న మనుష్యుడు ఎవరి చేతికి చిక్కెను ? వారు వానిని ఏమి చేసిరి ?

   యెరుషలేమునుండి యెరికోకు వెళ్లుచున్న మనుష్యుడు దొంగల చేతికి చిక్కెను. వారు అతని బట్టలు దోచుకొని, అతని కొట్టి కొర ప్రాణముతో విడిచి పోయిరి. [లూకా 10:30]

3. గాయపడి కొర ప్రాణముతో ఉన్న మనుష్యుని చూచి ప్రక్కగా పోయినవారు ఎవరు ? అతని చూచి జాలిపడి అతని గాయములు కట్టినది ఎవరు ?

   యాజకుడు లేవీయుడు ప్రక్కగా తొలగిపోయిరి. సమరయుడు జాలిపడి దగ్గరకు వచ్చి అతని గాయములను కట్టెను. [లూకా 10:31-33]

4. దొంగల చేతిలో చిక్కి గాయపడిన మనుష్యుని మొదట ఎవరు చూచిరి ? అతడు అతనిని ఏమి చేసెను ?

   మొదట యాజకుడు ఆ త్రోవను వెళ్లుట తటస్థించెను. అతడు అతని చూచి ప్రక్కగా పోయెను.

5. దొంగల చేతిలో చిక్కిన మనుష్యుని గురించి సమరయుడు పూటకూళ్లవానితో ఏమి చెప్పెను ?

   సమరయుడు పూటకూళ్లవానితో, ఇతని పరామర్శించుము. నీవింకేమైన ఖర్చు చేసినయెడల నేను మరల వచ్చునప్పుడు అది నీకు తీర్చెదనని చెప్పెను.[లూకా 10:35]

6. "మంచి సమరయుడు" అను ఉపమానము మూలముగా యేసు బయల్పరచిన సత్యమేమి ?

   దొంగల చేతిలో చిక్కిన మనుష్యునికి జాలి చూపినవాడే నిజమైన పొరుగువాడు అను సత్యమును యేసు బయల్పరచెను. [లూకా 10:36,37]

## VII. క్లుప్తముగా జవాబిలు వ్రాయుము :.

1. దొంగల చేతికి చిక్కి కొర ప్రాణములతోనున్న మనుష్యుని మంచి సమరయుడు ఏ విధముగా పరామర్శించెను ?

మంచి సమరయుడు వానిని చూచి జాలిపడి, దగ్గరకు పోయి, నూనెయు ద్రాక్షార సము పోసి అతని గాయములు కట్టి, తన వాహనముమీద ఎక్కించి, ఒక పూటకూళ్లవాని యింటికి తీసుకొనిపోయి అతని పరామర్శించెను. మరునాడు రెండు దేనారములు తీసి ఆ పూటకూళ్లవానికిచ్చి - ఇతని పరామర్శించుము. నీవింకేమైన ఖర్చుచేసినయెడల నేను మరల వచ్చునప్పుడు అది నీకు తీర్చెదనని చెప్పెను.[లూకా 10:33,35]

**VIII. నీతిబోధ :**

మనము మంచి సమరయునివలె ఆపదలో చిక్కుకొనినవారిమీద కనికరముగల వారముగాను, వారికి అవసరమైనప్పుడు తగిన సమయములో సహాయము చేయువారముగాను యుండవలెను.

- - - - - -

Std - 4 పాఠము - 14

## మార్త, మరియ [లూకా 10:38-42; యోహాను 11:1]

**I. కంఠత వాక్యము :**

**కొలొస్సయులకు 3:1,2,3** :- మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే, పైనున్నవాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్నవాటిమీదనేగాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి. ఏలయనగా మీరు మృతిపొందితిరి,మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడి యున్నది.

**II. జతపరచుము :**

| | | | |
|---|---|---|---|
| 1. | మరియ | - మార్తయొక్క సహోదరి | [యోహాను 11:1] |
| 2. | మరియ | - యేసు పాదములు | [లూకా 10:38] |
| 3. | మరియ | - ఉత్తమమైనదానిని ఏర్పరచుకొనెను | [లూకా 10:42] |
| 4. | బెతనియ | - గ్రామము | [యోహాను 11:1] |

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. __________ అను గ్రామములో మరియ, మార్త, లాజరు అను ముగ్గురు వ్యక్తులుగల ఒక కుటుంబము ఉండెను. [బేతనియ]
2. బేతనియ అను గ్రామములో __________ అను ఒక స్త్రీ ఆయనను ఇంట చేర్చుకొనెను. [మార్త]
3. _____________ యేసు పాదముల యొద్ద కూర్చుండి ఆయన బోధ వినుచుండెను. [మరియ]
4. __________ విస్తారమైన పని పెట్టుకొనుట చేత తొందరపడుచుండెను. [మార్త]
5. మరి_______________________ దానిని ఏర్పరచుకొనెను. [ఉత్తమమైన]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము**

1. బేతనియ గ్రామములో విస్తారమైన పని పెట్టుకొని తొందరపడినది ఎవరు ?

   మార్త [లూకా 10:40]
2. "ఉత్తమమైనది" అని దేనిని గూర్చి చెప్పెను ?

   యేసు పాదములయొద్ద కూర్చుండి ఆయన బోధ వినుట [లూకా 10:39,42]
3. ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనినది ఎవరు ?

   మరియ [లూకా 10:42]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "ప్రభువా నేను ఒంటరిగా పనిచేయుటకు నా సహోదరి నన్ను విడిచిపెట్టినందున నీకు చింత లేదా ? నాకు సహాయము చేయుమని చెప్పుమనెను." [లూకా 10:40]

   **ఎవరు** - మార్త **ఎవరితో** - యేసుతో
2. నీవనేకమైన పనులను గూర్చి విచారపడి తొందరపడుచున్నావు. అవసరమైనది ఒక్కటే" [లూకా10:41]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - మార్తతో

**VI. ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము :**

1. బేతనియ గ్రామములోయేసు ప్రేమించిన కుటుంబికులు ఎవరు ?

   మరియ, మార్త, లాజరు [యోహాను 11:1]
2. యేసు బేతనియ గ్రామమునకు వెళ్లినప్పుడు ఆయనను తనయింటికి చేర్చుకొనినది ఎవరు ? ఆయన పాదములయొద్ద కూర్చుండి ఆయన బోధ వినుచుండినది ఎవరు ?

మార్త యేసును తన యింటికి చేర్చుకొనెను. మరియ యేసు పాదములయొద్ద కూర్చొని ఆయన బోధ వినుచుండెను. [లూకా 10:38,39]

3. మార్త, యేసును తన యింటిలో చేర్చుకొనిన తరువాత ఏమి చేయుచుండెను ? యేసుయొద్ద ఏమని మొర్రపెట్టెను ?

యేసును తన యింటిలో చేర్చుకొనిన మార్త, విస్తారమైన పని పెట్టుకొనుట చేత తొందరపడెను. అందుచేత తనను ఒంటరిగా పనులు చేయుటకు తన సహోదరి విడిచి వచ్చినందున దాని గురించి ప్రభువు యొద్ద మొర్రపెట్టెను. [లూకా 10:40].

4. యేసును తన యింటిలో చేర్చుకొనిన తరువాత మరియ చేసినది ఏమి ?

మరియ యేసు పాదములయొద్ద కూర్చొని ఆయన బోధ వినుచుండెను. [లూకా 10:39]

5. బేతనియ గ్రామములో విస్తారమైన పనులు పెట్టుకొని తొందరపడినది ఎవరు ? తన యొద్దనుండి తీయబడని ఉత్తమదానిని ఏర్పరచుకొనినది ఎవరు ?

మార్త అనేకమైన పనుల గురించి విచారము కలిగి తొంధరపడుచుండెను. మరియ తనయొద్దనుండి తీయబడని ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను. [లూకా 10:42]

6. బేతనియ గ్రామములో నివసించుచున్న మార్తయొక్క కుటుంబములో యేసు ఎవరిని గురించి మంచి సాక్ష్యమిచ్చెను ? ఆయన చెప్పినది ఏమి ?

యేసు మార్తయొక్క సహోదరియైన మరియను గురించి మంచి సాక్ష్యమిచ్చెను. మరియ తన యొద్దనుండి తీయబడని ఉత్తమమైనదానిని ఏర్పరచుకొనెనని చెప్పెను. [లూకా 10:42]

7. మరియ ఏర్పరచుకొనిన ఉత్తమమైన భాగము ఏది ?

యేసు పాదములయొద్ద కూర్చొని ఆయన బోధ వినుటే మరియ ఏర్పరచుకొనిన ఉత్తమమైన భాగము..

8. ఒంటరిగా పనులు చేయుటకు మార్తాను విడిచినది ఎవరు ? ఆమెను గురించి మార్తా ఎవరి యొద్ద మొర్రపెట్టెను ?

మార్త సహోదరియైన మరియ. మార్తా ఆమెను గురించి యేసుయొద్ద మొర్రపెట్టెను. [లూకా 10:40]

9. అనేకమైన పనులు చేయుటవలన మక్కిలి విచారముగా ఉన్నది ఎవరు ? ఆమె యేసు యొద్ద ఏమి చెప్పెను ?

మార్త అనేక పనులు చేయుటవలన విచారముగా యుండెను. మార్తా యేసుయొద్ద, ప్రభువా, నేను ఒంటరిగా పనిచేయుటకు నా సహోదరి నన్ను విడిచిపెట్టినందున నీకు చింతలేదా ? నాకు సహాయము చేయుమని ఆమెతో చెప్పుమనెను. [లూకా 10:40]

10. మార్తా, మరియను గురించి యేసుయొద్ద మొర్రపెట్టినప్పుడు, యేసు ఆమె కిచ్చిన ప్రత్యుత్తరమేమి ? ఎన్ని మారులు పిలిచి ఆ విధముగా చెప్పెను ?.

యేసు మార్తా, మార్తా అని రెండు మారులు పిలిచి, నీవు అనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే. మరియ ఉత్తమ మైనదానిని ఏర్పరచుకొనెను. అది ఆమెయొద్ద నుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను. [లూకా 10:41.42]

11. మనము దేనిని మొదట వెదకవలెను ?

శరీర సంబంధమైన కార్యముల కంటెను, ఆత్మీయ కార్యములనే మొదట వెదకవలెను. [నీతిబోధ]

**VII. నీతిబోధ :-**

శరీర సంబంధమైన కార్యముల కంటెను, ఆత్మీయ కార్యములనే మొదట వెదకవలెను.

Std - 4 పాఠము - 15

## లాజరు ప్రాణముతో లేపబడుట [యోహాను 11:1-45]

**I. కంఠత వాక్యము :**

**యోహాను 11:40 :-** అందుకు యేసు - నీవు నమ్మినయెడల దేవుని మహిమ చూతువని నేను నీతో చెప్పలేదా అని ఆమెతో అనెను..

**II. జతపరచుము :**

| | | | |
|---|---|---|---|
| 1. | లాజరు | - ప్రేమించినవాడు | [యోహాను 11:3] |
| 2. | మార్తా | - లాజరుయొక్క సహోదరి | [యోహాను 11:3] |
| 3. | మరియ | - లాజరుయొక్క సహోదరి | [యోహాను 11:3] |
| 4. | యేసు | - దేవుని కుమారుడైన క్రీస్తు | [యోహాను 11:27] |
| 5. | యేసు | - బోధకుడు | [యోహాను 11:28] |

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. బేతనియలో నున్న ____________ రోగియాయెను. [లాజరు]
2. __________ మార్తాను ఆమె సహోదరిని లాజరును ప్రేమించెను. [యేసు]
3. __________ యేసు వచ్చుచున్నాడని విని ఆయనను ఎదుర్కొన వెళ్లెను

[మార్తా]

4. మార్తా యేసుయొద్ద "నీవు లోకమునకు రావలసిన ________________________________" వని నమ్ముచున్నాననెను.

    [దేవుని కుమారుడవైన క్రీస్తు]

5. _________ యేసు పాదములమీద పడి ప్రభువా, నీవిక్కడ ఉండిన యెడల నా సహోదరుడు చావకుండును. [మరియ]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. లాజరు రోగియై యున్నాడని యెరిగియు యేసు తానున్న చోటనే ఇంక ఎన్ని దినములు నిలిచెను ?

    రెండు దినములు [యోహాను 11:6]

2. యేసు బేతనియకు వచ్చినప్పుడు లాజరు మరణించి సమాధిలో ఉంచబడి ఎన్ని దినములాయెను ?

    నాలుగు దినములు [యోహాను 11:17]

3. "పునరుద్ధానమును జీవమును నేనే" అని యేసు ఎవరితో చెప్పెను ?

    మార్తాతో చెప్పెను [యోహాను 11:25]

4. లాజరు మరణించి పాతిపెట్టిన తరువాత, యేసు పాదములయొద్ద పడి ఏడ్చినది ఎవరు ?

    మరియ [యోహాను 11:32]

5. యేసు ఎప్పుడు కన్నీళ్లు విడిచెను ?

    మరియ ఆయన పాదములపై పడి ఏడ్చుచున్నప్పుడు, ఆమెతో వచ్చిన యూదులు ఏడ్చుట చూచినప్పుడు.

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నీ ప్రేమించువాడు రోగియైయున్నాడు" [యోహాను 11:3]

**ఎవరు** - మరియ మార్త పంపిన మనుష్యులు **ఎవరితో** - యేసుతో

2. "నీ సహోదరుడు మరల లేచును" [యోహాను 11:23]

**ఎవరు** - యేసు **ఎవరితో** - మార్తాతో

3.[a] "పునరుద్ధానమును జీవమును నేనే"

[b] "నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును" [యోహాను 11:25]

**ఎవరు** - యేసు **ఎవరితో** - మార్తాతో

4. "నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నాను"[యోహాను 11:27]

**ఎవరు** - మార్తా **ఎవరితో** - యేసుతో

5. "బోధకుడు వచ్చి నిన్ను పిలిచుచున్నాడు" [యోహాను 11:28]

**ఎవరు** - మార్తా **ఎవరితో** - మరియతో

6. "అతని నెక్కడనుంచితిరి" [యోహాను 11:33]

**ఎవరు** - యేసు **ఎవరితో** - యూదులతో

7. "రాయి తీసివేయుడి" [యోహాను 11:39]

**ఎవరు** - యేసు **ఎవరితో** - యూదులతో

8. "చనిపోయి నాలుగు దినములైనది గనుక ఇప్పటికి వాసనకొట్టును." [యోహాను 11:39]

**ఎవరు** - మార్తా **ఎవరితో** - యేసుతో

9. "నీవు నమ్మినయెడల దేవుని మహిమ చూతువు" [యోహాను 11:40]

**ఎవరు** - యేసు **ఎవరితో** - మార్తాతో

10. "మీరు అతని కట్లు విప్పి పోనీయుడి" [యోహాను 11:44]

**ఎవరు** - యేసు **ఎవరితో** - యూదులతో

**VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. ప్రభువుకు అత్తరు పూసి, తల వెంట్రుకలతో యేసు పాదములు తుడిచినది ఎవరు ? ఆమె సహోదరుని పేరేమి ?

ప్రభువుకు అత్తరు పూసి, తల వెంట్రుకలతో యేసు పాదములు తుడిచినది మరియ. ఆమె సహోదరుని పేరు లాజరు. [యోహాను 11:2]

2. లాజరు రోగియైనప్పుడు అతని సహోదరీలు ఏమి చేసిరి ?

లాజరు రోగియైనప్పుడు అతని సహోదరీలు యేసుయొద్దకు మనుష్యులతో వర్త మానము పంపి, ప్రభువా, నీవు ప్రేమించువాడు రోగియైయున్నాడని చెప్పుమని చెప్పిరి. [యోహాను 11:3]

3. యేసు లాజరు రోగియాయెనని వినినప్పుడు, ఆ వ్యాధిని గురించి తన శిష్యులతో ఏమి చెప్పెను ?

యేసు లాజరు రోగియాయెనని వినినప్పుడు, ఈ వ్యాది మరణముకొరకు వచ్చినది కాదు గాని,.దేవుని కుమారుడు దానివలన మహిమ పరచబడునట్లు, దేవుని మహిమ కొరకు వచ్చెనని చెప్పెను. [యోహాను 11:4]

4. బేతనియ గ్రామములో యేసు ఎవరిపై ప్రేమచూపెను ?

యేసు, మరియ, మార్తా లాజరుపై ప్రేమచూపెను. [యోహాను 11:5]

5. పునరుత్థానమును గురించి మార్తా ఎరిగినది ఏమి ?

అంత్య దినమున పునరుత్థానము జరుగును. అప్పుడు తన సహోదరుడైన లాజరు పునరుత్థానుడగునని [లేచునని] ఎరిగియుండెను. [యోహాను11:24]

6. యేసు తనను గురించి మార్తాయుద్ద ఏమి చెప్పెను ?

యేసు "పునరుత్థానమును జీవమును నేనే" అని మార్తాతో చెప్పెను.

7. ఏవడు చనిపోయినను బ్రతుకును ? ఎవడు ఎన్నటికిని చనిపోడు ?

యేసును విశ్వసించువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి యేసునందు విశ్వాస ముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు. [యోహాను 11:25,26]

8. మార్తా  యేసును ఎవరని విశ్వసించెను ?

మార్తా యేసుని "లోకమునకు రావలసిన క్రీస్తువని" నమ్ముచున్నాననెను. [యోహా11:27]

9. మరియ యేసును చూచిన వెంటనే ఏమి చేసెను ?

మరియ, యేసును చూచిన వెంటనే ఆయన పాదములమీద పడి, ప్రభువా, నీవిక్కడ యుండిన యెడల నా సహోదరుడు చావకుండుననెను. [యోహాను 11:32]

10. యేసు ఎప్పుడు కలవరపడి ఆత్మలో మూల్గుచుండెను ?

మరియ ఏడ్చుటయు ఆమెతో కూడ వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూల్గుచుండెను. [యోహాను 11:33]

11. లాజరు ఉంచిన సమాధి యొద్దకు వచ్చిన యేసు, జనులకు ఇచ్చిన ఆజ్ఞ ఏమి ? అప్పుడు మార్తా ఏమి చెప్పెను ? ఆమెకు యేసు ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

యేసు రాయి తీసివేయుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను. అందుకు మార్తా అతడు చనిపోయి నాలుగు దినములైనది గనుక ఇప్పటికి వాసన కొట్టునని చెప్పెను..యేసు ఆమెను చూచి, "నీవు నమ్మిన యెడల దేవుని మహిమ చూతువు" అని చెప్పెను. [యోహాను 11:39,40]

12. యేసు లాజరుయొక్క సమాధిముందు నిలిచి ఎందుకు తండ్రిని స్తుతించెను ?

తండ్రి యేసును పంపెనని చుట్టు నిలిచియున్న ఈ జనసమూహము నమ్మునట్లు ఆ విధముగా చేసెను.

13. యేసు లాజరుయొక్క సమాధిముందు నిలిచి తండ్రిని మనవి చేసిన తరువాత, ఏమని ఆజ్ఞ ఇచ్చెను ? అప్పుడు ఏమి సంబవించెను ?

యేసు, లాజరూ బయటికి రమ్మని బిగ్గరగా చెప్పెను. అప్పుడు చనిపోయినవాడు వెలుపలికి వచ్చెను.

14. లాజరు సమాధినుండి వెలుపలికి వచ్చినప్పుడు ఏ విధముగా కట్టబడియుండెను ? అతని కట్లు విప్పమని చెప్పినది ఎవరు ?

లాజరు సమాధినుండి వెలుపలికి వచ్చినప్పుడు, కాళ్లు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను. అతని ముఖమునకు రుమాలు కట్టియుండెను. యేసు అతని కట్లు విప్పుడని చెప్పెను.

15. మరియ యొద్దకు వచ్చిన యూదులలో అనేకులు ఎప్పుడు యేసుయందు విశ్వాసముంచిరి ?

మరణించి నాలుగు దినములు సమాధిలో ఉంచబడిన లాజరు ప్రాణముతో బయటికి వచ్చినది చూచినప్పుడు, యూదులు అనేకులు యేసునందు విశ్వాసముంచిరి. [యోహాను 11:45]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. యేసుకు లాజరుకు మధ్యనున్న ప్రేమను గురించి లాజరు, సహోదరీలు, యూదులు, యేసుయు చెప్పినదేమి ?

[i]. లాజరు సహోదరీలు "ప్రభువా నీవు ప్రేమించువాడు" అని చెప్పిరి. [యోహాను 11:3]

[ii] యూదులు ఈయన [యేసు] అతనిని [లాజరును] ఏలాగు ప్రేమించెనో అని చెప్పిరి.[యోహా11:30]

[iii] యేసు తన శిష్యులతో "మన స్నేహితుడు లాజరు" అని చెప్పెను. [యోహాను 11:11]

2. లాజరు మరణించాడని విని, యేసు బేతనియకు వచ్చినప్పుడు, ఆయనను మొదట సంధించినది ఎవరు ? ఆమెకు యేసుకు మధ్య జరిగిన సంభాషణ ఏమి

మార్తా యేసును ఎదుర్కొనిపెళ్లి మొదట ఆయనను సంధించెను.

ఆమె ఆయన యొద్ద ప్రభువా, నీవిక్కడ యుండిన యెడల నా సహోదరుడు చావకుండును. ఇప్పుడైనను నీవు దేవుని ఏమడిగినను దేవుడు నీకనుగ్రహించునని నేనెరుగుదుననెను. యేసు నీ సహోదరుడు మరల లేచునని ఆమెతో చెప్పెను.

అందుకు మార్తా, అంత్య దినమున పునరుత్థానమందు లేచునని యెరుగుదును అని చెప్పెను. అందుకు యేసు పునరుత్థానమును జీవమును నేనే. నాయందు విశ్వాస ముంచు ప్రతివాడునువాడు చనిపోయినను బ్రతుకును. బ్రతికి నాయందు విశ్వాసముచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా అని ఆమెను అడిగెను.

ఆమె అవును ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కునారుడవైన క్రీస్తువని నమ్ముచున్నానని ఆయనతో చెప్పెను. [యోహాను 11:21-27]

3. యేసు లాజరును ప్రాణముతో లేపుటకు ముందు తండ్రియొద్ద ఏమని మనవి చేసెను ?

.యేసు లాజరును ప్రాణముతో లేపుటకు ముందు కన్నులు పైకెత్తి - తండ్రీ నీవు నా మనవి వినినందుకు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును. గాని నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న ఈ జనసమూహము నమ్మునట్లు వారి నిమిత్తమై ఈ మాట చెప్పితిననెను. [యోహాను 11:41,42]

**VIII.** **<u>నీతిబోధ</u>:** మనము నమ్మినయెడల దేవుని మహిమను చూచెదము.

- - - - - -

Std - 4 పాఠము - 16

## యేసు నడుము వంగిన స్త్రీని స్వస్థపరచుట [లూకా 13:10-17]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>హోషేయ 6:6</u>:-** నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను. దహనబలి కంటె దేవుని

గూర్చిన జ్ఞానము నా కిష్టమైనది.

**II.** **జతపరచుము :**

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - కట్లనుండి విడిపించువాడు | [లూకా 13:16] |
| 2. | యేసు | - ఘనకార్యములు చేయువాడు | [లూకా 13:17] |
| 3. | పదునెనిమిది ఏండ్లనుండి కట్టబడినది | - అబ్రాహాము కుమార్తె | [లూకా 13:16] |
| 4. | సాతాను | - బంధించువాడు | [లూకా 13:16] |

**III.** **ఖాళీలను పూర్తుచేయుము :**

1. ____________ ఏండ్లనుండి బలహీనపరచు దయ్యము పట్టిన ఒక స్త్రీ సమాజమందిరములో ఉండెను. [పదునెనిమిది]
2. యేసు విశ్రాంతి దినమున స్వస్థపరచినందున సమాజమందిరపు ____________ కోపపడెను. [అధికారి]
3. జనసమూహమంతయు ఆయన చేసిన _________________ లన్నిటిని చూచి సంతోషించిరి. [ఘనకార్యము]

**IV.** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. నడుము వంగిపోయి ఎంత మాత్రము చక్కగా నిలువలేకున్న స్త్రీని సాతాను ఎన్ని ఏండ్లు కట్టియుంచెను?

   పదునెనిమిది ఏండ్లు [లూకా 13:1]
2. యేసు పదునెనిమిది ఏండ్లుగా నడుము వంగిన స్త్రీని ఏ దినమందు స్వస్థపరచెను ?

   విశ్రాంతి దినమందు [లూకా 13:14]
3. పదునెనిమిది ఏండ్లు బలహీనపరచు దయ్యము పట్టి నడుమ వంగిన స్త్రీని చూచి అబ్రాహాము కుమార్తెయని పిలిచినది ఎవరు ?

   యేసు [లూకా 13:16]

**V.** **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "అమ్మా నీ బలహీనతనుండి విడుదల పొందియున్నావు." [లూకా 13:12]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - పదునెనిమిది ఏండ్లుగా బలహీనపరవచు దయ్యము పట్టిన స్త్రీతో

2. "పనిచేయదగిన ఆరు దినములు కలవు" [లూకా 13:14]

**ఎవరు** - సమాజమందిరపు అధికారి **ఎవరితో** - జనసమూహముతో

3. "విశ్రాంతి దినమున . . . . . . . నీళ్లు పెట్టును గదా" [లూకా 13:15]

**ఎవరు** - యేసు **ఎవరితో** - సమాజమందిరపు అధికారితో

## VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :

1. పదునెనిమిది ఏండ్లుగా బలహీనపరవచు దయ్యము పట్టిన స్త్రీని యేసు ఏ విధముగా స్వస్థపరచెను ?

యేసు, పదునెనిమిది ఏండ్లుగా బలహీనపరవచు దయ్యము పట్టిన స్త్రీని చూచి రమ్మని పిలిచి - అమ్మా నీ బలహీనతనుండి విడుదలపోదియున్నావని ఆమెమీద చేతులుంచగా ఆమె స్వస్థతపొందెను. [లూకా 13:11-13]

2. పదునెనిమిది ఏండ్లు బలహీనపరచు దయ్యము పట్టి నడుమ వంగిన స్త్రీని స్వస్థపరచినది ఎవరు ? వెంటనే ఆమె ఏమి చేసెను ?

పదునెనిమిది ఏండ్లు బలహీనపరచు దయ్యము పట్టి నడుమ వంగిన స్త్రీని యేసు స్వస్థపరచెను. ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమ పరచెను. [లూకా 13:13]

3. యేసు విశ్రాంతి దినమున స్వస్థపరచినందుకు కోపపడినది ఎవరు ? అతడు జన సమూహమును ఏమని గద్దించెను ?

యేసు విశ్రాంతి దినమున స్వస్థపరచినందున సమాజమదిరపు అధికారి కోపపడెను. అతడు జనసమూహమును చూచి, పనిచేయదగిన ఆరు దినములు కలవు గనుక ఆ దినములలో వచ్చి స్వస్థతపొందుడి. విశ్రాంతి దినమున రావద్దని చెప్పెను.

4. ఘనకార్యములన్నిటిని చేసినది ఎవరు ? దానిని గురించి సంతోషించినది ఎవరు ?

యేసు ఘనకార్యములన్నిటిని చేసెను. వాటిని జనసమూహమంతయు చూచి సంతోషించిరి.

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. పదునెనిమిది ఏండ్లుగా బలహీనపరవచు దయ్యము పట్టిన స్త్రీని, విశ్రాంతి దినమున స్వస్థ పరచినది చూచి ోపముతో మండిపడిన సమాజమందిరపు అధికారితో యేసు చెప్పిన ప్రత్యుత్తరమేమి ? దానిని వినిన జనసమూహమును ఆయనను ఎదిరించవారు ఏమి చేసిరి ?

యేసు సమాజమందిరపు అధికారితో - వేషధారులారా మీలో ప్రతివాడును విశ్రాంతి దినమున తన యెద్దునైనను గాడిదనైనను గాడియొద్దనుండి విప్పి, తోలికొనిపోయి నీళ్లు పెట్టునుగదా. ఇదిగో పదునెనిమిది ఏండ్లనుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తె యైన ఈమెను విశ్రాంతి దినమందు ఈ కట్లనుండి విడిపింపతగదా అని అతనితో చెప్పెను. ఆయన ఈ మాటలు చెప్పినప్పుడు ఆయనను ఎదిరించినవారందరు సిగ్గుపడిరి. అయితే జనసమూహమంతయు ఆయన చేసిన ఘనకార్యములన్నిటిని చూచి సంతోషించిరి. [లూకా 13:15-17].

**VIII.** **నీతిబోధ :-**

ధర్మశాస్త్రమును అక్షరానుసారముగా గైకొనుటకంటెను, కనికరమే మిక్కిలి ప్రాముఖ్యమైనది.

- - - - - -

Std - 4 పాఠము - 17

## తప్పిపోయిన కుమారును గూర్చిన ఉపమానము [లూకా 15:11-32]

**I.** **కంఠత వాక్యము :**

**కీర్తనలు 51:17 :-** విరిగిన మనస్సే దేవునికిష్టమైన బలులు, దేవా విరిగిన నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు.

**II.** **జతపరచుట :**

1. తప్పిపోయిన కుమారుడు - దుర్వ్యాపారము [లూకా 15:15]
2. తప్పిపోయిన కుమారుడు - ఆస్తి పాడుచేసెను [లూకా 15:13]
3. తప్పిపోయిన కుమారుడు - పరలోకమునకు విరోధముగా పాపము చేసినవాడు [లూకా15:18,21]
4. తండ్రి - కనికరము [లూకా 15:20]

**III.** **ఖాళీలను పూర్తిచేయుము ::**

1. చిన్న కుమారుడు తన ఆస్తిని ____________________ వలన పాడు చేసెను. **[**దుర్వ్యాపారము]
2. తప్పిపోయిన కుమారుడు తన ఆస్తియంతయు ఖర్చు చేసిన తరువాత ఆ దేశమందు గొప్ప__________ వచ్చెను [కరవు]

3. ________________ బుద్ధి వచ్చినప్పుడు తన తండ్రియొద్ద క్షమాపణ అడిగెను. [చిన్న కుమారుడు]

4. చిన్న కుమారుడు తన తండ్రియొద్ద క్షమాపణ అడిగిన వెంటనే, తండ్రి దాసులను చూచి________________త్వరగా తెచ్చి వీనికి కట్టి, వీని చేతికి ____________ పెట్టి, పాదములకు ___________ తొడిగించుడి అని చెప్పెను. [ప్రశస్త్ర వస్త్రము, ఉంగరము, చెప్పులు]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. తండ్రియొక్క ఆస్తిని తీసుకొని దూర దేశమునకు వెళ్లినది ఎవరు ?

   చిన్న కుమారుడు [లూకా 15:13]

2. తప్పిపోయిన కుమారుడు వేటిని మేపుటకు పంపబడెను ?

   పందులను [లూకా 15:15]

3. తప్పిపోయిన కుమారుని దూరమునుండి వచ్చునప్పుడు వానిని చూచినది ఎవరు ?

   తండ్రి [లూకా 15:20]

4. తండ్రి ఎవరి కొరకు విందు చేసెను ?

   మారుమనస్సు పొందిన కుమారిని కొరకు [లూకా 15:21,23]

5. పొలమునుండి ఇంటికి తిరిగి వచ్చి, వాద్యములను నాట్యములను వినినది ఎవరు ?

   పెద్ద కుమారుడు [లూకా 15:26]

8. చనిపోయి తిరిగి బ్రతికెను. తప్పిపోయి దొరికెను. అతడెవడు ?

   చిన్నకుమారుడు [లూకా 15:32]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "తండ్రీ, ఆస్తిలో నాకు వచ్చు భాగమిమ్ము" [లూకా 15:12]

   **ఎవరు** - చిన్న కుమారుడు **ఎవరితో** - తండ్రితో

2. "తండ్రీ నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని" [లూకా 15:12]

   **ఎవరు** - చిన్న కుమారుడు **ఎవరుతో** - తండ్రితో

3. "మనము తిని సంతోషించెదము" [లూకా 15:23]

   **ఎవరు** - తండ్రి **ఎవరితో** - దాసులతో

4. "నీ ఆజ్ఞను నేనెన్నడను మీరలేదు. నా స్నేహితులతో సంతోషపడునట్లు నీవు నా కెన్నడును ఒక మేక పిల్లనైనను ఇయ్యలేదు" [లూకా 15:29]

**ఎవరు** - పెద్ద కుమారుడు **ఎవరితో** - తండ్రితో

5. "నా కుమారుడా, నీవెల్లప్పుడును నాతోకూడ ఉన్నావు," [లూకా 15:31]
"నీ తమ్ముడు చనిపోయి తిరిగి బ్రతికెను. తప్పిపోయి దొరికెను." [లూకా 15:32]

**ఎవరు** - తండ్రి **ఎవరితో** - పెద్ద కుమారునితో

**VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. చిన్న కుమారుడు ఏ విధముగా తన ఆస్తిని పాడు చేసెను ?

చిన్న కుమారుడు తన ఆస్తియంతయు సమకూర్చుకొని దూరదేశమునకు ప్రయాణమైపోయి అచ్చట తన ఆస్తిని దుర్వ్యాపారము వలన పాడుచేసెను. [లూకా 15:13]

2. దేశములో కరవు ఏర్పడినప్పుడు, చిన్న కుమారుడు ఎవరియొద్దకు వెళ్లెను ? అతడు అతనిని ఎచ్చటకు పంపెను ?

దేశములో కరవు ఏర్పడినప్పుడు వాడు ఇబ్బంది పడసాగి, వెళ్లి ఆ దేశస్థులలో ఒకని చెంత చేరెను. అతడు పందులను మేపుటకు తన పొలములోనికి వానిని పంపెను. [లూకా 15:15]

3. బుద్ధి వచ్చిన చిన్న కుమారుడు తన తండ్రియొద్దకు తిరిగి వచ్చినప్పుడు, తండ్రి ఏమి చేసెను ?

బుద్ధి వచ్చిన చిన్న కుమారుడు దూరముగా నున్నప్పుడుడు తండ్రి వానిని చూచి, కనికరపడి, పరుగెత్తి వాని మెడమీద ముద్దు పెట్టుకొనెను. [లూకా 15:20]

4. బుద్ధి వచ్చిన చిన్న కుమారుడు తన తండ్రియొద్ద ఏమని క్షమాపణ అడిగెను ?

తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని. ఇక మీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాననెను. [లూకా 15:21]

5. తప్పిపోయిన కుమారుడు బుద్ధి వచ్చి తన తండ్రియొద్ద వచ్చినప్పుడు, తండ్రి ఎందుకు మిక్కిలి సంతోషించెను ?

తప్పిపోయిన కుమారుడు చనిపోయి బ్రతికెను.. తప్పిపోయి దొరికెనని చెప్పి మిక్కిలి సంతోషించెను. [లూకా 15:24]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**

1. చిన్న కుమారునకు ఎప్పుడు బుద్ధి వచ్చెను ?

చిన్న కుమారుడు తన ఆస్తియంతయు దుర్వ్యాపారమువలన పాడు చేసికొనినప్పుడు, ఆ దేశములో కరవు వచ్చెను. వాడు ఇబ్బంది పడసాగి, ఎళ్లి ఆ దేశస్థులలో ఒకని చెంత చేరెను. అతడు పందులను మేపుటకు తన పొలములోనికి వానిని పంపెను. వాడు పందులు తిను పొట్టుతో తన కడుపు నింపుకొన ఆశపడెను. గాని ఎవడును వానికేమియు ఇయ్యలేదు. అప్పుడు అతనికి బుద్ధి వచ్చెను. [లూకా 15:13,16,17]

2. తప్పిపోయిన కుమారునకు బుద్ధి వచ్చినప్పుడు తనలో ఏమనుకొనెను ?

తప్పిపోయిన కుమారునికి బుద్ధి వచ్చినప్పుడు, నా తండ్రియొద్ద ఎంతోమంది కూలివాడ్రకు అన్నము సమృద్ధిగా యున్నది. నేనైతే ఇక్కడ ఆకలికి చనిపోవుచున్నాను. నేను లేచి నా తండ్రియొద్దకు వెళ్లి - తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదు టను పాపము చేసితిని. ఇక మీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాను. నన్ను నీ కూలివారిలో ఒకనుగా పట్టుకొనుమని తండ్రితో చెప్పుదుననుకొనెను. [లూకా 15:17-19].

3. తప్పిపోయిన కుమారునికి బుద్ధి వచ్చినప్పుడు తనలో చేసికొనిన తీర్మానము ఏమి ?

తప్పిపోయిన కుమారునికి బుద్ధి వచ్చినప్పుడు, నేను లేచి నా తండ్రియొద్దకు వెళ్లి, - తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని. ఇక మీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడనుకాను. నన్ను నీ కూలివారిలో ఒకనుగా పట్టుకొనుమని తండ్రితో చెప్పుదుననుకొని తీర్మానము చేసెను. [లూకా 15:18,19]

4. తప్పిపోయిన కుమారునకు బుద్ధి వచ్చి తన తండ్రియొద్ద క్షమాపణ అడిగినప్పుడు, త<డ్రి అతనిని ఏ విధముగా పరామర్శించెను ?

తండ్రి అతనికి ప్రశస్త్ర వస్త్రములు తొడిగించి, అతని చేతికి ఉంగరము, కాళ్లకు చెప్పులు తొడిగించెను. క్రొవ్వినదూడను వధించి విందు సిద్ధపరచెను [లూకా 15:22,23].

5. పెద్దకుమారుడు కోపపడి తన తండ్రితో ఏమని చెప్పెను ?

పెద్దకుమారుడు కోపపడి తన తండ్రితో "ఇదిగో యిన్నియేండ్లునుండి నిన్ను ప్రేమించుచున్నానే, నీ ఆజ్ఞను నేనెన్నడును మీరలేదే, అయినను నా స్నేహితులతో సంతోష పడునట్లు నీవు నా కెన్నడును ఒక మేకపిల్లనైనను ఇయ్యలేదు. అయినను నీ ఆస్తిని

వేశ్యలతో తినివేసిన ఈ నీ కుమారుడు రాగానే వీని కొరకు క్రొవ్విన దూడను వధించితివని చెప్పెను [లూకా 15:31,32]

6. పెద్ద కుమారుడు కోపపడినప్పుడు, తండ్రి అతనికిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

పెద్ద కుమారుడు కోపపడినప్పుడు, తండ్రి అతనితో "కుమారుడా, నీవెల్లప్పుడును నాతోకూడ ఉన్నావు. నావన్నియు నీవి. మనము సంతోషపడి ఆనందించుట యుక్తమే" అని చెప్పెను. [లూకా 15:31,32]

**VIII. నీతిబోధ :** ఒక పాపి విరిగి నలిగిన హృదయముతో యేసు యొద్దకు వచ్చినప్పుడు, ఆయన అతనిని బయటికి త్రోసివేయక, అతనిని సంతోషముగా అంగీకరించును.

\- - - - - -

Std - 4 పాఠము - 18

## ధనవంతుడు మరియు లాజరు [లూకా 16:19-31]

**I. కంఠత వాక్యము :**

**సామెతలు 14:21 :-** తన పొరుగువాని తిరస్కరించువాడు పాపము చేయువాడు. బీదలను కటాక్షించువాడు ధన్యుడు.

**II. జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | లాజరు | - దరిద్రుడు | [లూకా 16:20] |
| 2. | లాజరు | - కురుపులు | [లూకా 16:20] |
| 3. | లాజరు | - అబ్రాహాము రొమ్ము | [లూకా 16:23] |
| 4. | ధనవంతుడు | - సుఖపడుచుండువాడు | [లూకా 16:19] |
| 5. | ధనవంతుడు | - పాతాళము | [లూకా 16:23] |

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. ___________________ బహు సుఖముగా జీవించుచుండెను.

[ధనవంతుడు]

2. లాజరు అను ఒక _________________ ఉండెను.

[దరిద్రుడు]

3. ___________ కురుపులతో నిండినవాడై ధనవంతును యింటి వాకిట పడియుండెను..
[లాజరు]

4. ____________ వచ్చి వాని కురుపులు నాకెను.
[కుక్కలు]

5. లాజరు చనిపోయి_________________ చేత అబ్రాహాము రొమ్మునకు కొనిపోబడెను.
[దేవ దూతల]

6. ధనవంతుడు __________________ లో నుండి అబ్రాహాము రొమ్మున ఆనుకొనియున్న __________చూచెను. [పాతాళము, లాజరు]

7. ధనవంతుడున్న స్థలమునుండి లాజరున్న స్థలమునకు పోకుండునట్లు మధ్య మహా _____________ ఉంచబడి యున్నది. [అగాధము]

8. దేవుడు ____________ జీవితమును అంగీకరించుట లేదు. [సుఖ]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. .సుఖ జీవితము చేయుచున్నది ఎవరు ?
   ధనవంతుడు [లూకా 16:19].
2. లాజరు ఎవరి యింటి వాకిట పడియుండెను ?
   ధనవంతుని యింటి వాకిట [లూకా 16:20]
3. అబ్రాహాము రొమ్మున ఉన్నది ఎవరు ?
   లాజరు [లూకా 16:22]
4. ధనవంతునుకి ఎంత మంది సహోదరులు ఉండిరి ?
   ఐదుగురు [లూకా 16:31]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "తన వ్రేలికొనను నీళ్లతో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము"
   **ఎవరు** - ధనవంతుడు **ఎవరితో** - అబ్రాహాముతో
2. "ఈ అగ్ని జ్వాలలో యాతన పడుచున్నాను"
   **ఎవరు** - ధనవంతుడు **ఎవరితో** - అబ్రాహాముతో
3. "నీవు నీ జీవితకాలమంతయు నీ కిష్టమైనట్టు సుఖము అనుభవించితివి"
   **ఎవరు** - అబ్రాహాము **ఎవరితో** - ధనవంతునితో

4. "ఇప్పుడైతే వాడు ఇక్కడ నెమ్మది పొందుచున్నాడు. నీవు యాతన పడుచున్నావు"

**ఎవరు** - అబ్రాహాము **ఎవరితో** - ధనవంతునితో

5. "నా తండ్రి యింటికి వానిని పంపవలెను"

**ఎవరు** - ధనవంతుడు **ఎవరితో** - అబ్రాహాముతో

6. "మృతులలోనుండి ఒకడు లేచినను వారు నమ్మరు"

**ఎవరు** - అబ్రాహాము **ఎవరితో** - ధనవంతునితో

**VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. ధనవంతుడు ఏ విధముగా జీవించుచుండెను ?

ధనవంతుడు ఊదారంగు బట్టలును సన్నపు నార వస్త్రములను ధరించుకొని ప్రతి దినము సుఖపడుచుండెను. [లూకా 16:10]

2. ధనవంతుని యింటి వాకిట పడియున్న లాజరు ఎవరు ? అతని శరీరము ఏ విధముగా యుండెను ?

లాజరు దరిద్రుడుగా యుండెను. అతని శరీరమంతయు కురుపులతో నిండియుండెను. [లూకా 16:20]

3. దరిద్రుడైన లాజరు ఏ విధముగా తన ఆకలి తీర్చుకొనగోరెను ?

ధనవంతుని బల్లమీదనుండి పడు రొట్టెముక్కలతో తన ఆకలి తీర్చుకొనగోరెను. [లూకా16:21]

4. దరిద్రుడైన లాజరు చనిపోయిన తరువాత ఎవరిద్వారా ఎచ్చటికి తీసుకొనిపోబడెను ?

దేవదూతల ద్వారా అబ్రాహాము రొమ్మునకు తీసికొనిపోబడెను. [లూకా 16:22]

5. ధనవంతుడు పాతాళములో యాతన పడుచున్నప్పుడు ఎవరిని చూచెను ?

అబ్రాహామును, అతని రొమ్మున ఆనుకొనియున్న లాజరును చూచెను. [లూకా16:23]

6. భూమిమీద ప్రాణముతో ఉన్నప్పుడు ధనవంతుడు అనుభవించినదేమి? దరిద్రుడైన లాజరు అనుభవించినదేమి ?

ధనవంతుడు సుఖమును అనుభవించెను. లాజరు కష్టమును అనుభవించెను. [లూకా 16:25]

7. పాతాళములోనుండి అబ్రాహాముకు మనవిచేసినది ఎవరు ? ఎవరికొరకు వేడుకొనెను ?

ధనవంతుడు. తన ఐదు సహోదరుల కొరకు వేడుకొనెను. [లూకా 16:27]

8. పాతాళములోనుండి ధనవంతుడు తన తండ్రి యింటివారికొరకు ఎవరియొద్ద వేడుకొనెను ? ఎవరిని పంపమని వేడుకొనెను ?

అబ్రాహాయొద్ద లాజరును పంపమని వేడుకొనెను. [లూకా 16:28]

9. ధనవంతుడు తన సహోదరుల నిమిత్తము అబ్రాహాముయొద్ద వేడుకొనినప్పుడు, వారు ఎవరి మాట వినవలెనని అబ్రాహాము చెప్పెను ?

మోషేయు ప్రవక్తలు ఉన్నారు. వారి మాట వినవలెనని చెప్పెను. [లూకా 16:29]

**VII.** <u>**క్లుప్తముగా జవాబులు వ్రాయుము**</u> :

1. ధనవంతుడు దేనిని గూర్చి జ్ఞానము లేనివాడుగా యుండెను ? దానివలన అతనికి ఏమి సంబవించెను ?

మరణమునకు తరువాత ఒక జీవితము ఉన్నదను దానిని గూర్చియు, బీదలకు సహాయము చేయుటను గూర్చియు అతడు ఎటువంటి జ్ఞానము లేనివాడుగా యుండెను. అందున బహు సుఖముగా జీవించెను. అతడు చనిపోయిన తరువాత పాతాళములో అగ్ని జ్వాలలో యాతన పడవలసి వచ్చెను.

2. లాజరు భూమిలో ఏ విధముగా జీవించెను ? అతడు చనిపోయిన తరువాత పొందిన మేలులు ఏవి ?

లాజరు ఒక దరిద్రుడుగా. అతని శరీరమంతయు కురుపులతో నిండినదై ధనవంతుని వాకిట ముందు పడి యుండెను. అతని బల్లమీదనుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చు కొనుచుండెను  అతడు చనిపోయిన తరువాత దేవదూతలు చేత అబ్రాహాము రొమ్మున ఆనుకొనుటకు తీసుకొనిపోబడెను. [లూకా 16:20-22]

3. పాతాళములో యాతన పడుచున్న ధనవంతుడు అబ్రాహామును పిలిచి ఏమి చెప్పెను ? తండ్రివైన అబ్రాహామా, నా యందు కనికరపడి, తన వ్రేలికొనను నీళ్లతో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము, నేను ఈ అగ్నిజ్వాలలో యాతన పడుచున్నానని చెప్పెను. [లూకా 16:24]

4. ధనవంతుడు లాజరును పంపి తన నాలుకను చల్లార్చుమని అబ్రాహాముకు మనవి చేసినప్పుడు, అబ్రాహాము అతనికిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

అబ్రాహాము ధనవంతునితో - కుమారుడా, నీవు నీ జీవితకాలమంతయు నీ కిష్టమైనట్టు సుఖము అనుభవించితివని జ్ఞాపకము చేసికొనుము. ఇప్పుడైతే వాడు ఇక్కడ

నెమ్మది పొందుచున్నాడు. నీవు యాతన పడుచున్నావు. ఈ స్థలమునుండి మీ యొద్దకు వచ్చి పోజాలకుండునట్లు మాకును మీకును మధ్య మహా అగాధము ఉన్నదని చెప్పెను. [లూకా 16:25,26]

5. ధనవంతుడు అబ్రాహాముయొద్ద తన సహోదరుల కొరకు వేడుకొనినది ఏమి ? దానికి అబ్రాహాము యొక్క ప్రత్యుత్తరమేమి ?

ధనవంతుడు అబ్రాహాముతో - తండ్రీ నాకు ఐదుగురు సహోదరులున్నారు. వారును ఈ వేదనకరమైన స్థలమునకు రాకుండ వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి లాజరును పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నాననెను. అందుకు అబ్రాహాము - వారియొద్ద మోషేయు ప్రవక్తలు ఉన్నారు. వారి మాట వినవలెనని అతనితో చెప్పెను [లూకా 16:27-29]

6. మోషే, ప్రవక్తల మాట వినవలెనని అబ్రాహాము చెప్పినందుకు, ధనవంతుని బదులు ఏమి ? దానికి అబ్రాహాముయొక్క ప్రత్యుత్తరమేమి ?

ధనవంతుడు తండ్రువైన అబ్రాహామా, ఆలాగు అనవద్దు. మృతులలోనుండి ఒకడు వారి యొద్దకు వెళ్లిన యెడల వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను. అందుకు ప్రత్యుత్తరముగా అబ్రాహాము - మోషేయు ప్రవక్తలును చెప్పిన మాటలు వారు వినని యెడల మృతులలోనుండి ఒకడు లేచినను వారు నమ్మరని చెప్పెను.

**VIII. <u>నీతిబోధ</u> :**

దేవుడు సుఖజీవితమును అంగీకరించుటము లేదు. మనము బీదలను తృణీకరించక, వారిని కనికరించి, వారికి సహాయము చేయవలెను.

\- - - - - -

Std - 4 పాఠము - 19

## పది మంది కుష్ఠరోగులు [లూకా 17:11-19]

**I. <u>కంఠత వాక్యము</u> :**

**<u>కీర్తనలు 116 : 12, 13</u> :-** యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును ? రక్షణ పాత్రను చేత పుచ్చుకొని యెహోవా నామమున ప్రార్థన చేసెదను.

**II. <u>జతపరచుట</u> :.**

1. యేసు - కరుణించువాడు [లూకా 17:13]
2. కుష్ఠరోగులు - పదిమంది [లూకా17:12]
3. సమరయుడు - దేవును మహిమ పరచినవాడు [లూకా 17:18]
4. సమరయుడు - అన్యుడు [లూకా 17:18]

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. యేసు యెరుషలేముకు ప్రయాణమై పోవుచు _______________ , _______________ మధ్యగా వెళ్లుచుండెను. [సమరయ, గలిలయ]
2. ప్రభువైన యేసుయొక్క వాక్కునుబట్టి, _____________ కుష్ఠరోగులు యాజకులకు తమ్మును కనుపరచుటకు వెళ్లిరి. [పదిమంది]
3. _______________ తమకు స్వస్థతకలుగుట చూచి గొప్ప శబ్దముతో దేవుని మహిమ పరచెను. [సమరయుడు]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. యేసు యెరుషలేముకు ప్రయాణమై పోవుచుండగా ఎంతమంది కుష్ఠరోగులు సందించిరి ?
   పదిమంది [లూకా 17:12]
2. పది కుష్ఠరోగులను ఎవరియొద్ద చూపమని యేసు చెప్పెను ?
   యాజకులయొద్ద [లూకా 17:14]
3. స్వస్థత పొందిన కుష్ఠరోగులలో ఎంత మంది తిరిగి వచ్చి గొప్ప శబ్దముతో దేవుని మహిమపరచిరి ?
   ఒక్కడు [లూకా 17:15]
4. యేసుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, పాదముల యొద్ద సాగిల పడిన వాడు ఎవడు ?
   సమరయుడు [లూకా 17"16]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "ప్రభువా, మమ్ము కరుణించుము" [లూకా 17:13]
   **ఎవరు** - పదిమంది కుష్ఠరోగులు **ఎవరితో** - యేసుతో
2. "మీరు వెళ్లి మిమ్ములను యాజకులకు కనపరచుకొనుడి" [లూకా 17:14]
   **ఎవరు** - యేసు **ఎవరితో** - పది కుష్ఠరోగులతో
3. "ఆ తొమ్మండుగురు ఎక్కడ" [లూకా 17:18]

**ఎవరు** - యేసు **ఎవరితో** - కుష్టరోగమునుండి స్వస్థత పొందిన సమరయుడు

## VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :

1. యేసు యెరుషలేముకు ప్రయాణమై పోవుచు ఏఏ దేశముల మధ్యగా వెళ్లుచుండెను ?

 యేసు యెరుషలేముకు ప్రయాణమై పోవుచు సమరయ, గలిలయ దేశముల మధ్యగా వెళ్లుచుండెను.

2. యేసు యెరుషలేమునకు ప్రయాణమై పోవుచున్నప్పుడు ఎంతమంది కుష్టరోగులు ఆయనను సందించిరి? వారు యేసును చూచి ఏమని కేకలు వేసిరి ?

 పదిమంది కుష్టరోగులు, యేసు ప్రభువా మమ్మును కరుణించుమని కేకలు వేసిరి. [లూకా 17:13]

3. యేసు ప్రభువా మమ్మును కరుణించుమని కేకలు వేసిన పదిమంది కుష్టరోగులను చూచి యేసు ఏమని చెప్పెను ? దానికి వారు ఏమి చేసిరి ?

 మీరు వెళ్లి మిమ్ములను యాజకులకు కనపరచుకొనుడి అని చెప్పెను. ఆయన మాటకు వారు లోబడి వారు శుద్ధులైరి. [లూకా 17:14]

4. స్వస్థపడిన పది కుష్టరోగులలో ఒకడైన సమరయుడు ఎందుకు తిరిగి యేసు యొద్దకు వచ్చెను ?

 దేవుని మహిమ పరచుటకును, యేసుకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుటకును తిరిగి వచ్చెను.

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. శుద్ధుడైన సమరయుడగు కుష్టరోగి దేవునికి ఏ విధముగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించెను ?

 శుద్ధుడైన సమరయుడగు కుష్టరోగి తనకు స్వస్థత కలుగుట చూచి, తిరిగి వచ్చి, గొప్ప శబ్దముతో దేవుని మహిమపరచుచు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, ఆయన పాదముల యొద్ద సాగిలపడెను.

2. స్వస్థతపొందిన సమరయుడు దేవుని మహిమ పరచినప్పుడు, యేసు ఏమి చెప్పెను ?

 శుద్ధులైనవారు పదిమందికారా, ఆ తొమ్మండుగురు ఎక్కడ ? ఈ అన్యుడు తప్ప దేవుని మహిమ పరచుటకు తిరిగివచ్చినవాడెవడును అగపడలేదా అని చెప్పి - నీవు లేచి పొమ్ము, నీవిశ్వాసము నిన్ను స్వస్థపరచెనని వానితో చెప్పెను. [లూకా 17:17-19]

**VIII.** **నీతిబోధ :** దేవునియొద్దనుండి మేలులు పొందిన మనము, కృతజ్ఞతగల హృదయముగల వారముగా యుండవలెను.

- - - - -

Std - 4 పాఠము - 20

# విధవరాలు మరియు అన్యాయస్థుడైన న్యాయాధిపతిని గూర్చిన ఉపమానము

[లూకా 18:1-8]

**I.** **కంఠత వాక్యము :**

**ఫిలిప్పీయులకు 4:6 :-** దేనిని గూర్చియు చింతపడకుడి, గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనలచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియ జేయుడి.

**II.** **జతపరచుట :**

| | | | |
|---|---|---|---|
| 1. | న్యాయాధిపతి | - దేవునికి భయపడనివాడు | [లూకా 18:2] |
| 2. | న్యాయాధిపతి | - మనుష్యులను లక్ష్యపెట్టనివాడు | [లూకా 18:2] |
| 3. | విధవరాలు | - తొందరపెట్టుట | [లూకా 18:5] |
| 4. | ఏర్పరచుకొనినవారు | - దివారాత్రులు మొర్రపెట్టుదురు | [లూకా 18:7] |
| 5. | దేవుడు | - దీర్ఘశాంతము | [లూకా 18:8] |
| 6. | మనుష్యకుమారుడు | - భూమిమీద విశ్వాసము | [లూకా 18:8] |

**III.** **ఖాళీలను పూర్తిచేయుము :**

1. విసుకక నిత్యము ____________ చేయుచుండవలెను. [ప్రార్థన]
2. దేవునికి ______________యు మనుష్యులను ________________యు నుండు ఒక న్యాయాధిపతి యుండెను. [భయపడక, లక్ష్యపెట్టక]
3. విధవరాలు మాటిమాటికి వచ్చి గోజారకుండునట్లు ఆమెకు ______________ తీర్చునని తనలో తానునుకొనెను. [న్యాయము]
4. దేవుడు తాను ఏర్పరచుకొనినవారు ___________________ తన్ను గూర్చి మొర్రపెట్టు కొనుచుండగా వారి విషయమే గదా ఆయన ___________________ చూపుచున్నాడు. [దివారాత్రులు, దీర్ఘశాంతము]
5. __________________________ వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా.

[మనుష్యకుమారుడు]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. అన్యాయస్థుడైన న్యాయాధిపతియొద్ద న్యాయము తీర్చుమని అడిగినది ఎవరు ?

    విధవరాలు [లూకా 18:3]

2. విధవరాలుయొక్క వ్యాజ్యము ఎవరితో ఉండెను ?

    ప్రతివాదితో [లూకా 18:3]

3. ఏర్పరచుకొనిన మనము ఎప్పుడు దేవుని చూచి మొర్రపెట్టవలెను ?

    దివారాత్రులు [లూకా 18:7]

4. దేవుడు తాను ఏర్పరచుకొనిన వారి విషయమందు ఏ విధముగాయుండి న్యాయము చేయును ?

    ధీర్ఘశాంతము చూపుచు [లూకా 18:7]

V. **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నా ప్రతివాదికిని నాకును న్యాయము తీర్చుము" [లూకా 18:3]

    **ఎవరు** - విధవరాలు **ఎవరితో** - అన్యాస్థుడైన న్యాయాధిపతితో

2. "ఆమెకు న్యాయము తీర్తును" [లూకా 18:5]

    **ఎవరు** - అన్యాస్థుడైన న్యాయాధిపతి **ఎవరితో** - తనలో తాను

3. "అన్యాస్థుడైన ఆ న్యాయాధిపతి చెప్పిన మాట వినుడి ?" [లూకా 18:6]

    **ఎవరు** - యేసు [దేవుడు] **ఎవరితో** - శిష్యులతో

4. "మనుష్యకుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమీద విశ్వాసము కనుగొనునా" [లూకా 18:8] **ఎవరు** - దేవుడు **ఎవరితో** - శిష్యులతో

VI **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. "విధవరాలు మరియు అన్యాతస్థుడైన న్యాయాధిపతి" అను ఉపమానమును యేసు ఎవరితో చెప్పెను ? ఎందుకు చెప్పెను ?

    శిష్యులతో చెప్పెను. శిష్యులు విసుకక నిత్యము ప్రార్ధన చేయుచుండవలెననుటకు యేసు చెప్పెను.

2. అన్యాస్థుడైన న్యాయాధిపతి చెప్పిన మాట వినుడి అని చెప్పినది ఎవరు ? ఎవరితో చెప్పెను ?

యేసు శిష్యులతో చెప్పెను. [లూకా 18:5]

3. అన్యాయస్థుడైన న్యాయాధిపతి ఎటువంటివాడు ?

దేవునికి భయపడకయు మనుష్యులను లక్ష్యపట్టనివాడు. [లూకా 18:4]

4. అన్యాయస్థుడైన న్యాయాధిపతి యొద్ద తనకు న్యాయము తీర్చుమని అడిగినది ఎవరు ?

ఒక విధవరాలు [లూకా 18:3]

5. దివారాత్రులు తన్ను గూర్చి మొఱ్ఱపెట్టువారికి దేవుడు ఏమి చేయును ?

దేవుడు దీర్ఘశాంతము చూపుచు వారికి త్వరగా న్యాయము తీర్చును. [లూకా 18:7]

6. ఎవరి విషయమందు దేవుడు దీర్ఘశాంతముగాయుండి న్యాయము చేయును ?

దేవుడు తాను ఏర్పరచుకొనిన వారి విషయమందు దీర్ఘశాంతముగలవాడై న్యాయను చేయును.

**VII. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. అన్యాయస్థుడైన న్యాయాధిపతి యొద్ద విధవరాలు చేసిన విజ్ఞాపన ఏమి ?

అన్యాయస్థుడైన న్యాయాధిపతి యొద్ద, నా ప్రతివాదికిని నాకును న్యాయము తీర్చుమని విధవరాలు విజ్ఞాపన చేసెను. [లూకా 18:3]

2. అన్యాయస్థుడైన న్యాయాధిపతి తనలోతాను చెప్పుకొనినదేమి ?

ఈ విధవరాలు నన్ను తొందరపెట్టుచున్నది గనుక ఆమె మాటి మాటికి వచ్చి గోజారకుండునట్లు ఆమెకు న్యాయము తీర్తునని తనలో తాననుకొనెను. [లూకా 18:5]

**VIII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. అన్యాయస్థుడైన న్యాయాధిపతి యొద్ద విధవరాలు చేసిన మనవియు, దానికి న్యాయాధిపతియొక్క తీర్మానము గూర్చి వ్రాయుము.

నా ప్రతివానికిని నాకును న్యాయము తీర్చుమని. అన్యాయస్థుడైన న్యాయాధిపతికి విధవరాలు మనవి చేసెను. అతడు కొంత కాలము ఒప్పకపోయెను. తరువాత అతడు నేను దేవునికి భయపడకయు మనుష్యులను లక్ష్యపెట్టకయు ఉండినను ఈ విధవరాలు నన్ను తొందరపెట్టుచున్నది.గనుక ఆమె మాటి మాటికి వచ్చి గోజారకుండునట్లు ఆమెకు న్యాయము తీర్తునని తనలో తాననుకొనెను. [లూకా 18:3-5]

2. విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెను అని దేవుడు చెప్పిన ఉపమానము యొక్క ఆత్మీయ అర్థమేమి ?

దేవుడు తాను ఏర్పరచుకొనినవారు దివారాత్రులు తన్నుగూర్చి మొర్రపెట్టుకొను చుండగా త్వరగా వారికి న్యాయము తీర్చును. వారి విషయమేగదా దీర్ఘశాంతము చూపు చున్నాడు. అందుచేత, మనము మన కార్యములందు దేవునియొద్దనుండి బదులు దొరకునంతవరకు విసుకక దివారాత్రులు ప్రార్థించవలెను. [లూకా 18:7,8]

IX. **నీతిబోధ** :-. దేవుడు మన ప్రార్థనలకు వెంటనే ప్రత్యుత్తరమివ్వకున్నప్పుడు మనము అధైర్యము చెందకూడదు. ఎడతెగక ప్రార్థించు ప్రార్థనలకు నిశ్చయముగా ఫలితమున్నది.

- - - - -